ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

epaper.prajakalam.in
www.prajakalam.in

ప్రజా కలం

Published From Nizamabad

PRGI No.TELTEL/2010/33275

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds
5 Lines Rs.250 only
&
Public Notice Advertising
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

బుధవారం | 14-10- 2026 | సంపుటి: 17, సంచిక: 193, నిజామాబాద్, పేజీలు: 12, వెల: 3/- | ఎడిటర్: కలకొండ రామకృష్ణ

సింగరేణి కార్మికులకు, ఉద్యోగులకు

తీపి కబురు



ఒక్కొక్కరికి రూ.1,53,912 లాభాల వాటా

38,737 మంది పర్మినెంట్ ఉద్యోగులకు లబ్ధి

29,717 మంది కాంట్రాక్టు కార్మికులకు రూ.5,500 బోనస్

సింగరేణి కార్మికుల సొంతింటి కలను సాకారం చేస్తాం

పెండింగ్ డిపెండెంట్ ఉద్యోగాల సమస్యలకు 15 రోజుల్లో పరిష్కారం

ప్రజాభవన్‌లో మీడియాతో ప్రకటించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

హైదరాబాద్, అక్టోబరు 13 (ప్రజాకలం) :

సింగరేణి బొగ్గు గని కార్మికులకు దసరా పండుగ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం తీపి కబురు అందించింది. సింగరేణి సంస్థలో పనిచేస్తున్న పర్మినెంట్ ఉద్యోగులకు లాభాల వాటా కింద ఒక్కొక్కరికి సగటున రూ. 1,53,912 చెల్లించనున్నట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ప్రకటించారు. ?ప్రజాభవన్‌లో మంగళవారం మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో డిప్యూటి సిఎం మాట్లాడుతూ మొత్తం 38,737 మంది పర్మినెంట్ ఉద్యోగులు ఈ నిర్ణయంతో ప్రయోజనం పొందనున్నారని, 29717 మంది కాంట్రాక్టు కార్మికులకు ఒక్కొక్కరికి రూ.5,500 చొప్పున దసరా బోనస్ చెల్లించనున్నట్లు తెలిపారు. గతంలో మాదిరిగానే ఈ ఏడాది కూడా సింగరేణి లాభాల్లో 34 శాతాన్ని కార్మికులకు లాభాల వాటాగా అందించాలని ప్రభుత్వం నిర్ణయించిందని భట్టి విక్రమార్క వెల్లడించారు. ఈ ఏడాది సింగరేణి ఆర్జించిన 1754 కోట్ల నికర లాభాల్లో 34 శాతం అంటే 596 కోట్ల రూపాయలను లాభాల వాటాగా కార్మికులకు పంపిణీ చేయనున్నట్లు వివరించారు. పర్మినెంట్ ఉద్యోగులతో పాటు కాంట్రాక్టు కార్మికుల సంక్షేమానికి కూడా ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు. గత ఏడాది కాంట్రాక్టు కార్మికులకు రూ.5,500 బోనస్ అందించామని, ఈ ఏడాది కూడా అదే మొత్తాన్ని చెల్లించాలని నిర్ణయించినట్లు వివరించారు.

తరువాయి 2వ పేజీలో...



కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో

మంత్రి కోమటిరెడ్డి భేటీ

పలు అభివృద్ధి ప్రాజెక్టులపై ప్రత్యేక చర్చ

రాష్ట్రాభివృద్ధికి ఊతమిచ్చే పలు మౌలిక వసతుల ప్రాజెక్టుల పట్ల కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ సానుకూల స్పందన

తెలంగాణ అభివృద్ధికి కీలక ముందడుగు : మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

ఎల్బీనగర్-హయత్‌నగర్ డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్‌కు ఆమోదం

న్యూఢిల్లీ: తెలంగాణలో రహదారి ప్రయాణాన్ని మరింత సులభతరం చేయడం, ప్రజలకు ప్రయాణ సమయాన్ని తగ్గించడం, మెరుగైన రహదారులు, గ్రామీణ ప్రాంతాల నుంచి నగరాల వరకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాల్లో మరో కీలక ముందడుగు పడింది. రాష్ట్రానికి అవసరమైన కీలక రహదారులు, వంతెనలు, ఎలివేటెడ్ కారిడార్లు, రోప్‌వేలు సహా పలు మౌలిక వసతుల ప్రాజెక్టులపై రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మంగళవారం

తరువాయి 2వ పేజీలో...

తేలిగ్గా తీసుకోవద్దు

- రెండు ఎమ్మెల్సీ స్థానాలనూ గెలవాలి
- 75 శాతం తెలంగాణను కవర్ చేసే కీలక పోరు
- ప్రజాప్రతినిధులు, డీసీసీ చీఫ్‌లతో భేటీలో రేవంత్

హైదరాబాద్, అక్టోబరు 13 (ప్రజాకలం) :



తెలంగాణలో త్వరలో జరగనున్న రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలనూ కాంగ్రెస్ పార్టీయే గెలుచుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాజకీయాల్లో గెలుపే ప్రామాణికమని, ఇక్కడ సెకండ్ ప్లేస్ ఉండదని స్పష్టం చేశారు. ఈ ఎన్నికల్లో నేతల పనితీరుపై ఆధారపడే భవిష్యత్తులో అవకాశాలు ఉంటాయని, నిర్లక్ష్యం వహిస్తే రాజకీయ జీవితం ముగిసినట్లేనని హెచ్చరించారు. ఢిల్లీ తుగ్లక్ రోడ్డులోని తన అధికారిక నివాసంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌తోపాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, డీసీసీ అధ్యక్షులతో రేవంత్‌రెడ్డి ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

దాదాపు గంటకుపైగా సాగిన ఈ సమావేశంలో ప్రధానంగా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై దిశానిర్దేశం చేశారు. నాయకులు భేషజాలకు పోకుండా కలిసికట్టుగా పనిచేయాలని, ఎన్నికలను ఎట్టిపరిస్థితుల్లోనూ తేలికగా తీసుకోవద్దని హెచ్చరించారు. ఈ ఎన్నికలు దాదాపు 75 శాతం తెలంగాణను కవర్ చేసే అత్యంత కీలకమైన పోరు అని పేర్కొన్నారు. ఎన్నికల బాధ్యతలను జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, డీసీసీ అధ్యక్షులు సమన్వయంతో భుజానికెత్తుకోవాలన్నారు. రెండు ఎమ్మెల్సీ స్థానాలను ఒకే సామాజిక వర్గానికి

తరువాయి 2వ పేజీలో...

తాగునీటి సరఫరాకు పటిష్టమైన చర్యలు

ప్రజలకు తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు

నీటిని 20 శాతం పొదుపు చేస్తే రోజుకు 80 ఎంజీడీల నీరు ఆదా

నీటి పొదుపుపై 60 రోజుల పాటు విస్తృత ప్రజా చైతన్య కార్యక్రమాలు

మల్లన్నసాగర్ నుంచి నవంబర్‌లో అదనంగా 20 ఎంజీడీల నీటి వినియోగానికి ఏర్పాట్లు

తాగునీటి సరఫరాకు నిధుల కొరత లేదు: ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు

హైదరాబాద్, అక్టోబరు 13 (ప్రజాకలం) :



ఎల్-నినో పరిస్థితుల నేపథ్యంలో తాగునీటి సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా హైదరాబాద్ కోర్ ఏరియాలో అన్ని ముందస్తు చర్యలు చేపట్టామని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు తెలిపారు. అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగించుకుంటూ, ప్రభుత్వ చర్యలకు ప్రజలందరూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గౌరవ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని జీహెచ్ఎంసీ, మల్కాజిగిరి(ఎంఎంసి), సైబరాబాద్(సిఎంసి) మున్సిపల్ కార్పొరేషన్లలో తాగునీటి సరఫరా సన్నద్ధతపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మంగళవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో పంచాయతీరాజ్, గ్రామీణ తాగునీటి సరఫరా శాఖ స్పెషల్ సిఎస్ దాన కిషోర్, జలమండలి ఎండీ అశోక్ రెడ్డి, జీహెచ్ఎంసీ, మల్కాజిగిరి, సైబరాబాద్ కార్పొరేషన్ల కమిషనర్లు ఆర్.వి. కర్ణన్, వినయ్ కృష్ణారెడ్డి, సృజనతో పాటు నీటిపారుదల, గ్రామీణ నీటి సరఫరా శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ ఎల్-నినో ప్రభావంతో రిజర్వాయర్లలో నీటి లభ్యత తగ్గినప్పటికీ, అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగిస్తూ నగర ప్రజలకు తాగునీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

తరువాయి 2వ పేజీలో...

చినిగిపోని.. తడిసినా చెడిపోని

మీ సేవ సర్టిఫికెట్లు

15 అత్యాధునిక భద్రతా ఫీచర్లతో కొత్త పేపర్

ఏళ్ల తరబడి భద్రంగా దాచుకునేలా ప్రత్యేక తయారీ

మీసేవలో జారీ చేసే సర్టిఫికెట్లకు ఇక లామినేషన్ పని లేదు

ప్రజాభవన్‌లో ప్రారంభించిన ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు



హైదరాబాద్, అక్టోబరు 13 (ప్రజాకలం) :

ప్రభుత్వ ధ్రువపత్రాల భద్రత, మన్నిక పెంచే దిశగా తెలంగాణ ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసింది. చినిగిపోకుండా, నీళ్లు పడినా దెబ్బతినకుండా ప్రత్యేకంగా రూపొందించిన కొత్త మీ సేవ సర్టిఫికెట్ పేపర్‌ను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మంగళవారం ప్రారంభించారు. హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే లు రాజ్ ఠాకూర్, విజయ రమణారావు,ఎలక్ట్రానిక్ సర్వీస్ డెలివరీ కమిషనర్ టి. రవికిరణ్, అధికారులు, ప్రింటింగ్ ఏజెన్సీలు, సేవా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

15 అత్యాధునిక భద్రతా ఫీచర్లు

కొత్త మీ సేవ సర్టిఫికెట్ పేపర్‌లో 15 అత్యాధునిక భద్రతా ఫీచర్లను పొందుపరిచారు. నకిలీ సర్టిఫికెట్ల తయారీ, అనధికార నకళ్లను అరికట్టేలా వీటిని రూపొందించారు. భద్రతా కారణాలతో ఈ ఫీచర్ల పూర్తి వివరాలను వెల్లడించడం లేదు.

తరువాయి 2వ పేజీలో...

కేసీఆర్ దూరదృష్టితోనే పరిపాలనా వికేంద్రీకరణ

మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ – ఘనంగా కొత్త జిల్లాల దశాబ్ది వేడుకలు



పెద్దపల్లి,అక్టోబర్13 (ప్రజాకలం జిల్లా ప్రతినిధి): రాష్ట్రంలో కొత్త జిల్లాల ఏర్పాటు ప్రజల ముంగిట్లోకి పరిపాలనను చేర్చిన ఓ చారిత్రాత్మక ఘట్టమని, ఇది మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పరిపాలనా దక్షతకు నిదర్శనమని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు.తెలంగాణలో జిల్లాల పునర్వ్యవస్థీకరణ జరిగి పదేళ్లు పూర్తయిన సందర్భంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో దశాబ్ది ఉత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి,మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ డాక్టర్ దాసరి మమతా రెడ్డిల నేతృత్వంలో ఈ కార్యక్రమం జరిగింది.ముందుగా అయ్యప్ప స్వామి దేవాలయ కూడలిలోని తెలంగాణ తల్లి విగ్రహానికి, అనంతరం భారీ ర్యాలీగా తరలివెళ్లి అంబేద్కర్ చౌరస్తాలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

పరిపాలనా సంస్కరణల్లో నవ శకం: కొప్పుల ఈశ్వర్

గతంలో జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే ప్రజలు వ్యయప్రయాసలకోర్చి సుదూర ప్రాంతాలకు ప్రయాణించాల్సి వచ్చేదని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ గుర్తుచేశారు.కేసీఆర్ నాయకత్వంలో 10 జిల్లాలను 33 జిల్లాలుగా మార్చడం వల్ల ప్రభుత్వ కార్యాలయాలు పల్లెలకు చేరువయ్యాయని తెలిపారు.కలెక్టరేట్లు,ఎస్పీ కార్యాలయాలు ప్రజలకు అందుబాటులోకి రావడంతో ప్రజల సమస్యలకు స్థానికంగానే త్వరితగతిన పరిష్కారం లభిస్తోందని, సంక్షేమ పథకాలు అర్హులకు పారదర్శకంగా చేరుతున్నాయని వివరించారు.పరిపాలనను వికేంద్రీకరించి సామాన్యుడికి సైతం ప్రభుత్వ సేవలను అత్యంత సులభతరం చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని స్పష్టం చేశారు.

తరువాయి 2వ పేజీలో...

సింగరేణి కార్మికులకు, ఉద్యోగులకు

తీపి కబురు

మొదటి పేజీ తరువాయి...

సింగరేణి ఉద్యోగ, కార్మికులకు సొంతింటి కల సాకారం

"సింగరేణి ఉద్యోగులు, కార్మికుల సొంతింటి కలను సాకారం చేస్తాం. కార్మికుల సంక్షేమం, వారి కుటుంబాల భవిష్యత్తుకు అత్యంత ప్రాధాన్యత ఇస్తాం. ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న కార్మికుల సమస్యలను పరిష్కరించి, వారికి న్యాయం చేస్తాం. సింగరేణి కార్మికులకు సొంత ఇళ్లు నిర్మించుకునే అవకాశం కల్పించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నాం. సింగరేణి సంస్థకు చెందిన భూముల్లో ఇప్పటి వరకు మైనింగ్ చేపట్టని ప్రాంతాలను గుర్తించి, అక్కడ ఇళ్ల నిర్మాణానికి అనువైన లేఅవుట్లు సిద్ధం చేయాలి. మిశ్రమ ఆర్థిక విధానాలను ప్రోత్సహించి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రోత్సహించిన భారత తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ పేరిట నెహ్రూ హౌసింగ్ కాలనీ ఏర్పాటు చేసే దిశగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అధికారులకు సూచించాం. సింగరేణి నుంచి రెవెన్యూ శాఖకు తిరిగి అప్పగించిన 5,774 ఎకరాల భూముల్లో 4,500 ఎకరాలను గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పేదలకు పట్టాల రూపంలో అందించారు. మిగిలిన సుమారు 1,250 ఎకరాలకు సంబంధించి జీవో నంబర్ 76 ప్రకారం అర్హులకు ఇళ్ల స్థలాల పట్టాలు అందించే ప్రక్రియను వేగవంతం చేయాలని" సింగరేణి యాజమాన్యాన్ని ఆదేశించామని తెలిపారు.

?సింగరేణిలో ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న సుమారు 250 నుంచి 300 డిపెండెంట్ ఆర్డర్లు, ఇతర చట్టపరమైన ప్రక్రియలను రాబోయే 15 రోజుల్లో పూర్తి చేసి అర్హులైన అభ్యర్థులకు ఉత్తర్వులు అందజేయాలని ఆదేశించినట్టు తెలిపారు. కార్మికుల పేర్ల మార్పులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న 136 నుంచి గరిష్ఠంగా 170 మంది సమస్యలను మానవీయ కోణంలో పరిశీలించి పరిష్కరించాలని అధికారులకు సూచించామని, ఇందుకోసం ఏర్పాటు చేసిన సింగరేణి అధికారుల కమిటీ సిఫార్సుల ఆధారంగా తగిన నిర్ణయాలు తీసుకోవాలని స్పష్టం చేశారు. మెడికల్ ఇన్వాలిడేషన్ కోసం కార్మికులు కొత్తగూడెం వరకు వెళ్లాల్సిన అవసరం లేకుండా సింగరేణి పరిధిలోని అన్ని ఏరియా ఆసుపత్రుల్లో ప్రతి నెలా నిర్ణీత రోజున మెడికల్ బోర్డు సమావేశాలు నిర్వహించాలని ఆదేశించామన్నారు. ఆయా ఆసుపత్రుల్లోనే వైద్య పరీక్షలు నిర్వహించి, వీలైనంత ఎక్కువ మంది కార్మికులకు ప్రయోజనం కలిగేలా మెడికల్ ఇన్వాలిడేషన్ ప్రక్రియను వేగవంతం చేస్తామన్నారు. కరోనా సమయంలో లేదా ఇతర స్థానిక కారణాలతో విధులకు హాజరుకాక ఉద్యోగాలు కోల్పోయిన కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు వన్‌టైమ్ ఆప్షన్ కింద తిరిగి విధుల్లోకి తీసుకునే అంశంపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్మికుల కుటుంబాల జీవనోపాధిని దృష్టిలో ఉంచుకుని మానవీయంగా వ్యవహరించాలన్నదే మా ప్రభుత్వ ఉద్దేశమని వివరించారు. సింగరేణి కార్మికులకు ప్రతి ఆరు నెలలకు ఒకసారి సేఫ్టీ కిట్స్ తప్పనిసరిగా పంపిణీ చేయాలని, కార్మికుల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావుండకూడదన్నారు. సింగరేణి ఉద్యోగులకు చెల్లిస్తున్న విధంగానే కార్మికుల పెర్క్స్ , అలవెన్స్‌లపై ఆదాయపన్నును కూడా సంస్థ తరఫున ప్రభుత్వానికి చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్టు వెల్లడించారు.

"సింగరేణి అధికారులు, జిల్లా కలెక్టర్‌తో కూడిన కమిటీ ఆక్రమిత నివాస ప్రాంతాల్లో నివసిస్తున్న వారి ప్రాథమిక జాబితాను సిద్ధం చేస్తుంది. స్థానిక ఎమ్మెల్యేలతో సంప్రదించి, వారి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని అర్హులైన లబ్ధిదారుల సమగ్ర జాబితాను రూపొందిస్తాం. ఈ ప్రక్రియను నెల రోజుల్లోపు పూర్తి చేయాలని ఆదేశించాం. సింగరేణి పరిధిలోని ఏరియా ఆసుపత్రులను కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా తీర్చిదిద్దుతాం. సామాన్య కార్మికుడు కూడా ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లాల్సిన అవసరం లేకుండా సింగరేణి ఆసుపత్రుల్లోనే అత్యుత్తమ వైద్య సేవలు అందుబాటులోకి తీసుకొస్తాం. అవసరమైతే వైద్యుల వేతనాలు, పారితోషికాలను పెంచి నిపుణులైన వైద్యులను నియమిస్తాం. అత్యవసర వైద్యం కోసం కార్డియాక్, క్యాథ్ ల్యాబ్ సేవలను అందుబాటులోకి తీసుకొస్తామని" వెల్లడించారు. బొగ్గు గనులు, ఓవర్‌బర్డెన్ డంప్‌ల దుమ్ము వల్ల ప్రజల ఆరోగ్యంపై ప్రభావం పడుతున్న అంశాన్ని దృష్టిలో ఉంచుకొని సింగరేణి పరిధిలోని పాత జిల్లాల్లో ప్రతి గ్రామానికి వెళ్లి ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తామన్నరు. కార్మికులతోపాటు వారి కుటుంబాలు, స్థానిక ప్రజల ఆరోగ్య పరిరక్షణకు అవసరమైన చర్యలు తీసుకుంటాం. అధికారులకు పర్ఫార్మెన్స్ రిలేటెడ్ పే (పీఆర్పీ)ను చెల్లించేలా యాజమాన్యాన్ని ఆదేశించారు. సింగరేణి పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, హాస్టళ్లు, ఆసుపత్రులు, ఇతర ప్రభుత్వ భవనాలపై సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేసి సౌర విద్యుత్ వినియోగాన్ని పెంచాలని, ఖరీదైన పట్టణ, వాణిజ్య భూములను సోలార్ ప్లాంట్లకు వినియోగించకుండా, పట్టణాలకు వెలుపల ఉన్న నిరుపయోగ భూములు, ఓవర్‌బర్డెన్ గుట్టలను ఇందుకు ఉపయోగించుకోవాలని సూచించారు.ఎమ్మెల్యేల క్యాంపు కార్యాలయాలతోపాటు అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు ఆర్వో వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని ఆదేశించాం. వాటి నిర్వహణలో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. భూపాలపల్లి నియోజకవర్గంలో వ్యవసాయ పరిశోధనా కేంద్రం ఏర్పాటుకు సింగరేణి నుంచి స్థలం కేటాయించే అంశాన్ని పరిశీలించాలని, ఇందుకు బదులుగా రెవెన్యూ భూముల్లోని నిరుపయోగ గుట్టల భూములకు సంబంధించి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ అమలులో భాగంగా రామగుండంలో సింగరేణి ఆధ్వర్యంలో థర్మల్ విద్యుత్ కేంద్రం ఏర్పాటు చేస్తామన్నారు. సత్తుపల్లి, భూపాలపల్లి నియోజకవర్గాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మౌలిక వసతుల కల్పనకు నిధులు కేటాయిస్తామన్నారు. ?సింగరేణి సంస్థను అభివృద్ధి చేయడంతోపాటు కార్మికుల సంక్షేమం, వారి కుటుంబాల భద్రత, ఆరోగ్యం, గృహవసతి వంటి అంశాలకు సమాన ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతాం అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు.

సింగరేణి లాభాలు తగ్గడానికి కారణాలివే

గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది సింగరేణి లాభాలు తగ్గడానికి పలు కారణాలున్నాయని ఉప ముఖ్యమంత్రి వివరించారు. ముఖ్యంగా గత పదేళ్లలో కొత్త బొగ్గు బ్లాక్‌లను అదనంగా సాధించడంలో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన బొగ్గు బ్లాక్‌ల వేలంలో సింగరేణి పాల్గొనకుండా చేయడం వల్ల సంస్థకు తీవ్ర నష్టం వాటిల్లిందని ఆరోపించారు. సుమారు 141 బొగ్గు బ్లాక్‌ల వేలం ప్రక్రియలో సింగరేణి పాల్గొనే అవకాశాన్ని వినియోగించుకోలేదని, దీంతో సంస్థ వ్యాపార విస్తరణకు ఆటంకం ఏర్పడిందని పేర్కొన్నారు. మరోవైపు ఇప్పటికే ఉన్న బొగ్గు బ్లాక్‌లలో కొన్ని మూతపడుతుండటంతో ఉత్పత్తి, ఆదాయంపై ప్రభావం పడుతోందన్నారు. దాదాపు 14 బ్లాక్‌లు మూతపడిన నేపథ్యంలో వాటి స్థానంలో కొత్త బ్లాక్‌లను సమకూర్చుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు.

కొత్త బ్లాక్‌ల సాధనకు ప్రజా ప్రభుత్వం చర్యలు

సింగరేణి సంస్థను బలోపేతం చేసేందుకు తమ ప్రభుత్వం కొత్త బొగ్గు బ్లాక్‌ల సాధనపై దృష్టి సారించిందని భట్టి విక్రమార్క తెలిపారు. గత ప్రభుత్వం దిగిపోయిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం కొత్త బ్లాక్‌లను సాధించేందుకు చర్యలు చేపట్టిందన్నారు. తాడిచెర్ల-2, కోయగూడెం బ్లాక్-3, మణుగూరు పీకే ఓసీ-2 డిప్ సైడ్ బ్లాక్, నైని వంటి బ్లాక్‌లను ప్రస్తావిస్తూ, కొత్త బ్లాక్‌ల సాధనతో పాటు సంస్థ వ్యాపారాన్ని విస్తరించేందుకు కృషి చేస్తున్నట్లు వివరించారు.ఏ మైనింగ్ సంస్థ అయినా నిరంతరం కొత్త బ్లాక్‌లను సాధిస్తూ వ్యాపారాన్ని విస్తరించుకుంటేనే దాని ఆర్థిక స్థితి మెరుగుపడుతుందని పేర్కొన్నారు. సింగరేణి కార్మికుల భవిష్యత్తు, సంస్థ మనుగడ, బొగ్గు ఉత్పత్తి సామర్థ్యం పెంపు దృష్ట్యా ఈ చర్యలు అత్యంత కీలకమని స్పష్టం చేశారు.?

మార్కెట్‌కు అనుగుణంగా బొగ్గు ధరల సర్దుబాటు

?ప్రస్తుతం బొగ్గు మార్కెట్‌లో తీవ్రమైన పోటీ నెలకొందని ఉప ముఖ్యమంత్రి చెప్పారు. మహానది, కోల్ ఇండియా, వెస్ట్రన్ కోల్‌ఫీల్డ్స్ వంటి సంస్థల నుంచి బొగ్గు సరఫరా అవుతోందని, ప్రైవేటు సంస్థలు కూడా తక్కువ ధరలకు బొగ్గును అందిస్తున్నాయని వివరించారు. సింగరేణి బొగ్గు ధరలు అధికంగా ఉండటంతో కొన్ని సంస్థలు ఇతర వనరుల నుంచి బొగ్గు కొనుగోలు చేసేందుకు మొగ్గుచూపుతున్నాయని తెలిపారు. ఈ పరిస్థితుల్లో మార్కెట్ ధరలకు అనుగుణంగా సింగరేణి బొగ్గు ధరలను హేతుబద్ధీకరించాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. ధరలను సర్దుబాటు చేయకపోతే బొగ్గు కొనుగోలుదారులను కోల్పోయే ప్రమాదం ఉందని, తద్వారా సంస్థ ఆదాయం మరింత తగ్గే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

చినిగిపోని.. తడిసినా చెడిపోని మీ సేవ సర్టిఫికెట్లు

మొదటి పేజీ తరువాయి...

ప్రత్యేక సాంకేతిక పరిజ్ఞానంతో తయారు చేసిన ఈ పేపర్ సులభంగా చినిగిపోదు. నీళ్లు పడినా త్వరగా దెబ్బతినదు. సాధారణ వినియోగం, మడతపెట్టడం, ఎక్కువ కాలం భద్రపరచడం వల్ల కలిగే నష్టాన్ని తగ్గిస్తుంది. దీంతో సర్టిఫికెట్లను ఏళ్ల తరబడి మంచి స్థితిలో దాచుకునే అవకాశం ఉంటుంది. సాధారణ పరిస్థితుల్లో వాటికి లామినేషన్ చేయించాల్సిన అవసరం కూడా తగ్గుతుంది.

జీవితాంతం అవసరమయ్యే పత్రాలకు మరింత రక్షణ

ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ జనన, మరణ ధ్రువపత్రాలతో పాటు విద్య, ఉద్యోగ, ఇతర అధికారిక అవసరాలకు ఉపయోగించే సర్టిఫికెట్లు ప్రజల జీవితంలో ఎంతో ముఖ్యమైనవని పేర్కొన్నారు. కొన్ని పత్రాలను జీవితాంతం భద్రంగా ఉంచుకోవాల్సి ఉంటుందన్నారు. అలాంటి ధ్రువపత్రాలు త్వరగా పాడవకుండా చూడటంతో పాటు వాటి విశ్వసనీయతను కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు. ప్రజలకు అందించే ప్రభుత్వ సేవల్లో నాణ్యత, భద్రత, సౌలభ్యాన్ని మరింత పెంచే దిశగా ఆధునిక సాంకేతికతను వినియోగిస్తున్నామని మంత్రి వివరించారు. కొత్త సెక్యూరిటీ పేపర్‌తో సర్టిఫికెట్ల మన్నిక పెరగడంతో పాటు నకిలీలను అరికట్టేందుకు వీలవుతుందన్నారు. ప్రభుత్వ ధ్రువపత్రాలపై ప్రజల్లో విశ్వాసం మరింత పెరుగుతుందని అభిప్రాయపడ్డారు.

2011 నుంచి మీ సేవ సెక్యూరిటీ పేపర్

తెలంగాణలో మీ సేవ కేంద్రాల ద్వారా ప్రజలకు అనేక రకాల ప్రభుత్వ సేవలు అందుతున్నాయి. 2011 నుంచి మీ సేవ సర్టిఫికెట్ల ముద్రణకు ప్రత్యేక సెక్యూరిటీ పేపర్‌ను వినియోగిస్తున్నారు. ఇప్పటివరకు ఉన్న పేపర్ స్థానంలో మరింత నాణ్యత, భద్రత, మన్నిక కలిగిన కొత్త పేపర్‌ను ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. ముఖ్యంగా జనన, మరణ ధ్రువపత్రాలతో పాటు దీర్ఘకాలం భద్రపరచాల్సిన ఇతర ప్రభుత్వ పత్రాలకు ఇది ఎంతో ఉపయోగపడనుంది.

కేసీఆర్ దూరదృష్టితోనే పరిపాలనా వికేంద్రీకరణ

మొదటి పేజీ తరువాయి...

అభివృద్ధికి బాటలు వేసిన జిల్లాల పునర్వ్యవస్థీకరణ: కోరుకంటి చందర్

చిన్న జిల్లాల ఏర్పాటుతో తెలంగాణ పరిపాలనలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు.కొత్త జిల్లాల ఏర్పాటు వల్ల ప్రతి నియోజకవర్గం,గ్రామీణ ప్రాంతంపై అధికారుల పర్యవేక్షణ పెరిగిందని పేర్కొన్నారు.ప్రభుత్వ పథకాల అమలు,అభివృద్ధి పనుల పర్యవేక్షణ సులభతరమై ప్రజలకు మెరుగైన పాలన అందుతోందని తెలిపారు.నిధుల కేటాయింపు, మౌలిక వసతుల కల్పనలో వేగం పెరిగి,జిల్లాల వారీగా జరిగిన ప్రగతి కేసీఆర్ దార్శనికత వల్లే సాధ్యమైందని కొనియాడారు.

స్థానిక వ్యవస్థల బలోపేతం: డాక్టర్ దాసరి మమతా రెడ్డి

పెద్దపల్లి స్వతంత్ర జిల్లాగా ఆవిర్భవించడంతో పాలనా యంత్రాంగం పటిష్టమై ప్రజలకు సేవలు మరింత సులభంగా అందుతున్నాయని మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ డాక్టర్ దాసరి మమతా రెడ్డి తెలిపారు. గతంలో చిన్నచిన్న ధ్రువీకరణ పత్రాలు,ప్రభుత్వ సేవల కోసం ఎంతో దూరం వెళ్లాల్సి వచ్చేదని, ఇప్పుడు అన్ని శాఖల కార్యాలయాలు ఒకేచోట కొలువుదీరడంతో సమయం,ఖర్చు ఆదా అవుతున్నాయని చెప్పారు. జిల్లా ఏర్పాటు ఫలితంగా పెద్దపల్లి పట్టణంతో పాటు పరిసర ప్రాంతాలు పట్టణీకరణ దిశగా వేగంగా అడుగులు వేసి,మౌలిక వసతులు ఎంతగానో మెరుగయ్యాయని వివరించారు.

కాంగ్రెస్ తీరుపై నిప్పులు చెరిగిన నేతలు

పెద్దపల్లి జిల్లాతో పాటు తెలంగాణ మొత్తాన్ని సస్యశ్యామలం చేసిన కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కుట్రలకు పాల్పడుతోందని బీఆర్ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి చిరుమల్ల రాకేష్ కుమార్, నాయకురాలు దాసరి ఉష,గంట రాములు విమర్శించారు.కేవలం రెండు పిల్లర్ల మరమ్మతులను మూడేళ్లుగా సాగదీస్తూ రైతుల పొట్ట కొడుతోందని మండిపడ్డారు.తెలంగాణ ఉద్యమ అమరుల త్యాగాలను స్మరిస్తూ,కాంగ్రెస్ ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడేందుకు పార్టీ శ్రేణులు సైనికుల్లా కదలాలని,కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్‌ను తిరిగి అధికారంలోకి తీసుకురావడమే ధ్యేయంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి చిరుమల్ల రాకేష్ కుమార్,దాసరి ప్రశాంత్ రెడ్డి,రఘువీర్ సింగ్,మండల అధ్యక్షుడు మార్కు లక్ష్మణ్,పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్ కుమార్ సహా ప్రజాప్రతినిధులు,మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

తాగునీటి సరఫరాకు పటిష్టమైన చర్యలు

మొదటి పేజీ తరువాయి...

నగరానికి అదనంగా 60 ఎంజీడీల నీటి వినియోగానికి ప్రణాళిక

హైదరాబాద్ కోర్ ఏరియాకు ప్రధానంగా ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్, మంజీరా, కృష్ణా, గోదావరి నదుల ద్వారా తాగునీటిని సరఫరా చేస్తున్నామని, ఈ నీటి వనరుల పరిధిలో ప్రస్తుతం 560 ఎంజీడీల నీటి లభ్యత ఉందని వివరించారు. నగర తాగునీటి అవసరాలను తీర్చేందుకు కృష్ణా నది నుంచి అదనంగా 15 ఎంజీడీలు, మిషన్ భగీరథ ద్వారా 20 ఎంజీడీలతోపాటు అదనంగా మరో 20 ఎంజీడీలు, ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్‌ల నుంచి మరో 5 ఎంజీడీల చొప్పున మొత్తం 60 ఎంజీడీల అదనపు నీటిని వినియోగించుకునేలా ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. మల్లన్నసాగర్‌లో 5 టీఎంసీల నీరు అందుబాటులో ఉందని, అక్కడి నుంచి నగరానికి నీటిని తరలించే పైప్‌లైన్ నిర్మాణం నవంబర్‌లో పూర్తికానున్నందున, ఆ వనరు ద్వారా అదనంగా 20 ఎంజీడీల నీటిని వినియోగించుకునే అవకాశం ఉంటుందని అధికారులు పేర్కొన్నారు.గత ఏడాదితో పోలిస్తే గత రెండు మూడు నెలలుగా నగరంలో భూగర్భ జలమట్టాలు గణనీయంగా పడిపోయాయని, ఫలితంగా నీటి ట్యాంకర్లకు డిమాండ్ పెరిగిందన్నారు.

శుద్ధి చేసిన నీటిని గృహేతర అవసరాలకు వినియోగించాలి

నగరంలోని గేటెడ్ కమ్యూనిటీలు, అపార్ట్ మెంట్లలో ఏర్పాటు చేసిన మురుగునీటి శుద్ధి ప్లాంట్లు (ఎస్‌టీపీలు) పూర్తి స్థాయిలో పనిచేసేలా చర్యలు తీసుకోవాలని సిఎస్ సూచించారు. శుద్ధి చేసిన నీటిని గార్డెనింగ్ నిర్వహణ, వాహనాల శుభ్రత, ఇతర గృహేతర అవసరాలకు వినియోగించేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆదేశించారు. శుద్ధి చేసిన నీటిని వినియోగించేందుకు ప్రత్యేకంగా గ్రీన్ ట్యాంకర్లను ఏర్పాటు చేస్తున్నట్లు జలమండలి అధికారులు సమావేశంలో వివరించారు.

మంజీరా, సింగూరు పరిధిలోని జిల్లాలకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు

మంజీరా, సింగూరు రిజర్వాయర్ల ద్వారా నీటిని పొందుతున్న మెదక్, నిజామాబాద్, కామారెడ్డి, సంగారెడ్డి జిల్లాల్లో నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని ప్రత్యామ్నాయ ప్రణాళికను అమలు చేయనున్నట్లు సిఎస్ తెలిపారు. ఆయా జిల్లాల్లో ఇప్పటికే బోరుబావులు, ఇతర నీటి వనరులను గుర్తించినట్లు పేర్కొన్నారు.

తాగునీటి సరఫరాకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, అవసరమైన నిధులకు ఎలాంటి కొరత లేదని స్పష్టం చేశారు. ప్రజలకు నిరంతర తాగునీటి సరఫరా అందించేందుకు సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు.

20 శాతం నీటి పొదుపుతో రోజుకు 80 ఎంజీడీల ఆదా

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని మూడు కార్పొరేషన్లలో ప్రజలు కేవలం 20 శాతం నీటిని పొదుపుగా వినియోగించినా రోజుకు 80 ఎంజీడీల నీటిని ఆదా చేయవచ్చని ప్రధాన కార్యదర్శి తెలిపారు.

జలమండలి సరఫరా చేసే తాగునీటితో వాహనాలను కడగడం, నీటిని వృథా చేయడం వంటి చర్యలను కట్టడి చేయాలని అధికారులను ఆదేశించారు. నీటి పొదుపు, వృథా నివారణపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు 60 రోజుల పాటు విస్తృత స్థాయిలో ప్రచార, ప్రజా చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో సినిమా నటులు, ప్రముఖులు, సెలబ్రిటీలను భాగస్వాములను చేసి ప్రజలను చైతన్యవంతం చేయాలని తెలిపారు. ప్రతి నీటి చుక్కను విలువైన వనరుగా భావించి పొదుపుగా వినియోగించడం ద్వారా ఎల్-నినో పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనవచ్చని, ఈ ప్రయత్నంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు పిలుపునిచ్చారు.

తేలిగ్గా తీసుకోవద్దు

మొదటి పేజీ తరువాయి...

కేటాయించారంటూ విపక్షాలు చేస్తున్న విమర్శల ను తిప్పికొట్టాలని పార్టీ నేతలకు సూచించారు. సామాజిక న్యాయానికి కాంగ్రెస్ పుట్టినిల్లు అని చెప్పారు. గతంలో నామినేటెడ్ పదవులు, ఎమ్మెల్సీ స్థానాలు, పార్టీ పదవులు, కార్పొరేషన్ చైర్మన్ల భర్తీలో ఎంత పారదర్శకంగా వ్యవహరించామో, సామాజిక సమతుల్యతను ఏ విధంగా పాటించామో ప్రజలందరికీ తెలుసునని పేర్కొన్నారు. రాబోయే ఎమ్మెల్సీ స్థానాలను మిగిలిన సామాజిక వర్గాలకు కేటాయించి ఈ లోటును భర్తీచేస్తామన్నారు. కాకతీయ వర్సిటీ విద్యార్థి నేతకు కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇస్తామని ప్రకటించారు.

దసరాలోపు కమిటీలు వేయాలి.. ఓటర్ల నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని, దసరా పండుగలోపు గ్రౌండ్‌వర్క్ అంతా పూర్తిచేసి కమిటీలను నియమించాలని పార్టీ నేతలను సీఎం రేవంత్ ఆదేశించారు. మండల స్థాయిలో సమన్వయం కోసం ప్రత్యేక కమిటీలు వేయాలని, జిల్లా మంత్రి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, డీసీసీ అధ్యక్షులతో కూడిన కమిటీ జిల్లా స్థాయి బాధ్యతలను పర్యవేక్షించాలని సూచించారు. కమిటీల్లో నియమించే ప్రతి సభ్యుడికీ తప్పనిసరిగా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటు హక్కు ఉండాలని స్పష్టం చేశారు. ఈ నెల 21, 23 తేదీల్లో రెండు ఎమ్మెల్సీ స్థానాలపై తాను సమీక్ష సమావేశాలు నిర్వహిస్తానని చెప్పారు. పీఆర్‌సీ ఏర్పాటు సహా ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ప్రభుత్వం చేసిన మేలును ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని అన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, మేధావులను భాగస్వామ్యులను చేస్తూ ప్రచారాన్ని ముందుకు నడిపించాలని సూచించారు.

కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో మంత్రి కోమటిరెడ్డి భేటీ

మొదటి పేజీ తరువాయి...

ఢిల్లీలో కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. తెలంగాణలో రహదారి కనెక్టివిటీని మెరుగుపరిచి, ప్రజల ప్రయాణ కష్టాలను తగ్గించడంతో పాటు రాష్ట్ర ఆర్థిక, పర్యాటక అభివృద్ధికి దోహదపడే పలు ప్రతిపాదనలను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వీటిపై నితిన్ గడ్కరీ సానుకూలంగా స్పందించి, పలు ప్రాజెక్టులకు ఆమోదం తెలపడంతో పాటు సంబంధిత అధికారులకు అవసరమైన ఆదేశాలు జారీ చేశారు.ఎల్బీనగర్-హయత్‌నగర్ ఎలివేటెడ్ కారిడార్ కు ఆమోదం,2027 జనవరిలో చీం-65 విస్తరణ ప్రారంభం

హైదరాబాద్‌లో వేగంగా విస్తరిస్తున్న ప్రాంతాల్లో ఒకటైన ఎల్బీనగర్-హయత్‌నగర్ కారిడార్‌లో ట్రాఫిక్ సమస్యలకు పరిష్కారం దిశగా కీలక ముందడుగు పడింది. ఈ మార్గంతో పాటు పరిసర ప్రాంతాల్లోని సుమారు 54 కాలనీల్లో 10 లక్షల మందికి పైగా నివసిస్తున్నారని,ఉద్యోగులు, విద్యార్థులు, వ్యాపారులు నిత్యం ప్రయాణించే ఈ మార్గంలో ట్రాఫిక్ తో పాటు, యాక్సిడెంట్ ఎక్కువగా జరుగుతున్నాయని మంత్రి కోమటి రెడ్డి, నితిన్ గడ్కరికి వివరించారు. ఈ మార్గంలో ప్రమాదాలు, ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపామని తెలుపగా, కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించి వార్షిక ప్లాన్ లో చేర్చి,ఎలివేటెడ్ కారిడార్ కు ఆమోదం తెలిపారు. ఈ ప్రాజెక్టు అందుబాటులోకి వస్తే వేలాది మంది ప్రయాణికులకు ట్రాఫిక్ ఇబ్బందులు తగ్గడంతో పాటు ప్రయాణ సమయం ఆదా కానుంది.

హైదరాబాద్ – విజయవాడ NH – 65 రహదారి పై నిత్యం జరుగుతున్న ప్రమాదాలపై పలు సందర్భాల్లో కేంద్ర మంత్రి గడ్కరీ దృష్టికి తీసుకెళ్లిన అంశాలను గుర్తు చేశారు. 17 బ్లాక్ స్పాట్స్ గుర్తించి ఫ్లై ఓవర్లు నిర్మాణం జరుగుతున్నా... ప్రస్తుతం ఉన్న 4 లేన్ రహదారిపై ట్రాఫిక్ లోడ్ విపరీతంగా పెరిగిందని, హైదరాబాద్-విజయవాడ-మచిలీపట్నం NH-65 6+2 లేన్ల విస్తరణ పనులు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం జోడించి త్వరగా చేపట్టాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య రవాణా, వాణిజ్య కార్యకలాపాలకు కీలకమైన హైదరాబాద్-విజయవాడ-మచిలీపట్నం NH-65 విస్తరణ పనులకు నవంబర్ లో టెండర్ ప్రక్రియ పూర్తి చేసి 2027 జనవరిలో పనులు ప్రారంభిస్తామని కేంద్రమంత్రి హామి ఇచ్చారు. పెరుగుతున్న వాహన రద్దీకి అనుగుణంగా రహదారి సామర్థ్యాన్ని పెంచడం ద్వారా ప్రయాణికులకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు ఈ ప్రాజెక్టు దోహదపడనుంది.

సోమశిల వద్ద కృష్ణా నదిపై ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణం..ప్రయాణ దూరం,సమయం తగ్గుదల.. పర్యాటకానికి ఊతం

రెండు తెలుగు రాష్ట్రాల మధ్య రోడ్డు అనుసంధానాన్ని మరింత బలోపేతం చేసేలా చీం-167ఖపై కృష్ణా నదికి ఐకానిక్ కేబుల్ బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించిన శంకుస్థాపన కోసం మంత్రి చేసిన ప్రతిపాదనకు కేంద్ర మంత్రి అంగీకారం తెలిపారు. ఈ వంతెన నిర్మాణం పూర్తయితే ఈ ప్రాంతంలో సోమశిల నుంచి సంగమేశ్వర వరకు నిర్మించే ఈ బ్రిడ్జి ద్వారా తిరుపతి వెళ్లే వారికి సుమారు 80కి.మీ దూరం తగ్గి, దాదాపుగా 3 గంటల ప్రయాణ సమయం తగ్గుతుందని మంత్రి వివరించారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన సోమశిల ఆలయం వద్ద పర్యాటక రంగం అభివృద్ధి చెంది తెలంగాణలో ఒక మైలురాయిగా నిలవనుందని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు తో కలిసి మంత్రి కోమటి రెడ్డి కేంద్ర మంత్రికి వివరించారు. పర్యాటకం అభివృద్ధి చెందడంతో స్థానికంగా ఉద్యోగ అవకాశాలు మెరుగుపడనున్నాయనీ,ఆర్థిక కార్యకలాపాలకు కొత్త అవకాశాలు ఏర్పడనున్నాయనీ తెలిపారు.

శ్రీశైలం మార్గంలో ఎలివేటెడ్ కారిడార్‌కు కొత్త డీపీఆర్

హైదరాబాద్-శ్రీశైలం NH-765పై ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి సంబంధించి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చేసిన విజ్ఞప్తిపై నితిన్ గడ్కరీ సానుకూలంగా స్పందించారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి కొత్త DPR సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

పర్యాటక రంగానికి రోప్‌వేలతో కొత్త ఊతం

తెలంగాణలో పర్యాటక అభివృద్ధికి, ప్రముఖ పర్యాటక ప్రాంతాలకు సులభంగా చేరుకునేందుకు పర్వతమాల పథకం కింద ఐదు రోప్‌వేల ఏర్పాటుకు కేంద్ర మంత్రి ఆమోదం తెలిపారు. దీనివల్ల పర్యాటకులకు ప్రయాణ సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు ఆయా ప్రాంతాల్లో స్థానిక ఉపాధి, ఆర్థిక కార్యకలాపాలకు ప్రోత్సాహం లభించే అవకాశం ఉంది. హైదరాబాద్-మరావతి గ్రీన్‌ఫీల్డ్ హైవే ప్రతిపాదనపైనా కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ ప్రాజెక్టు ముందుకు సాగితే రెండు రాష్ట్రాల మధ్య రవాణా మరింత మెరుగుపడనుంది.

రైల్వే క్రాసింగ్‌ల వద్ద ఇబ్బందులకు పరిష్కారం

సేతు బంధన్ పథకం కింద తెలంగాణలో మూడు రైల్వే ఓవర్ బ్రిడ్జిల నిర్మాణానికి కేంద్ర మంత్రి ఆమోదం తెలిపారు. రైల్వే గేట్ల వద్ద వాహనదారులు ఎదుర్కొనే నిరీక్షణను తగ్గించి, రహదారి భద్రతను మెరుగుపరచడానికి ఈ వంతెనలు దోహదపడనున్నాయి.

రాష్ట్ర రహదారులను జాతీయ రహదారులను అభివృద్ధి చేయాలని, 34 రహదారి పనులకు CRIF నిధుల కొరకు విజ్ఞప్తి

రాష్ట్రంలో 34 రహదారి పనులకు సీఆర్ఐఎఫ్‌నుంచి నిధులు మంజూరు చేయాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కేంద్ర మంత్రిని కోరారు. దీనిపై స్పందించిన నితిన్ గడ్కరీ సంబంధిత కేంద్ర అధికారులకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

అదేవిధంగా పుల్లూరు-అలంపూర్-జుట్రపోలు-పెంట్లవెల్లి-కొల్లాపూర్--లింగాల-అచ్చంపేట-డిండి--దేవరకొండ-మల్లేపల్లి-నల్గొండ రాష్ట్ర రహదారులను జాతీయ రహదారులుగా అప్‌గ్రేడ్ చేయాలన్న ప్రతిపాదనను మంత్రి కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ ప్రతిపాదనపై కూడా నితిన్ గడ్కరీ సానుకూలంగా స్పందించారు.

హైదరాబాద్‌లో IRC సమావేశాలకు గడ్కరీని ఆహ్వానించిన మంత్రి

నవంబర్ 19 నుంచి 22 వరకు హైదరాబాద్‌లో జరగనున్న ఇండియన్ రోడ్ కాంగ్రెస్ కార్యక్రమానికి హాజరుకావాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని ఆహ్వానించారు. ఈ ఆహ్వానంపై సానుకూలంగా స్పందించిన గడ్కరీ, కార్యక్రమానికి హాజరవుతానని తెలిపారు.

ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలే లక్ష్యం

రహదారులు కేవలం ప్రయాణ సాధనాలు మాత్రమే కాకుండా ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే అభివృద్ధి మార్గాలని రాష్ట్ర ప్రభుత్వం నమ్ముతుందని మంత్రి కోమటి రెడ్డి పేర్కొన్నారు. ఈ లక్ష్యంతోనే తెలంగాణకు అవసరమైన కీలక మౌలిక వసతుల ప్రాజెక్టులకు కేంద్రం సహకారం పొందేందుకు ముఖ్యమంత్రి నాయకత్వంలో నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. ఢిల్లీలో జరిగిన ఈ సమావేశం రాష్ట్ర రహదారి వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు, ప్రజలకు మెరుగైన రవాణా సదుపాయాలు అందించేందుకు కీలకంగా నిలవనుందని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లు రవి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, MoRTH అధికారులు,రాష్ట్ర అధికారులు ఉన్నారు.

జిపి భవనాలకు రూ. 40 లక్షలు మంజూరు

రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి అక్టోబర్13 (ప్రజాకలం) కోరుట్ల నియోజకవర్గంలోని మెట్ పల్లి మండలం ఏ ఎన్ ఆర్ తండా గ్రామపంచాయతీ భవన నిర్మాణం కోసం 20 లక్షల రూపాయలు మల్లాపూర్ మండలంలోని ఓబులాపూర్ తండా గ్రామపంచాయతీ భవన నిర్మాణం కోసం 20 లక్షల రూపాయలు వివిజి రామ్ జి పథకం ద్వారా మంజూరయ్యాయని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు తెలిపారు. సెప్టెంబర్ 18వ తేదీన తాను రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కను కలిసి విజ్ఞప్తి చేయగా తక్షణమే స్పందించి మంజూరు చేయించారని అన్నారు. ఈ సందర్భంగా జువ్వడి కృష్ణారావు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీతక్కలకు కృతజ్ఞతలు తెలిపారు.

బూధకాలన్ గ్రామపంచాయతీని సందర్శించిన అడిషనల్ కలెక్టర్ పి.చంద్రయ్య



బెల్లంపల్లి, అక్టోబర్ 13, (ప్రజాకలం) ప్రతినిధి... మంచిర్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) పి. చంద్రయ్య బూధకాలన్ గ్రామపంచాయతీ నీ మంగళవారం సందర్శించారు. నిర్మాణ దశలో ఉన్న ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్ ను వరిశీలించి త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు.నూతన గ్రామపంచాయతీ భవనం నిర్మాణ స్థలం కోసం సింగరేణి జిఎంతో మాట్లాడారు.. కార్యక్రమంలోఎంపిడిఓ రేణుకుంట్ల మహేందర్ , సర్పంచ్ లు దాడి నగేష్ ,వంగ రాములు,సాగర్ల లక్ష్మణ్, ఎంపీఓ క్రిష్ణ వేణి, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు..

మెట్‌పల్లి ఆర్టీసీ డిపోలో సీపీఆర్‌పై అవగాహన

- రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో డ్రైవర్లు, కండక్టర్లకు శిక్షణ



మెట్‌పల్లి టౌన్ ప్రతినిధి అక్టోబర్ 13 (ప్రజాకలం):- విపత్తుల ముప్పు తగ్గింపు అంతర్జాతీయ దినోత్సవాన్ని పురస్కరించుకుని భారతీయ రెడ్‌క్రాస్ సొసైటీ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో మెట్‌పల్లి ఆర్టీసీ బస్ డిపోలో మంగళవారం సీపీఆర్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డిపోలోని డ్రైవర్లు, కండక్టర్లు, ఇతర సిబ్బందికి సీపీఆర్ ప్రాముఖ్యతను వివరించారు. జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ ఆకుతోట శ్రీనివాస రెడ్డి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ సీపీఆర్ చేయడంపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. గుండె ఆగిపోయిన అత్యవసర పరిస్థితుల్లో సకాలంలో సీపీఆర్ అందించడం ద్వారా ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందని తెలిపారు. వైద్య సహాయం అందేలోపు బాధితులకు తక్షణ సహాయం అందించడంలో సీపీఆర్ కీలకమని పేర్కొన్నారు. ప్రజల్లో సీపీఆర్‌పై అవగాహన పెంచేందుకు రానున్న రోజుల్లో వివిధ పాఠశాలలు, కళాశాలల్లోనూ అవగాహన శిబిరాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అత్యవసర సమయాల్లో ప్రాణాలను కాపాడే నైపుణ్యాలపై ప్రజలకు అవగాహన కల్పించడమే లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ కోశాధికారి పూదరి నరేందర్ గౌడ్, మేనేజింగ్ కమిటీ సభ్యులు కందుకూరి కృష్ణారెడ్డి, చిట్ల రాజ మనోహర్ రెడ్డి, మచ్చ నారాయణ, తుమ్మనపల్లి సత్యనారాయణ, చిత్తారి మధుకర్, సిరిపురం శ్రీనివాస్, మెట్‌పల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ హరి పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ రైతులకు రాయితీల ఊతం

- అంతర పంటలతో అదనపు లాభం

- జిల్లా ఉద్యాన అధికారి గడ్డం శ్యాంప్రసాద్

పెద్దపల్లి,అక్టోబర్13(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) మారుతున్న వాతావరణ పరిస్థితులు,ఎల్‌నినో సవాళ్లను అధిగమిస్తూ ఆయిల్‌పామ్ తోటల్లో పక్కాగా నీటి, పోషక యాజమాన్య పద్ధతులు పాటిస్తేనే నాణ్యమైన అధిక దిగుబడులు సాధ్యమవుతాయని పెద్దపల్లి జిల్లా ఉద్యానవన,పట్టు పరిశ్రమ అధికారి గడ్డం శ్యాంప్రసాద్ అన్నారు. పెద్దపల్లి జిల్లా ముత్తారంలో మంగళవారం కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు అవగాహన సదస్సుకు గడ్డం శ్యాంప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఎల్‌నినో పరిస్థితుల్లో తోటలకు సమర్థవంతమైన నీటి పారుదల, సమతుల్య పోషకాలు అందిస్తే పుష్పాలు సమృద్ధిగా వికసించి గెలల నిర్మాణం మెరుగవుతుందని చెప్పారు.తోటల నిర్వహణ కోసం స్లాషర్లు,ష్రెడర్లు,మినీ ట్రాక్టర్ల వంటి వ్యవసాయ యంత్రాలతో పాటు డ్రిప్ పరికరాలు, అదనపు ఆదాయాన్నిచ్చే కోకో అంతర పంట సాగుపై కూడా ఉద్యానవన శాఖ ద్వారా రాయితీలు అందిస్తున్నామని,రైతులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అనంతరం కోరమాండల్ డీజీఎం ఎన్.హరి,సీనియర్ అగ్రానమిస్ట్ వినోద్‌లు మాట్లాడుతూ శాస్త్రీయ ఎరువుల వినియోగం,నేల సారం పెంపుదల,క్షేత్రస్థాయిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సాంకేతిక అవగాహన కల్పించారు.ఈ సదస్సులో కంపెనీ బిజినెస్ మేనేజర్ వివేక్,మార్కెటింగ్ మేనేజర్ రాహుల్ కుమార్,రామగుండం ఉద్యాన అధికారి జ్యోతి,విస్తరణ అధికారి రాజశేఖర్,క్షేత్రస్థాయి సిబ్బంది,స్థానిక రైతులు పాల్గొన్నారు.



హైదరాబాద్‌కు దీటుగా జగిత్యాల జేఎన్‌టీయూ



- జేఎన్‌టీయూ రిజిస్ట్రార్ జయలక్ష్మి

జగిత్యాల ప్రతినిధి అక్టోబర్ 13(ప్రజా కలం):

సాంకేతిక విద్యలో జగిత్యాల జేఎన్‌టీయూ కళాశాలను హైదరాబాద్ ప్రధాన క్యాంపస్‌కు దీటుగా అభివృద్ధి చేస్తున్నామని జేఎన్‌టీయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జయలక్ష్మి తెలిపారు. జగిత్యాల క్యాంపస్‌కు యూనివర్సిటీ హోదా కల్పించే అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉందని, త్వరలో ఎంబీఏ వంటి కొత్త కోర్సులను ప్రారంభించేందుకు కసరత్తు చేస్తున్నామని వెల్లడించారు. మంగళవారం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడారు. హైదరాబాద్ ప్రధాన క్యాంపస్ తర్వాత జగిత్యాల (సుల్తానాపూర్) కళాశాలకు ప్రత్యేక ప్రాధాన్యం ఉందని జయలక్ష్మి పేర్కొన్నారు. ఇప్పటికే న్యాక్, ఎన్‌బీఏ గుర్తింపులతోపాటు అవసరమైన మౌలిక సదుపాయాలు, ఆధునిక భవనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఉత్తర తెలంగాణ విద్యార్థులకు స్థానికంగానే ఉన్నత సాంకేతిక విద్య అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యమన్నారు. క్యాంపస్‌కు యూనివర్సిటీ హోదా కల్పించే అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉందని వివరించారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించుకోవాలని ఆమె సూచించారు. కృత్రిమ మేధ (ఏఐ) సహా ఆధునిక సాంకేతికతలపై అవగాహనతోపాటు ఆచరణాత్మక శిక్షణ అవసరమని చెప్పారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దేందుకు ఉపకులపతి నేతృత్వంలో ప్రత్యేక ప్రణాళికలు అమలు చేస్తున్నామని తెలిపారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల విద్యార్థుల మధ్య నైపుణ్య అంతరాన్ని తగ్గించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.విద్యార్థులకు పరిశ్రమల స్థాయి శిక్షణ అందించేందుకు ప్రముఖ సంస్థలతో కలిసి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని జయలక్ష్మి వెల్లడించారు. టీసీఎస్ సహకారంతో మంథనిలో చేపట్టిన ప్రయోగాత్మక ప్రాజెక్టును జగిత్యాలతోపాటు ఇతర అనుబంధ కళాశాలలకు విస్తరించనున్నట్లు తెలిపారు. జేటీపీఐ, ఎంఎస్ఎంఈ సంస్థల సహకారంతో రోబోటిక్స్, ఏఆర్/వీఆర్, ఎలక్ట్రిక్ వాహనాల సాంకేతికతపై ప్రత్యక్ష శిక్షణ అందిస్తున్నామని పేర్కొన్నారు.బజాజ్ సంస్థ సామాజిక బాధ్యత నిధులతో సుమారు రూ. 20 కోట్ల వ్యయంతో హైదరాబాద్‌లో ఏర్పాటు చేస్తున్న ఆధునిక ప్రయోగశాలలు వచ్చే జనవరి నాటికి అందుబాటులోకి రానున్నాయని ఆమె తెలిపారు. ఈ ప్రయోగశాలల్లో జగిత్యాల విద్యార్థులకూ శిక్షణ పొందే అవకాశం కల్పిస్తామని, వారాంతాల్లో అక్కడికి వెళ్లి ఆచరణాత్మక పరిజ్ఞానం సంపాదించేలా ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు.కేవలం తరగతి గది విద్యకే పరిమితం కాకుండా పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను సాధించినప్పుడే మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని జయలక్ష్మి పేర్కొన్నారు. విద్యార్థులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని అందుబాటులో ఉన్న శిక్షణ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

వెట్టిచాకిరీ నిర్మూలనకు చైతన్యం అవసరం

పెద్దకల్వలలో ఐజేఎం ఆధ్వర్యంలో నాటక ప్రదర్శన

-బాధితులు 080-69434343 నంబర్‌కు సంప్రదించాలి - స్థానిక నాయకులు గుండావేన స్వామి

పెద్దపల్లి,అక్టోబర్12:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) సమాజంలో ఇంకా కొనసాగుతున్న వెట్టిచాకిరీ వ్యవస్థపై ప్రజల్లో చైతన్యం తేవాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానిక నాయకులు గుండావేన స్వామి పేర్కొన్నారు.ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల పర్యటనలో భాగంగా వెట్టిచాకిరీ నిర్మూలనపై ప్రదర్శిస్తున్న అవగాహన నాటక కార్యక్రమం మంగళవారం పెద్దపల్లి జిల్లాకు చేరుకుంది. స్థానిక నాయకులు గుండావేన స్వామి ప్రత్యేక చొరవ తీసుకుని జిల్లా కలెక్టర్‌ను,కళాకారులను కోరడంతో మంగళవారం పెద్దకల్వల గ్రామంలో ఈ నాటక ప్రదర్శనను విజయవంతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గుండావేన స్వామి మాట్లాడుతూ సాంకేతికత విప్లవం సాధిస్తున్న ప్రస్తుత కృత్రిమ మేధ యుగంలో కూడా కొన్ని ప్రాంతాల్లో వెట్టిచాకిరీ వ్యవస్థ ఇంకా కొనసాగడం బాధాకరమన్నారు.పలుచోట్ల అమాయక కార్మికులతో పనులు చేయించుకుని జీతాలు ఇవ్వకపోవడం, ముందస్తు రుణాలు లేదా అప్పుల పేరుతో వారిని బలవంతంగా నిర్బంధించి పనులు చేయించడం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు పని వదిలి వెళ్లకుండా వారి ధ్రువపత్రాలు,



విలువైన వస్తువులను యజమానులు తమ వద్దే పెట్టుకుని తీవ్ర ఒత్తిడికి,బెదిరింపులకు గురిచేస్తున్నారని తెలిపారు. ఇలాంటి అన్యాయాలకు గురవుతున్న బాధితులు అధైర్యపడకుండా తక్షణమే 080-69434343 నంబర్‌కు ఫోన్ చేసి సహాయం పొందాలని ఆయన సూచించారు. వెట్టిచాకిరీ వ్యవస్థ నిర్మూలనకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమన్నారు.పెద్దకల్వల గ్రామంలో ఈ నాటక ప్రదర్శన ఏర్పాటుకు అనుమతి కల్పించిన జిల్లా కలెక్టర్‌కు,ప్రదర్శన నిర్వహించిన ఐజేఎం కళాకారుల బృందానికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు,కళాకారులు,తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ హయాంలోనే జిల్లా సమగ్ర అభివృద్ధి

బీఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష - ఘనంగా పెద్దపల్లి జిల్లా దశాబ్ది ఉత్సవాలు



పెద్దపల్లి,అక్టోబర్13:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా తెలంగాణలో కేసీఆర్ అభివృద్ధి ఆనవాళ్లను చెరిపివేయడం ఎవరి తరమూ కాదు.అని బీఆర్ఎస్ నేతలు పేర్కొన్నారు.పెద్దపల్లి జిల్లా ఏర్పాటై పదేళ్లు పూర్తయిన సందర్భంగా జిల్లా కేంద్రంలో భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో మంగళవారం దశాబ్ది వేడుగ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి దేవాలయం చౌరస్తా వద్ద తెలంగాణ తల్లి విగ్రహానికి,అనంతరం అక్కడి నుంచి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బస్టాండ్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పలుగురు నాయకులతో కలిసి బీఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష పూలమాలలు పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు.పార్టీ అధినేత కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా బస్టాండ్ కూడలిలో మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి నేతృత్వంలో నిర్వహించిన సభలో దాసరి ఉష మాట్లాడుతూ కేసీఆర్ ముందుచూపుతో చేపట్టిన జిల్లాల పునర్వ్యవస్థీకరణ,అధికార వికేంద్రీకరణ వల్లే పరిపాలన ప్రజల ముంగిటకు వచ్చి, అట్టడుగు వర్గాలకు సంక్షేమ ఫలాలు అందాయని,మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కృషితో కలెక్టరేట్,మెడికల్ కాలేజీ, ట్యాంక్ బండ్,మార్కెట్, గురుకులాల వంటి ఎన్నో అభివృద్ధి పనులు సాధ్యమయ్యాయని గుర్తుచేశారు.పెద్దపల్లి ఖ్యాతిని ప్రపంచ పటంలో నిలిపి లక్షలాది ఎకరాలను సస్యశ్యామలం చేసిన కాళేశ్వరం ప్రాజెక్టులో కేవలం రెండు పిల్లర్ల మరమ్మతులను కూడా పూర్తి చేయకుండా మూడేళ్లుగా సాగదీస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పొట్ట కొడుతోందని ధ్వజమెత్తారు. సుల్తాన్‌పూర్ గ్రామానికి చెందిన ఆర్చర్ తానిపర్తి చికిత ఆసియా క్రీడల్లో రెండు స్వర్ణాలు సాధించి 2028 ఒలింపిక్స్‌కు సిద్ధమవుతుంటే, ఖరీదైన పరికరాల కోసం ఆమె తండ్రి భూమిని తాకట్టు పెట్టి అప్పులపాలైనా ప్రస్తుత ప్రభుత్వం పట్టించుకోక పోవడం శోచనీయమని ఆవేదన వ్యక్తం చేస్తూ,ఆమెకు వెంటనే రూ. 5 కోట్ల నజరానాతో పాటు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు.కేసీఆర్ ఒక చరిత్ర,తిరుగులేని శిఖరమని,1300 మంది అమరుల త్యాగాలను స్మరిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడి బీఆర్ఎస్‌ను తిరిగి అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు,పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

ఫోటోగ్రఫీ... షార్ట్ ఫిలిం పోటీలకు యువతకు ఆహ్వానం

- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ వెల్లడి

జగిత్యాల ప్రతినిధి అక్టోబర్ 13(ప్రజా కలం): పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా జగిత్యాల జిల్లా యువత, ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లకు ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిలిం పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ తెలిపారు.



శాంతిభద్రతల పరిరక్షణలో, సమాజ రక్షణలో ప్రాణత్యాగం చేసిన అమర పోలీసుల సేవలు, త్యాగాలను స్మరించుకుంటూ అక్టోబర్ 21న నిర్వహించే పోలీస్ ఫ్లాగ్ డేను పురస్కరించుకుని ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.పోలీసుల త్యాగాలు, విధి నిర్వహణలో వారి ప్రతిభను ప్రతిబింబించేలా ఫోటోలు, షార్ట్ ఫిలింలను రూపొందించాలని సూచించారు. ఆసక్తి గల వారు పోలీసులకు సంబంధించిన అంశాలపై తీసిన మూడు ఫోటోలు, మూడు నిమిషాలకు మించని షార్ట్ ఫిలింను ఈ నెల 23వ తేదీ సాయంత్రంలోగా సమీప పోలీస్ స్టేషన్‌లో అందజేయాలని కోరారు. ఫోటోలు 10ఐ8 అంగుళాల సైజులో ఉండాలని, షార్ట్ ఫిలింను పెన్‌డ్రైవ్‌లో తమ పూర్తి వివరాలతో సమర్పించాలని సూచించారు.జిల్లా స్థాయిలో ఎంపికైన మూడు షార్ట్ ఫిలింలు, ఫోటోలను రాష్ట్రస్థాయి పోటీల కోసం హైదరాబాద్‌లోని డీజీపీ కార్యాలయానికి పంపించనున్నట్లు ఎస్పీ వెల్లడించారు. యువత, ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

ఘనంగా "పొనుగోటి శ్రీనివాసరావు" జన్మదిన వేడుకలు

కోటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు..

కేక్ కట్ చేసి వెల్గటూర్ లో అభిమానుల సంబరాలు



వెల్గటూర్, అక్టోబర్ 13, ప్రజాకలం, ప్రతినిధి : వెల్గటూర్ మాజీ ఎంపీపీ, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు పొనుగోటి శ్రీనివాసరావు జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు, నాయకులు మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వెల్గటూర్ మండల కేంద్రంలో గల అంబేద్కర్ విగ్రహం ఎదుట టీయూడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు , వెల్గటూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నక్క లక్ష్మణ్ యాదవ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణి చేసి శుభాకాంక్షలను తెలియజేశారు. మండలం లోని కోటిలింగా లలో గల కోటేశ్వర స్వామి ఆలయంలో మండల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసే పొనుగోటి శ్రీనివాస్ రావు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహించార.అనంతరం టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమాల్లో ఉప సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు గండ్ర ప్రతాప్ రావు, సర్పంచ్‌లు భూపెల్లి రాజయ్య, దొరిశెట్టి మల్లేశం, నాయకులు బొడ్డు రామస్వామి, బందెల ఉదయ్ గౌడ్, రాంధేని కోటయ్య, మెరుగు నరేష్, బోడకుంటి రమేష్ , దావుల లక్ష్మణ్, బండమీది గోపి, గాజుల రవి, యాగండ్ల గంగయ్య, రేగొండ శ్రీనివాస్, జక్కుల సత్యనారాయణ, జైశెట్టి రామ క్రిష్ణ, నక్క సురేష్, ముచ్చర్ల తిరుపతి, కాశం సంతోష్, గోపతి నరేష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

గొల్లపల్లి అక్టోబర్13 ప్రజా కలం ప్రతినిధి గొల్లపల్లి మండలం రంగదామునిపల్లి గ్రామానికి చెందిన నర్రా రాజిరెడ్డి 55 అనే వ్యక్తి అప్పుల బాధతో ఉదయం పది గంటల సమయంలో తన ఇంట్లో ఉరివేసుకొని ఆత్మ హత్యకు పాల్పడ్డాడు. మృతుని భార్య నర్రా మంగ ఇచ్చిన ఫిర్యాదు మేరకు గొల్లపల్లి ఎస్సై కృష్ణసాగర్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు



పోలీస్ వాహనాల నిర్వహణలో నిర్లక్ష్యం వద్దు

- రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా

పెద్దపల్లి,అక్టోబర్ 13(ప్రజాకాలం ప్రతినిధి): పోలీస్ వాహనాల పనితీరు,నిర్వహణపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని,ఇందులో ఎలాంటి అలసత్వం వహించవద్దని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా స్పష్టం చేశారు.మంగళవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో పెద్దపల్లి,మంచిర్యాల జోన్ల పరిధిలోని పోలీస్ స్టేషన్ల వాహనాలను ఆయన స్వయంగా తనిఖీ చేసి,వాటి పనితీరును క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ అత్యవసర సమయాల్లో ప్రజలకు తక్షణ సేవలు అందించేందుకు వాహనాలు నిరంతరం సిద్ధంగా ఉండాలని ఆదేశించారు.నిర్వహణ లోపం వల్ల పోలీసు సేవలకు ఆటంకం కలగకూడదని తేల్చిచెప్పారు.డ్రైవర్లు వాహనాల సర్వీసింగ్,టైర్లు,బ్రేకులు,లైట్లు,ఇంజిన్ పనితీరును ఎప్పటికప్పుడు గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అదేవిధంగా,వాహనాలను చక్కగా నిర్వహిస్తూ ఉత్తమ కండిషన్‌లో ఉంచిన డ్రైవర్లను గుర్తించి వారికి తగిన రివార్డులు అందజేయాలని ఉన్నతాధికారులను ఆదేశించారు.ప్రజలకు మెరుగైన రక్షణ, సేవలు అందించడంలో వాహనాల పాత్ర అత్యంత కీలకమని,అధికారులు,సిబ్బంది ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించాలని సీపీ పేర్కొన్నారు.



ప్రజా కలం
బుధవారం, అక్టోబర్ 14, 2026

జ్ఞానేశ్ ఇష్యూలో కాక్రోచ్‌లకు
కాంగ్రెస్ షాక్

కాక్రోచ్ జనతా పార్టీ నుంచి కాంగ్రెస్‌ను కాపాడుకునేందుకు రాహుల్ వేస్తున్న ఎత్తుగడలు ప్రస్తుతానికి తిరుగులేని ఫలితాలనిస్తున్నాయి. నీట్ పేపర్ లీకేజీ ఉద్యమం సందర్భంగా జంతర్ మంతర్ వద్ద బైఠాయించి, ఏకంగా కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు కారణమైన కాక్రోచ్ జనతా పార్టీ విపక్ష స్పేస్‌లో అప్పట్లో భారీ మైలేజీని కొల్లగొట్టింది. విద్యార్థి, యువజన ఉద్యమాలను తమ ఖాతాలో వేసుకుంటూ ఆ పార్టీ సృష్టించిన ప్రభంజనం కాంగ్రెస్ ఉనికికే సవాలుగా నిలిచింది. సరిగ్గా అదే అనుభవాన్ని దృష్టిలో పెట్టుకున్న హస్తం పార్టీ అగ్రనాయకత్వం.. కేంద్ర ఎన్నికల సంఘం వివాదంలో ఆ తప్పు మళ్లీ జరగకూడదని పక్కా వ్యూహంతో బరిలోకి దిగింది. సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను టార్గెట్ చేస్తూ కాక్రోచ్‌లు మొదలుపెట్టిన నిరసన స్వరాన్ని కాంగ్రెస్ తెలివిగా తన అధీనంలోకి తీసుకుంది.ప్రస్తుతం జాతీయ మీడియాలోనూ, సోషల్ మీడియా ట్రెండ్స్‌లోనూ కేవలం రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీల గురించే చర్చ సాగుతోంది. ఆకాశవాణి భవన్ ఆవరణలో 9 గంటల పాటు చెట్టు కింద బైఠాయించడం, జంతర్ మంతర్ వద్ద ప్రియాంక గాంధీ నడిరోడ్డుపై పడుకుని నిరసన తెలపడం, రాహుల్ గాంధీ ఎఫ్ఐఆర్‌లు నా మెడల్స్ అంటూ దూకుడుగా స్టేట్‌మెంట్లు ఇవ్వడం వంటి పరిణామాలు కాక్రోచ్ పార్టీ పిలుపునిచ్చిన ఆందోళనలను పూర్తిగా నీరుగార్చాయి. కేవలం నిరసనలకే పరిమితం కాకుండా.. రోజూ ఏపీలోని పార్లమెంట్ సభ్యుల నుంచి మొదలుకొని అగ్రనేతల వరకు ఎవరు ఎప్పుడు రోడ్డెక్కాలి, ఎక్కడ డిటెన్షన్ కావాలనే పక్కా డైలీ షెడ్యూల్‌ను కాంగ్రెస్ ముందే సిద్ధం చేసుకుని నడిపిస్తోంది. ఫలితంగా, ఉద్యమ పార్టీగా పేరున్న కాక్రోచ్‌ల నిరసనలకు మీడియాలో కనీస ప్రాధాన్యత కూడా దక్కని పరిస్థితి తలెత్తింది.ధర్మేంద్ర ప్రధాన్ వ్యవహారంలో ఆ ఘనత మొత్తం కాక్రోచ్‌ల ఖాతాలోకి వెళ్లిపోవడంతో చేతులు కాలిన కాంగ్రెస్.. జ్ఞానేశ్ కుమార్ ఇష్యూలో అత్యంత అప్రమత్తంగా వ్యవహరిస్తోంది. ఒకవేళ భవిష్యత్తులో రాజకీయ ఒత్తిళ్ల కారణంగా సీఈసీ రాజీనామా చేయడమో లేక కేంద్రం దిగిరావడమో జరిగితే.. ఆ విజయం కేవలం కాంగ్రెస్ పార్టీ , ఇండియా కూటమి పోరాటం వల్లే సాధ్యమైందనే నేరేటివ్‌ను ప్రజల్లో బలంగా నాటడమే రాహుల్ టీమ్ అసలు లక్ష్యం. సీఈసీ అంశంపై తాము రోడ్లపైకి వచ్చి అరెస్టులు కావడం ద్వారా.. కాక్రోచ్ పార్టీని కేవలం అండర్‌గ్రౌండ్ కార్యకర్తల స్థాయికే పరిమితం చేసి, తామే అసలైన ప్రజాస్వామ్య పోరాట శక్తులమని దేశానికి చాటడంలో కాంగ్రెస్ వ్యూహం ముందడుగు వేసింది.ఈ ఆధిపత్య పోరులో కాక్రోచ్‌లు అంత సులభంగా వెనక్కి తగ్గేలా కనిపించడం లేదు. అక్టోబర్ 10న జంతర్ మంతర్‌ను భారీ ఎత్తున ముట్టడిస్తామని వారు ఇప్పటికే గడువు విధించి, తమ శ్రేణులను ఢిల్లీకి తరలించే సన్నాహాల్లో ఉన్నారు. కానీ, ఆ ముట్టడి రోజున కూడా కాంగ్రెస్ ఊరికే కూర్చునే అవకాశం కనిపించడం లేదు. అప్పటికే పార్లమెంట్ సభ్యులు, కూటమి సీనియర్ నేతలతో కలిసి మరింత పెద్దఎత్తున ప్రత్యక్ష నిరసనలను హోరెత్తించి, కాక్రోచ్‌ల కార్యక్రమాన్ని పూర్తిగా హైజాక్ చేయడానికి కాంగ్రెస్ గ్రౌండ్‌వర్క్ సిద్ధం చేస్తోంది. బీజేపీతో నేరుగా తలపడటంతో పాటు.. విపక్ష స్థానాన్ని ఆక్రమించాలనుకుంటున్న కాక్రోచ్‌లను వెనక్కి నెట్టి, తనే ఏకైక ప్రత్యామ్నాయ శక్తి అని నిరూపించుకోవడమే కాంగ్రెస్ అసలు రాజకీయ పోరాటంగా మారిం జ్ఞానేశ్ కుమార్ రాజీనామాను డిమాండ్ చేస్తూ ఢిల్లీ ముట్టడికి పిలుపునిచ్చిన కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దిప్కేతో పాటు ముఖ్య నేతలు సౌరభ్ దాస్, అశుతోష్ రాంకాలను కోర్టు విడుదల చేసింది. శనివారం విమానం దిగగానే విమానాశ్రయం నుంచే వారిని ముందస్తుగా కస్టడీలోకి తీసుకున్న పోలీసులు, ఆదివారం ఉదయం ఢిల్లీ క్యాంట్ మేజిస్ట్రేట్ ముందు ప్రవేశపెట్టారు. ఏడాది పాటు దేశంలో ఎలాంటి శాంతిభద్రతల విఘాతానికి లేదా శాంతిభంగానికి పాల్పడకూడదనే కఠిన షరతుపై రూ.50,000 ముందస్తు బెయిల్ బాండ్‌తో కోర్టు వారికి ఉపశమనం కల్పించింది.ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భారీ అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ సిజెపి ఈ ఆందోళనకు పిలుపునిచ్చింది. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద భారీ నిరసన ప్రదర్శన నిర్వహించాలని భావించినప్పటికీ, పోలీసులు విమానాశ్రయంలోనే దిప్కే బృందాన్ని అదుపులోకి తీసుకోవడం ఉద్రిక్తతకు దారితీసింది. విమానం లోపలికే వచ్చి పోలీసులు తమను అరెస్టు చేస్తున్న దృశ్యాలను సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన దిప్కే, ఇది అప్రజాస్వామిక చర్య అని మండిపడ్డారు.జంతర్ మంతర్ వద్ద జనం గుమిగూడకుండా నగరవ్యాప్తంగా భద్రతా వలయాన్ని ఏర్పాటు చేసిన ఢిల్లీ పోలీసులు, నిరసనకారులను ఎక్కడికక్కడ అడ్డుకున్నారు. శనివారం నాటి ఆందోళనల్లో పలువురు ప్రముఖ రాజకీయ నాయకులతో పాటు సుమారు 3,000 మందికి పైగా నిరసనకారులను పోలీసులు అదుపులోకి తీసుకుని అర్ధరాత్రి వేళ విడుదల చేశారు. యూట్యూబర్ ధ్రువ్ రాఠీని కూడా శనివారం రాత్రి పొద్దుపోయాక పోలీసులు విడుదల చేశారు.సిజెపి అగ్రనేతలు విడుదలైనప్పటికీ, ఢిల్లీ వ్యాప్తంగా ఇంకా పోలీసుల పహారా కొనసాగుతోంది. రాజధానిలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ఉండటానికి ముందుజాగ్రత్త చర్యలు కొనసాగిస్తున్నామని అధికారులు తెలిపారు. మరోవైపు, ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపే హక్కును కాలరాస్తున్నారని విమర్శిస్తూ కాక్రోచ్ జనతా పార్టీ నేతలు తమ పోరాటాన్ని చట్టబద్ధంగా కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

-10 వేల రూపాయల నగదు అందజేసిన మద్దుల గోపాల్ రెడ్డి



ఎండపల్లి, అక్టోబర్ 13 : (ప్రజా కలం ప్రతినిధి) మండల కేంద్రంలో సోమవారం రోజున జరిగిన అగ్నిప్రమాదం లో సర్వస్వం కోల్పోయి నిరాశ్రయులైన గ్రామ ఉపసర్పంచ్ దాసరి కళ్యాణి-కొమురయ్య కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మద్దుల గోపాల్ రెడ్డి పరా మర్శించి, వారికి మనో ధైర్యాన్ని కల్పించారు. ఈ విషాద ఘటనలో బాధిత కుటుంబానికి జరిగిన నష్టాన్ని తెలుసుకుని తక్షణ అవసరాల నిమిత్తం రూ. 10,000 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అంద జేశారు. రోజువారీ కూలీ పనులే జీవనాధారం అగ్ని ప్రమాదం తో సర్వం బూడిద కావడం వల్ల నిరాశ్రయులైన దాసరి కళ్యాణి-కొమురయ్య, భార్య భర్తలు ఇద్దరూ రోజువారీ కూలీ పనులు చేసుకుంటూ తమ ఇద్దరు పిల్లల తో జీవనం సాగి స్తున్నారు. అయితే అనూహ్యంగా జరిగిన విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో అగ్నిప్రమాదం వారి కుటుంబాన్ని తీవ్ర విషాదం లోకి నెట్టింది. ఇంట్లో ఉన్న బంగారం, బట్టలు, గృహో పకరణాలు పూర్తిగా అగ్నికి ఆహుతయ్యాయి. పిల్లల చదువుకు సంబంధించిన స్టడీ సర్టిఫికెట్లు సైతం కాలిపోయా యి. దాసరి కొమురయ్య తండ్రి అనారోగ్యానికి వైద్య ఖర్చుల నిమిత్తం అప్పుగా తెచ్చుకున్న నగదు కూడా అగ్నిప్రమాదం లో కాలి పోవడం తో ఆ కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో పడింది. బాధితులకు భరోసా ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ అగ్ని ప్రమాదం లో సర్వస్వం కోల్పోయి దిక్కుతోచని స్థితిలో ఉన్న బాధిత కుటుంబాన్ని పరామర్శించి న మద్దుల గోపాల్ రెడ్డి మీరు ధైర్యంగా ఉండాలని ఇల్లు కోల్పోయామని మనస్తాపం చెందవద్దని భరోసా ఇచ్చారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహకారం తో బాధిత కుటుంబానికి ప్రభుత్వం నుంచి అన్ని విధాలా సహాయం అందేలా కృషి చేస్తామని తెలిపారు. అత్యవసర పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని బాధిత కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు కేటాయించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇల్లు మంజూరైన వెంటనే నిర్మాణం ప్రారంభించు కోవాలని, ఇంటి నిర్మాణ సమయం లో కూడా తమ వంతు సహాయ సహ కారాలు అందిస్తామని మద్దుల గోపాల్ రెడ్డి తెలిపారు. కష్టకాలంలో అండగా నిలవడమే మానవత్వం!అగ్నిప్రమాదం తో కట్టు బట్టలతో మిగిలిన పేద కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించి, భవిష్యత్తు పై భరోసా కల్పించడం బాధిత కుటుంబానికి కొంత ఊరటనిచ్చింది. ఆపద లో ఉన్నవారికి అండగా నిలవడం, వారి కష్టాలను పంచుకోవడం సమాజం లో మానవత్వానికి నిదర్శన మని ఈ సందర్భంగా పలువురు అభిప్రాయ పడ్డారు. సర్వస్వం కోల్పోయిన దాసరి కళ్యాణి కొమురయ్య కుటుంబం తిరిగి కోలుకుని గౌరవ ప్రదమైన జీవనం సాగించేలా ప్రభుత్వం ఆదుకుంటుందని ఈ సందర్భంగా గోపాల్ రెడ్డి హామీ ఇచ్చారు ఈ కార్యక్రమం లో పాక్స్ చైర్మెన్ గూడ రాంరెడ్డి, ఎండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గెల్లు చంద్ర శేఖర్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి కందికట్ల రాజేష్, ఎండపల్లి సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు సంఘ రమేష్ యాదవ్, సర్పంచ్ జీ రెడ్డి మహేందర్ రెడ్డి, పడిధం లావణ్య-మొగిలి, బెడ్డల ప్రవీణ్, బాలసాని శారద-మల్లేశం, నరసింహా రెడ్డి, నారాయణ, రాజు, అశోక్, లక్ష్మణ్, కరుణాకర్, రఘువర్ధన్, కుంట మల్లా రెడ్డి, వెంకటస్వామి,శ్రీనివాస్, మల్లేశం, సతీష్, పలు పార్టీల నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎంజీఆర్ అభిమానులు, పంజా సాయి, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలి

- జిల్లా కలెక్టర్‌ను కోరిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్



మెట్ పల్లి టౌన్ ప్రతినిధి అక్టోబర్ 13 (ప్రజాకలం):- జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్‌ను కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కుమార్ కలిసి నియోజకవర్గంలోని పలు అభివృద్ధి పనులకు సంబంధించిన వినతులను సమర్పించారు. గ్రామాల్లోని ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రతిపాదించిన పనులను వివరించి, వాటిని చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. మెట్‌పల్లి మండలం చెర్లకొండపూర్ గ్రామంలోని ఎంపీపీఎస్ పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం వంటగది షెడ్ నిర్మాణం చేపట్టాలని, మెట్‌పల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. కోరుట్ల మండలం సంగెం గ్రామంలో ప్రజల రాకపోకలకు ఉపయోగపడేలా కల్వర్టు నిర్మాణం చేపట్టాలని కలెక్టర్‌ను కోరారు.

ఇబ్రహీంపట్నం క్రికెట్ లీగ్ ప్రారంభించిన ఎస్సై జి నవీన్ కుమార్



ఇబ్రహీంపట్నం అక్టోబర్ 13(ప్రజా కలం ప్రతినిధి) జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్,ఐపీఎస్. సూచనల మేరకు దసరా ఉత్సవాలలో భాగంగా యువతకు డ్రగ్స్ మత్తు పదార్థాల పై అవగాహన కల్పిస్తూ వాటికి దూరంగా ఉంచాలనే ఉద్దేశంతో డిఎస్పి మెట్పల్లి ఏ. రాములు. సర్కిల్ ఇన్స్పెక్టర్ మెట్పల్లి బి.సురేష్ బాబు ఆలోచనలో భాగంగా ఈ రోజు ఇబ్రహీంపట్నం మండల కేంద్రం లో ఇబ్రహీంపట్నం మండల గ్రామాల యువత కోసం ఇబ్రహీంపట్నం మండల పోలీస్ వారి ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం పోలీస్ క్రికెట్ లీగ్ నీ ఇబ్రహీంపట్నం ఎస్సై జి. నవీన్ కుమార్ ప్రారంభించినారు.ఇట్టి క్రికెట్ లీగ్ లో ఇబ్రహీంపట్నం పోలీస్ వారు కూడాఆడుతారనిఇబ్రహీంపట్నం ఎస్సై జి నవీన్ కుమార్ తెలిపినారు.

దేవరగట్టు రోడ్డుకు ఎమ్మెల్యే బండ్ల భూమిపూజ!

గద్వాల ప్రతినిధి, అక్టోబర్ 13 (ప్రజా కలం):

జోగులాంబ గద్వాల జిల్లా, మల్దకల్ మండల కేంద్రంలోని ప్రసిద్ధ ఆదిశిలా క్షేత్రం శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నుంచి దేవరగట్టు వరకు రోడ్డు నిర్మాణ పనులకు గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మంగళవారం భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముందుగా శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాదరావు, అర్చకులు ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం వేద పండితులు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించి ఆశీర్వదించారు.

భక్తులకు మెరుగైన రహదారి సౌకర్యం

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ, త్వరలో జరగనున్న స్వామివారి బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులు దేవరగట్టుకు వెళ్లి తిమ్మప్ప స్వామిని దర్శించుకునేందుకు వీలుగా రోడ్డు సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. రోడ్డు నిర్మాణం పూర్తయితే భక్తులకు ప్రయాణం సులభతరం కావడంతో పాటు, దాసంగాలు సమర్పించేందుకు కూడా సౌకర్యవంతంగా ఉంటుందని పేర్కొన్నారు.

ఆలయ అభివృద్ధికి కృషి చేస్తాం

ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాదరావు మాట్లాడుతూ,



ఎమ్మెల్యే సహకారంతో దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిట్టెమ్మ గోపాల్, ఆలయ కమిటీ వ్యవస్థాపక చైర్మన్ ప్రహ్లాదరావు, జిల్లా సీనియర్ నాయకులు సత్యారెడ్డి, సీతారాం రెడ్డి, మాజీ గ్రంథాలయ చైర్మన్ రామన్ గౌడ్, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు రాజశేఖర్, మాజీ ఎంపీపీ విజయ్, మాజీ వైస్ ఎంపీపీ వీరన్న, ఆలయ వైస్ చైర్మన్ విష్ణు, నాయకులు వెంకటన్న, శేషంపల్లి నర్సింహులు, పట్వారి అరవిందరావు, నరేందర్, మధు నాయక్, పరశురాముడు, తిమ్మరాజు, ఆర్యవైశ్య సంఘం నాయకులు మనసాని నాగరాజు, శ్రీనివాసులు, నాగరాజు, యువ నాయకులు ప్రవీణ్, తిమ్మప్ప, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, వాల్మీకి పూజారులు తదితరులు పాల్గొన్నారు.

అన్నపూర్ణ దేవి అవతారంలో అమ్మవారు

గొల్లపల్లి అక్టోబర్ 13 ప్రజా కలం ప్రతినిధి దుర్గాదేవి శరన్నరాత్రి ఉత్సావాలను భక్తి శ్రద్ధలతో భక్తులు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాలలో భాగంగా గొల్లపల్లి మండల కేంద్రంతో పాటు లోత్తునూరు, శ్రీరాములపల్లి, భీంరాజుపల్లి, వివిధ గ్రామాలలో మంగళవారం అన్నపూర్ణ దేవి అవతారంలో అమ్మవారు దర్శన మిచ్చారు. ఈ వేడుకల సందర్భంగా వివిధ ఆలయాలను, మండపాలను విద్యుత్ దీపాలు,పూలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. పురోహితులు నర్సింగోజు సాయి చరణ్ చారి అమ్మవారికి అలంకార చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మవారికి వివిధ రకాల కూరగాయలతో ప్రత్యేకంగా అలంకరిం చారు.



భక్తులు అమ్మవారి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించి తీర్థం ప్రసాదాలు స్వీకరించారు.అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో భవాని దీక్ష స్వాములు, నవదుర్గ సేవ సమితి సభ్యులు,మహిళలు,యువకులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు

జాతీయస్థాయిలో రష్మిత ప్రతిభా ప్రకాశం!

ఇన్‌స్పైర్ మనక్ పోటీల్లో 'సైకిల్‌తో చెత్త సేకరణ' ప్రాజెక్టు ప్రదర్శన

న్యాయనిర్ణేతలు, అధికారుల ప్రశంసలు -వరంగల్ జిల్లాకు గర్వకారణం

అక్టోబర్ 13, ప్రజాకలం ప్రతినిధి: (వరంగల్/వర్ధన్నపేట)

జాతీయస్థాయి వేదికపై వర్ధన్నపేట విద్యార్థిని వన్నాల రష్మిత తన ప్రతిభను చాటుకుంది. ఇన్‌స్పైర్ అవార్డ్స్-మనక్ పథకం 2023-24, 2024-25 విద్యా సంవత్సరాలకు సంబంధించి నిర్వహిస్తున్న 12వ జాతీయస్థాయి ఎగ్జిబిషన్ అండ్ ప్రాజెక్ట్ కాంపిటీషన్‌లో వినూత్న ఆలోచనతో కూడిన ప్రాజెక్టును ప్రదర్శించి ప్రశంసలు అందుకుంది. న్యూఢిల్లీలోని భారత్ మండపం ప్రాంగణంలో అక్టోబర్ 12 నుంచి 14వ తేదీ వరకు ఈ పోటీలు నిర్వహిస్తున్నారు.

తెలంగాణ నుంచి 52 ప్రాజెక్టులు

దేశవ్యాప్తంగా ప్రతిభావంతులైన విద్యార్థులు పాల్గొంటున్న ఈ పోటీల్లో తెలంగాణ రాష్ట్రం నుంచి వివిధ జిల్లాలకు చెందిన విద్యార్థులు మొత్తం 52 ప్రాజెక్టులను ప్రదర్శిస్తున్నారు. ఇందులో వరంగల్ జిల్లా, వర్ధన్నపేటకు చెందిన వన్నాల నాగరాజు, సౌభాగ్య దంపతుల కుమార్తె వన్నాల రష్మిత రూపొందించిన 'గార్బేజ్ కలెక్షన్ విత్ సైకిల్' (సైకిల్‌తో చెత్త సేకరణ) ప్రాజెక్టు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పర్యావరణ పరిశుభ్రతకు ఉపయోగపడే ఆలోచనతో రూపొందించిన ఈ ప్రాజెక్టును రష్మిత జాతీయస్థాయి వేదికపై ప్రదర్శించింది.

స్పష్టమైన వివరణ.. ప్రశంసలు

అక్టోబర్ 12న ప్రారంభమైన ప్రాజెక్టుల ప్రదర్శనలో రష్మిత తన ప్రాజెక్టు లక్ష్యం, ఉపయోగాలను న్యాయనిర్ణేతలకు స్పష్టంగా వివరించింది. ఆమె ప్రదర్శనను పరిశీలించిన న్యాయనిర్ణేతలు, అధికారులు, సందర్శకులు విద్యార్థిని ప్రతిభను అభినందించారు. చిన్న వయసులోనే వినూత్న ఆలోచనతో జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనడం ప్రశంసనీయమని హర్షం వ్యక్తం చేశారు.



అధికారుల మార్గదర్శకత్వం

తెలంగాణ రాష్ట్ర నోడల్ అధికారిణిగా డాక్టర్ అడపాల వాణి వ్యవహరించగా, టీమ్ లీడర్లుగా జిల్లా సైన్స్ అధికారులు సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర పరిశీలకులు, జిల్లా సైన్స్ అధికారులు, ఉపాధ్యాయులు విద్యార్థులకు అవసరమైన సలహాలు, సూచనలు అందిస్తూ ప్రాజెక్టుల ప్రదర్శనకు మార్గనిర్దేశం చేశారు. విద్యార్థుల బస ఏర్పాట్లను హైదరాబాద్‌లోని ఎన్‌సీఈఆర్‌టీ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని నదరన్ ఇండియా హోటల్‌లో కల్పించారు.

తల్లిదండ్రులు, విద్యాశాఖ హర్షం

రష్మిత జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనేందుకు సహకరించిన జిల్లా సైన్స్ అధికారి సురేష్ బాబు, సీఎంఓ డాక్టర్ కట్ల శ్రీనివాస్‌లకు విద్యార్థిని తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి సైతం విద్యార్థిని ప్రతిభను అభినందించారు. జాతీయస్థాయి వేదికపై వరంగల్ జిల్లా విద్యార్థిని తన ఆలోచనలను ప్రదర్శించడం జిల్లాకు గర్వకారణమని హర్షం వ్యక్తం చేశారు.

చారిత్రక సంపదను కాపాడుకుందాం

- రామగిరి ఖిల్లా ట్రెక్కింగ్ పోస్టర్ విడుదల

పెద్దపల్లి,అక్టోబర్13:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) రామగిరి ఖిల్లా చారిత్రక ప్రాధాన్యతను చాటిచెప్పడంతో పాటు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించేందుకు నిర్వహిస్తున్న మన జిల్లా-మన రామగిరి ఖిల్లా ట్రెక్కింగ్‌లో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన ఈ కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అక్టోబర్ 18న ఉదయం 6 గంటలకు బేగంపేట గ్రామం నుంచి ట్రెక్కింగ్ ప్రారంభమవుతుందని తెలిపారు.ఆసక్తి గలవారు పోస్టర్‌లోని క్యూఆర్ కోడ్ ద్వారా పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. ట్రెక్కింగ్ సమయంలో అటవీ సంపదకు ఎలాంటి నష్టం కలిగించకుండా పర్యావరణాన్ని కాపాడాలని నిర్వాహకులు కోరారు.ఈ కార్యక్రమంలో అఖిల్ రెడ్డి, లెంకల మహిపాల్ రెడ్డి,పెద్దపల్లి యువశక్తి ప్రతినిధి అనిల్ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా మాజీ స్పీకర్ మధుసూదనాచారి జన్మదిన వేడుకలు



పెద్దపల్లి,అక్టోబర్13:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) తెలంగాణ తొలి శాసనసభ స్పీకర్,శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలంగాణ ఉద్యమకారుడు పోసాని శ్రీనివాస్ యాదవ్ ఆకాంక్షించారు.సిరికొండ మధుసూదనాచారి జన్మదిన వేడుకలను మంగళవారం పెద్దపల్లిలోని స్ఫూర్తి దివ్యాంగుల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి,పండ్లు పంపిణీ చేశారు.అనంతరం పోసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ మధుసూదనాచారి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలు,సుఖసంతోషాలతో జీవించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారుఈ కార్యక్రమంలో నాయకులు ఎండీ జహంగీర్,శ్రీనివాస్, అన్వేష్, షరీఫ్, మంచు రామస్వామి,నర్సయ్య, రిషి,జబీర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రతిభకు వేదికగా ప్రథమ్ వేడుకలు



పెద్దపల్లి,అక్టోబర్ 13 (ప్రజాకాలం ప్రతినిధి): మండలంలోని తుర్కలమద్దికుంట గ్రామ ఎంపీపీఎస్ ప్రాథమిక పాఠశాలలో దసరా సెలవులను పురస్కరించుకుని ప్రథమ్ స్వచ్ఛంద సంస్థ సభ్యురాలు ఈదునూరి పద్మ ఆధ్వర్యంలో చిన్నారులకు బాలల సంబరాలు,తల్లులకు బతుకమ్మ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా 1 నుంచి 8వ తరగతి విద్యార్థులకు ఆర్ట్ అండ్ క్రాఫ్ట్,వివిధ క్రీడా పోటీలు ఏర్పాటు చేయగా,చిన్నారులు ఆటపాటలతో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటారు.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ గోగు రాజయ్య,ఉపసర్పంచ్ తిరుపతి,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మంజులత ముఖ్య అతిథులుగా హాజరై పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ సెలవుల్లో విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను, క్రీడాస్ఫూర్తిని వెలికితీసేలా పోటీలు నిర్వహించడంతో పాటు, తల్లులను భాగస్వాములను చేస్తూ సాంస్కృతిక బతుకమ్మ సంబరాలు జరపడం ఎంతో అభినందనీయమని ప్రథమ్ సంస్థ సేవలను కొనియాడారు.భవిష్యత్తులోనూ గ్రామంలో ఇలాంటి విద్యా,సామాజిక కార్యక్రమాలు చేపడితే తమ పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు.12 మంది వాలంటీర్ల సమన్వయంతో విజయవంతంగా ముగిసిన ఈ వేడుకలపై గ్రామస్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

అక్రమ ఇసుక రవాణాపై పోలీసుల పంజా.. టిప్పర్ స్వాధీనం!

గద్వాల ప్రతినిధి, అక్టోబర్ 13 (ప్రజా కలం): అక్రమ ఇసుక రవాణాపై కేటీ దొడ్డి పోలీసులు చర్యలు చేపట్టారు. ఎలాంటి అధికారిక అనుమతులు లేకుండా కర్నూలు నుంచి కేటీ దొడ్డి గ్రామానికి ఇసుకను తరలిస్తున్న టిప్పర్‌ను సోమవారం పోలీసులు పట్టుకుని స్వాధీనం చేసుకున్నారు.



ఈ ఘటనకు సంబంధించి టిప్పర్ డ్రైవర్, యజమాని జె. ప్రవీణ్ కుమార్‌పై కేసు నమోదు చేసినట్లు కేటీ దొడ్డి ఎస్ఐ పి. శ్రీనివాసులు తెలిపారు.

కపాస్ కిసాన్ పథకం కింద పత్తి రైతులకు శిక్షణ

చీడపీడలు, తెగుళ్ల నివారణపై రైతులకు శాస్త్రవేత్తల అవగాహన



పాలేరు అక్టోబర్ 13(ప్రజా కలం న్యూస్)

కూసుమంచి మండల పరిధిలోని మునిగేపల్లి, కిష్టాపురం గ్రామాల్లో కపాస్ కిసాన్ పథకం కింద పత్తి రైతులకు చీడపీడలు, తెగుళ్ల నివారణపై శిక్షణ కార్యక్రమాలను నిర్వహించారు. కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) వైరాకు చెందిన శాస్త్రవేత్తలు డాక్టర్ పావని, డాక్టర్ ఫణిశ్రీ పాల్గొని పత్తి పంటలో సమగ్ర సస్యరక్షణ చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ పత్తి పంటలో ఆశించే ప్రధాన చీడపీడలు, తెగుళ్లను ప్రారంభ దశలోనే గుర్తించి, శాస్త్రీయ పద్ధతుల్లో నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా పంటను ఆశించే పురుగులను గుర్తించడం, వాటి నివారణకు అనుసరించాల్సిన సమగ్ర సస్యరక్షణ పద్ధతులు, పురుగుమందుల వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ప్రస్తుతం పత్తి పంటలో గులాబీ రంగు పురుగు ఆశించే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని తెలిపారు. వ్యవసాయ శాఖ, శాస్త్రవేత్తలు సిఫారసు చేసిన పురుగుమందులను మాత్రమే అవసరానికి అనుగుణంగా వినియోగించాలని సూచించారు. పురుగుమందుల వాడకంలో తగిన భద్రతా జాగ్రత్తలు పాటించాలని పేర్కొన్నారు. అనంతరం శాస్త్రవేత్తలు పత్తి పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, పంట ఎదుగుదలకు ఉపయోగపడే మొక్కల పెరుగుదల నియంత్రకాలను సబ్సిడీపై రైతులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు డాక్టర్ పావని, డాక్టర్ ఫణిశ్రీ, కిష్టాపురం గ్రామ సర్పంచ్ సైదులు, మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి, ఏఈఓలు రవీందర్, జానీ బాబా, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మామునూర్ 4వ బెటాలియన్ లో ముగిసిన 7 రోజుల 'యువ ఆపదమిత్ర' శిక్షణా శిబిరం

- 373 మంది ఎన్‌సీసీ క్యాడెట్లకు విపత్తు నిర్వహణపై ప్రత్యేక శిక్షణ

- ముఖ్య అతిథిగా హాజరైన కమాండెంట్ ఎన్.వి.ఎస్. శ్రీనివాసరావు



హనుమకొండ అక్టోబర్ 7 ప్రజా కలం ప్రతినిధి విపత్తులు సంభవించినప్పుడు సమాజంలోని తోటి వారిని కాపాడటం కోసం ధైర్యంగా ముందుకు వచ్చే వారే నిజమైన ఆపదమిత్రులని,ప్రజల ప్రాణాలను రక్షించడమే ఈ పథకం యొక్క ముఖ్య లక్ష్యమని కమాండెంట్ ఎన్.వి.ఎన్. శ్రీనివాసరావు తెలిపారు. 'యువ ఆపదమిత్ర' స్కీమ్‌లో భాగంగా 3వ బ్యాచ్ వరంగల్‌కు చెందిన మొత్తం 373 మంది ఎన్‌సీసీ క్యాడెట్లకు వివిధ రకాల విపత్తుల నిర్వహణపై అందించిన 7 రోజులపాటు నిష్ణాతులైన ఎస్డిఆర్ఎఫ్ శిక్షకులచే ప్రత్యేక శిక్షణ ఇచ్చి ఈ రోజు విజయవంతంగా ముగిసింది.ఈ శిక్షణలో క్యాడెట్లకు కేవలం థియరీ క్లాసులకే పరిమితం కాకుండా,అత్యవసర సమయాల్లో ప్రాణాలు నిలిపే అంశాలపై పూర్తిస్థాయి ప్రయోగాత్మక శిక్షణ ఇచ్చారు.ఫస్ట్ ఎయిడ్ ఉ సి.పి.ఆర్, బేసిక్ లైఫ్ సపోర్ట్,సి.పి.ఆర్ మరియు రక్తస్రావ నివారణ (కంట్రోల్ బ్లీడింగ్) పద్ధతులు..ఎముకలు, కండరాల గాయాలైనప్పుడు (మస్క్యూలోస్కెలెటల్ ఇంజరీస్) తీసుకోవాల్సిన తక్షణ జాగ్రత్తలు.

అగ్ని ప్రమాదాల నివారణ:ఫైర్ డిపార్ట్‌మెంట్‌తో కలిసి అగ్ని ప్రమాదాల సమయంలో స్పందించే విధానం..రోప్ రెస్క్యూ భవనాలలో చిక్కుకున్న వ్యక్తులను తాళ్ల (రోప్స్) సహాయంతో సురక్షితంగా బయటకు తీసుకువచ్చే రెస్క్యూ పద్ధతులు.ఈ 7 రోజుల శిక్షణ ద్వారా ఎన్‌సీసీ క్యాడెట్లు భవిష్యత్తులో ఎలాంటి విపత్తునైనా ధైర్యంగా ఎదుర్కొని, సమాజానికి అండగా నిలబడగలరని అధికారులు ధీమా వ్యక్తం చేశారు. శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న క్యాడెట్లను కమాండెంట్ ఎన్.వి.ఎస్.శ్రీనివాసరావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమం లో ఎస్డిఆర్ఎఫ్ ఆర్ఐ రవి,ఆర్ఎస్ఐ శ్రీను,ఎన్సిసి అధికారులు పాల్గొన్నారు.

భార్య పుట్టింటికి వెళ్లడంతో మనస్తాపం!

- శివరాంపురంలో యువకుడు మృతి.. పోలీసులకు తల్లి ఫిర్యాదు.

అక్టోబర్ 13ప్రజాకలం ప్రతినిది: (వరంగల్ /రాయపర్తి)

భార్యాభర్తల మధ్య కొంతకాలంగా కొనసాగుతున్న మనస్పర్థలు ఓ యువకుడి మృతికి దారితీశాయి. వరంగల్ జిల్లా రాయపర్తి మండలం శివరాంపురం గ్రామానికి చెందిన కుక్కల ప్రశాంత్ (25) మంగళవారం తెల్లవారుజామున మృతి చెందాడు. భార్య పుట్టింటికి వెళ్లి తిరిగి రాకపోవడంతో గత కొంతకాలంగా ప్రశాంత్ మనస్తాపానికి గురవుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. పోలీసులకు అందిన ఫిర్యాదు వివరాల ప్రకారం.. ప్రశాంత్‌కు సుమారు నాలుగేళ్ల క్రితం కాట్రపల్లి గ్రామానికి చెందిన రాధికతో వివాహమైంది. వీరికి మూడేళ్ల కుమారుడు ఉండగా, రాధిక ప్రస్తుతం ఐదు నెలల గర్భవతి. గత మూడు నెలలుగా చిన్నచిన్న విషయాలపై దంపతుల మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో రాధిక తన పుట్టింటికి వెళ్లిపోయింది. ఆమెను తిరిగి ఇంటికి తీసుకువచ్చేందుకు పలుమార్లు ప్రయత్నించి నప్పటికీ ఫలితం లేకపోవడంతో ప్రశాంత్ మానసికంగా కుంగిపోయినట్లు తల్లి కుక్కల కాంత తన ఫిర్యాదులో పేర్కొన్నారు.సోమవారం రాత్రి విధులు ముగించుకుని ఇంటికి వచ్చిన కాంత నిద్రపోయారు. మంగళవారం తెల్లవారుజామున భర్తతో కలిసి కుమారుడి గదికి వెళ్లి చూడగా, తలుపు తెరిచి పరిశీలించిన సమయంలో ప్రశాంత్ మృతి చెంది కనిపించినట్లు తెలిపారు. తన కుమారుడి మృతిపై ఎలాంటి అనుమానాలు లేవని పేర్కొంటూ, మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి అంత్యక్రియల నిమిత్తం అప్పగించాలని పోలీసులను కోరారు.



ఎండిపోయిన పత్తి పంటలను పరిశీలించిన సీపీఎం నాయకులు

- ఎకరాకు రూ.25 వేల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్



నాగర్ కర్నూల్ అక్టోబర్ 13 ప్రజా కలం (ప్రతినిధి): వర్షాభావ పరిస్థితుల కారణంగా పత్తి పంటలు ఎండిపోయి తీవ్రంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని, అమ్రాబాద్ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. మండలంలోని కల్మలోనిపల్లి గ్రామంలో ఎండిపోయిన పత్తి పంటలను సీపీఎం నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీఎం అమ్రాబాద్ మండల కార్యదర్శి ఎస్. మల్లేష్, సీఐటీయూ జిల్లా నాయకులు జి. పర్వతాలు మాట్లాడుతూఎల్‌నినో ప్రభావంతో వర్షాలు సరిగా కురవకపోవడంతో పత్తి పంటలు ఎండిపోయి రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పంట సాగు కోసం పెట్టిన పెట్టుబడులు కూడా తిరిగి వచ్చే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సాధారణంగా అనుకూల వర్షాలు కురిసినప్పుడు ఎకరాకు సుమారు 10 క్వింటాళ్ల పత్తి దిగుబడి వస్తుందని, ప్రస్తుతం వర్షాభావ పరిస్థితుల వల్ల రెండు నుంచి మూడు క్వింటాళ్ల దిగుబడి మాత్రమే వస్తోందని పేర్కొన్నారు. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి అమ్రాబాద్ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని, నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.25 వేల చొప్పున నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. రైతులకు న్యాయం చేయకపోతే అమ్రాబాద్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఎన్. పర్వతాలు, ఎన్. చెన్నకిష్టయ్య, పి. బాలకృష్ణయ్య, సీహెచ్. బాలయ్య, ఏ. మధు, ఎం. పృథ్వీరాజ్, దాసరి బాలస్వామి, ఎన్. శంకరయ్య, కే. జనార్ధన్, కే. కాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పోరాట యోధుడు కామ్రేడ్ గుండా మల్లేష్ ఆశయాలను కొనసాగిస్తాం

- డీహెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా వర్ధంతి నివాళులు



నాగర్‌కర్నూల్, అక్టోబర్ 13(ప్రజాకలం) : కార్మికులు, కర్షకులు, పేద ప్రజల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన కమ్యూనిస్టు నాయకుడు, మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ గుండా మల్లేష్ ఆశయాలను కొనసాగిస్తూ దళితుల హక్కుల సాధనకు, కుల వివక్ష నిర్మూలనకు, సామాజిక సమానత్వ స్థాపనకు నిరంతరం పోరాటాలు నిర్వహిస్తామని దళిత హక్కుల పోరాట సమితి (డీహెచ్‌పీఎస్) నాయకులు పేర్కొన్నారు. కామ్రేడ్ గుండా మల్లేష్ వర్ధంతి సందర్భంగా నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని లక్ష్మణాచారి భవన్‌లో మంగళవారం డీహెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. డీహెచ్‌పీఎస్ రాష్ట్ర సమితి సభ్యుడు వంకేశ్వరం శ్రీనివాసులు అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గుండా మల్లేష్ బెల్లంపల్లి నియోజకవర్గం నుంచి నాలుగుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై ప్రజాసేవలో తనదైన ముద్ర వేశారని కొనియాడారు. శాసనసభలో ప్రజా సమస్యలను బలంగా ప్రస్తావిస్తూ, అణగారిన వర్గాల హక్కుల కోసం తన గళాన్ని వినిపించారని గుర్తుచేశారు. కార్మికులు, రైతులు, పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఆయన చేసిన పోరాటాలు చిరస్మరణీయమని అన్నారు. దళితుల ఆత్మగౌరవం, సామాజిక న్యాయం, సమానత్వం కోసం విశేషంగా కృషి చేసిన గుండా మల్లేష్, దళిత హక్కుల పోరాట సమితి (డీహెచ్‌పీఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడిగా దళిత ఉద్యమానికి ఎనలేని సేవలందించారని పేర్కొన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలు, కమ్యూనిస్టు భావజాల స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను బలోపేతం చేసేందుకు ఆయన నిరంతరం కృషి చేశారని తెలిపారు. అయన ప్రజా పోరాట జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని, వారి ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. దళితుల హక్కుల పరిరక్షణ, కుల వివక్ష నిర్మూలన, సామాజిక న్యాయం, సమానత్వ సాధన కోసం ఉద్యమాలను మరింత బలోపేతం చేయడమే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యుడు, డీహెచ్‌పీఎస్ జిల్లా కోశాధికారి కొత్త రామస్వామి, డీహెచ్‌పీఎస్ నాయకులు కల్యాణి విష్ణు, ఈర్ల భూపేష్, కొట్రా శేఖర్, బాల పిరు, మల్లయ్య తదితరులు పాల్గొని కామ్రేడ్ గుండా మల్లేష్‌కు జోహార్లు అర్పించారు.

దసరా సెలవుల్లో ఇళ్లకు తాళాలు

- దొంగతనాలపై అప్రమత్తంగా ఉండాలి

- ముందస్తు జాగ్రత్తలు తప్పనిసరి

- అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వండి - చందుర్తి సీఐ రవీందర్

రుద్రంగి అక్టోబర్ 13, (ప్రజాకలం ప్రతినిధి)



దసరా సెలవుల్లో ఇళ్లకు తాళాలు దొంగతనాలపై అప్రమత్తంగా ఉండాలని చందుర్తి సిఐ రవీందర్ తెలిపారు. మంగళవారం రుద్రంగి మండలంలోని పోలీస్ స్టేషన్లో స్థానిక ఎస్సై మోతిరామ్ నాయక్ తో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సి.ఐ రవీందర్ మాట్లాడుతూ.. దసరా పండుగ సెలవులను పురస్కరించుకుని సొంతూళ్లకు, బంధువుల ఇళ్లకు, విహారయాత్రలకు వెళ్లే ప్రజలు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సూచించారు. ఇళ్లను ఖాళీగా ఉంచి వెళ్లే సమయంలో విలువైన బంగారు, వెండి ఆభరణాలు, నగదును బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవాలని తెలిపారు. ఇళ్లకు సీసీ కెమెరాలు, సెక్యూరిటీ అలారాలు ఏర్పాటు చేసుకోవాలని, ద్విచక్ర వాహనాలకు అదనపు తాళాలు వేయాలని సూచించారు. ప్రయాణ వివరాలను సోషల్ మీడియాలో వెల్లడించవద్దన్నారు. ఇంటికి తాళం వేసి ఊరికి వెళ్లే వారు స్థానిక పోలీసులకు సమాచారం ఇస్తే నిఘా ఏర్పాటు చేస్తామని తెలిపారు. గ్రామాలు, పట్టణాలు, కాలనీల్లో అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు లేదా డయల్ 112 కు సమాచారం ఇవ్వాలని కోరారు. దసరా సందర్భంగా పోలీసులు విస్తృతంగా పెట్రోలింగ్ నిర్వహిస్తారని సీఐ రవీందర్ వెల్లడించారు.

మాజీ ఎంపీపీ పిఎస్ఆర్ పుట్టినరోజు వేడుకలు

- భవాని స్వాములకు అన్నదాన బిక్ష కార్యక్రమం



ఎండపల్లి, అక్టోబర్ 13 : (ప్రజా కలం ప్రతినిధి) మండలంలోని రాజారాంపల్లి గ్రామం లో అమ్మవారి ఉత్సవ సమితి వారు నిర్వహించి నటువంటి అమ్మవారి పూజ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గెల్లు చంద్రశేఖర్ యాదవ్ అభిమాన నాయకులు వెల్గటూర్ మాజీ ఎంపీపీ పొనుగోటి శ్రీనివాస్ రావు పుట్టినరోజు సందర్భంగా అమ్మవారి ఉత్సవ సమితి ఆధ్వర్యం లో పోనుగోటి శ్రీనివాస్ రావు పేరు మీద అర్చన పూజ కార్యక్రమం నిర్వ హించడం జరిగింది. ఎంతో మంది పేద ప్రజల జీవితా ల్లో వెలుగులు నింపిన తమ అభిమాన నాయకుడు నిండు నూరేళ్లు సుఖ సంతోషాల తో జీవించాలని ఇలాంటి పుట్టినరోజు వేడు కలను ఇంకెన్నో జరుపు కోవాలని అమ్మవారిని కోరుకుంటున్నట్లు ఎండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గెల్లు చంద్రశేఖర్ యాదవ్ తెలిపారు. పి ఎస్ ఆర్ పుట్టినరోజు సంద ర్భంగా అమ్మవారి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో భవాని స్వాములకు అన్నదాన భిక్ష కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఆలయ సమితి నిర్వాహకులు, అమ్మవారి భక్తులు, పోనుగోటి శ్రీనివాసరావు అభిమానులు పాల్గొన్నారు.

రాందాన్ తండాలో ఘనంగా గృహప్రవేశ వేడుక

మహేందర్-శ్రీలత దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన అడప రాజు



అక్టోబర్ 13 ప్రజాకలం ప్రతినిది: (వరంగల్ /వర్ధన్నపేట) వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం రాందాన్ తండాలో గుగులోతు మహేందర్-శ్రీలత దంపతుల నూతన గృహప్రవేశ వేడుక ఘనంగా నిర్వహించారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, ఆత్మీయుల సమక్షంలో జరిగిన ఈ వేడుకకు వర్ధన్నపేట బీజేపీ మండల అధ్యక్షుడు అడప రాజు ముఖ్య అతిథిగా హాజరై దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అడప రాజు మాట్లాడుతూ..సొంతింటి కల సాకారం కావడం ప్రతి కుటుంబానికి ఎంతో ఆనందాన్ని కలిగించే విషయమన్నారు. నూతన గృహంలో మహేందర్-శ్రీలత దంపతులు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యుల మధ్య ప్రేమానురాగాలు, పరస్పర సహకారం, ఆత్మీయతలు వెల్లివిరిసినప్పుడే ఇల్లు ఆనందాల నిలయంగా మారుతుందని పేర్కొన్నారు. దంపతుల కుటుంబం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.గృహప్రవేశ వేడుకతో రాందాన్ తండాలో సందడి నెలకొంది. బంధుమిత్రులు, ఆత్మీయులు నూతన గృహ యజమానులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

కలెక్టరేట్ లో ఘనంగా అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వేడుకలు

నిర్మల్ అక్టోబర్ 13 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి) జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న 189 మంది వయోవృద్ధుల స్వయం సహాయక సంఘాల సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి విజయలక్ష్మి ఈ సందర్భంగా మాట్లాడుతూ, వయోవృద్ధులు స్వయం సహాయక సంఘాలలో చేరడం వల్ల చేకూరే ఆర్థిక, సామాజిక ప్రయోజనాలపై ఈ సందర్భంగా వారికి సమగ్రమైన అవగాహన కల్పించారు.వయోవృద్ధులలో పొదుపు అలవాటును పెంపొందించడం, ఆర్థిక స్వావలంబన సాధించడం, సంఘాల ద్వారా పరస్పర సహకార ప్రాముఖ్యతను వివరించారు. వారి జీవనోపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవడం, ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా లభించే రకరకాల ప్రయోజనాలను ఏ విధంగా వినియోగించుకోవాలో తెలియజేశారు. వయోవృద్ధుల తో బతుకమ్మలను స్వయంగా తయారు చేయించి, వారితో బతుకమ్మ ఆటపాటలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులు, సిబ్బంది, వయోవృద్ధులు, తదితరులు పాల్గొన్నారు.



వర్షం కోసం రైతుల ఎదురుచూపులు



ఎండుతున్న పంటలు.. అప్పుల ఊబిలో అన్నదాతలు
ఎకరాకు రూ.25 వేల వరకు పెట్టుబడి.. దిగుబడిపై నీలినీడలు
పత్తి రైతులను వెంటాడుతున్న వర్షాభావం
ముథోల్ నియోజకవర్గంలో ఆందోళనకర పరిస్థితులు

తానూర్, అక్టోబర్ 13 (ప్రజా కలం): ఆరుగాలం శ్రమించి పంటలు పండిస్తేనే కుటుంబం గడిచే పరిస్థితి.. సాగు కోసం చేసిన అప్పులు తీర్చాలంటే ఆశించిన దిగుబడి రావాల్సిందే.. కానీ వరుణుడు ముఖం చాటేయడంతో పచ్చగా కళకళలాడాల్సిన పత్తి చేలు ఎండిపోతున్నాయి. పంటపై ఎన్నో ఆశలు పెట్టుకున్న రైతులకు నిరాశే ఎదురవుతోంది. ఎకరానికి రూ.20 వేల నుంచి రూ.25 వేల వరకు పెట్టుబడి పెట్టిన పత్తి రైతులు వర్షాభావ పరిస్థితులతో ఆందోళన చెందుతున్నారు. సాధారణంగా ఎకరానికి 10 నుంచి 12 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుందని ఆశించే రైతులు.. ప్రస్తుతం పంటల పరిస్థితిని చూసి దిగుబడి తగ్గుతుందేమోనని భయపడుతున్నారు. పెట్టిన పెట్టుబడి చేతికొస్తుందో లేదో తెలియని పరిస్థితుల్లో అప్పులు ఎలా తీర్చాలన్న ఆవేదన వారిని వెంటాడుతోంది.

పెట్టుబడులు భారీగా దిగుబడిపై నమ్మకం కరువు

ముథోల్ నియోజకవర్గ పరిధిలోని ముథోల్, తానూర్, భైంసా, కుంటాల, లోకేశ్వరం, బాసర, కుబీర్ తదితర మండలాల్లో రైతులు పత్తి పంటను సాగు చేస్తున్నారు. వర్షాలు సకాలంలో కురవకపోవడం, వర్షాల మధ్య విరామం పెరగడం వంటి పరిస్థితులు పంట ఎదుగుదలపై ప్రభావం చూపుతున్నాయి. ముఖ్యంగా వర్షాధారంగా సాగు చేసే రైతులు పొలాల్లో తేమ తగ్గిపోవడంతో పంటలను కాపాడుకునేందుకు నానా తంటాలు పడుతున్నారు. పత్తి సాగుకు విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, దుక్కి దున్నడం, కలుపు తీయించడం, కూలీల ఖర్చులు కలిపి ఎకరానికి సుమారు రూ.20 వేల నుంచి రూ.25 వేల వరకు ఖర్చవుతోంది. ఇంతటి పెట్టుబడి పెట్టిన తర్వాత పంట ఆశించిన స్థాయిలో పండితేనే రైతులకు గిట్టుబాటు అవుతుంది. సాధారణంగా అనుకూల పరిస్థితుల్లో ఎకరానికి 10 నుంచి 12 క్వింటాళ్ల వరకు పత్తి దిగుబడి వస్తుందని రైతులు ఆశిస్తారు. అయితే ప్రస్తుత వర్షాభావ పరిస్థితులతో పంటలు ఎండిపోతుండటంతో ఆ స్థాయిలో దిగుబడి వస్తుందా లేదా అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

కోలూర్ రైతు పరిస్థితి ఎందరో అన్నదాతల ఆవేదనకు ప్రతిరూపం...

తానూర్ మండలం కోలూర్ గ్రామానికి చెందిన రైతు షేక్ హబీబ్ తనకున్న రెండు ఎకరాల్లో పత్తి సాగు చేశారు. అధిక దిగుబడి సాధించాలనే ఆశతో అప్పులు చేసి పంట సాగుకు అవసరమైన పెట్టుబడులు పెట్టారు. తొలుత ఆశాజనకంగా కనిపించిన పంట ప్రస్తుతం వర్షాభావ పరిస్థితులతో ఎండిపోతుండటంతో ఆయన ఆందోళన చెందుతున్నారు. పంట చేతికొస్తే అప్పులు తీర్చవచ్చని భావించిన ఆయనకు పంట పరిస్థితి నిరాశ కలిగిస్తోంది. రెండు ఎకరాలకు కలిపి సాధారణ సాగు ఖర్చుల ప్రకారం సుమారు రూ.40 వేల నుంచి రూ.50 వేల వరకు పెట్టుబడి అవసరమవుతుంది. వర్షాభావంతో దిగుబడి తగ్గితే ఈ పెట్టుబడిని తిరిగి రాబట్టుకోవడం కూడా కష్టంగా మారే ప్రమాదం ఉంది. కోలూర్ రైతు ఎదుర్కొంటున్న పరిస్థితి వర్షాలపై ఆధారపడి పత్తి సాగు చేస్తున్న రైతుల ఆందోళనకు ఉదాహరణగా నిలుస్తోంది. అయితే నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో పంట నష్టం ఒకే విధంగా ఉందని చెప్పలేని పరిస్థితి ఉండటంతో క్షేత్రస్థాయి పరిశీలన అవసరమవుతోంది.

అప్పులు తీర్చేదెలా వచ్చే పంటకు పెట్టుబడి ఎలా...

పత్తి సాగు ప్రారంభం నుంచే రైతులకు ఖర్చులు తప్పడం లేదు. విత్తనాలు, ఎరువులు, పురుగుమందులతో పాటు వ్యవసాయ పనులకు డబ్బులు వెచ్చించాల్సి వస్తోంది. కొందరు రైతులు బ్యాంకుల నుంచి రుణాలు తీసుకుంటుండగా, మరికొందరు ప్రైవేటు వ్యక్తుల వద్ద అప్పులు చేస్తున్నారు. పంట దిగుబడి తగ్గితే పెట్టిన పెట్టుబడులు కూడా తిరిగి వచ్చే పరిస్థితి ఉండదని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఒక ఎకరానికి రూ.20 వేల నుంచి రూ.25 వేల వరకు పెట్టుబడి పెట్టిన రైతుకు ఆశించిన దిగుబడి రాకపోతే ఆర్థికంగా నష్టపోయే ప్రమాదం ఉంది. ఇప్పటికే చేసిన అప్పులకు వడ్డీలు చెల్లించడంతో పాటు కుటుంబ ఖర్చులు, పిల్లల చదువులు, ఇతర అవసరాలను కూడా రైతులు నెరవేర్చాల్సి ఉంటుంది. పంట నష్టంతో ఆదాయం తగ్గితే వచ్చే రబీ సాగుకు పెట్టుబడులు సమకూర్చుకోవడం సైతం కష్టమవుతుంది. దీంతో రైతుల ఆర్థిక పరిస్థితి మరింత భారంగా మారే అవకాశం ఉంది.

క్షేత్రస్థాయిలో పంట నష్టాన్ని అంచనా వేయాలి....

వర్షాభావంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులను వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాల వారీగా గుర్తించి పంటల పరిస్థితిని పరిశీలించాలని రైతులు కోరుతున్నారు. ఎండిపోయిన పత్తి పంటల విస్తీర్ణం, దెబ్బతిన్న పంటల వివరాలు, పెట్టుబడుల భారం, దిగుబడులపై ప్రభావాన్ని సమగ్రంగా అంచనా వేయాల్సిన అవసరం ఉంది. అర్హులైన రైతులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం పంట నష్టపరిహారం, పంటల బీమా తదితర ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ముథోల్ నియోజకవర్గంలో పత్తి సాగు చేస్తున్న రైతుల పరిస్థితిపై అధికారులు క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన చేపడితే వర్షాభావ ప్రభావం ఎంతవరకు ఉందో స్పష్టమవుతుంది. వర్షాలు కురిసి పంటలు కోలుకుంటాయన్న ఆశతో రైతులు ఎదురుచూస్తున్నప్పటికీ, పరిస్థితులు అనుకూలించకపోతే పెట్టుబడులు నష్టపోయి అప్పుల భారం పెరిగే ప్రమాదం ఉంది. రైతుల కష్టాలు ఒక్క రైతుకే పరిమితం కాకుండా నియోజకవర్గవ్యాప్తంగా ఏ స్థాయిలో ఉన్నాయో గుర్తించి, వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

భూముల రీ సర్వేలో తప్పులకు తావివ్వొద్దు

రైతులకు ఇబ్బందులు లేకుండా పారదర్శకంగా సర్వే చేపట్టాలి - కలెక్టర్ భవేశ్ మిశ్రా



తానూర్, అక్టోబర్ 13 (ప్రజా కలం): భూముల రీ సర్వేలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించకుండా ప్రతి సర్వే నంబర్‌ను క్షుణ్ణంగా పరిశీలిస్తూ కచ్చితమైన కొలతలు నమోదు చేయాలని నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా రెవెన్యూ అధికారులను ఆదేశించారు. భూ వివాదాలకు ఆస్కారం లేకుండా రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని రీ సర్వే ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని స్పష్టం చేశారు. మంగళవారం తానూర్ మండలంలో పర్యటించిన కలెక్టర్ క్షేత్రస్థాయిలో జరుగుతున్న భూముల రీ సర్వే పనుల పురోగతిని పరిశీలించారు. సర్వే ప్రక్రియలో అనుసరిస్తున్న విధానాలను తెలుసుకొని పనుల తీరును సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రతి సర్వే నంబర్‌ను జాగ్రత్తగా తనిఖీ చేయాలని, భూముల హద్దులు, కొలతల నమోదులో ఎలాంటి పొరపాట్లు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. భూముల రీ సర్వే విషయంలో చిన్నపాటి పొరపాటు జరిగినా రైతులు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంటుందని, అందువల్ల అధికారులు పూర్తి బాధ్యతతో విధులు నిర్వర్తించాలని కలెక్టర్ సూచించారు. సర్వే ప్రక్రియపై రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడటంతో పాటు, పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ, నిర్దేశిత ప్రమాణాల ప్రకారం రీ సర్వే చేపట్టాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మహేందర్ నాథ్, తానూర్ సర్పంచ్ సుగంధ- మాధవరావు పటేల్, మండల సర్వేయర్లు, రెవెన్యూ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

బాసర ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలి

నిర్మల్ అక్టోబర్ 13 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి)

బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి నూతన ఆలయ నిర్మాణ పనులను వేగవంతం చేసి, ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. రానున్న గోదావరి పుష్కరాల ఏర్పాట్లలో భాగంగా చేపడుతున్న పనులను నాణ్యతా ప్రమాణాలతో గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. మంగళవారం బాసరలో పర్యటించిన కలెక్టర్, ముందుగా శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి నూతన ఆలయ నిర్మాణ పనులను పరిశీలించి, పనుల పురోగతిపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. గతంలో చేపట్టిన నిర్మాణాలకు సంబంధించిన వ్యర్థాలను జాగ్రత్తగా తొలగించాలని సూచించారు. ఆలయ నిర్మాణ పనులన్నీ నిర్దేశిత గడువులోగా పూర్తయ్యేలా సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు. సంబంధిత శాఖల అధికారులు నిరంతరం పనులను పర్యవేక్షిస్తూ, నాణ్యతలో ఎలాంటి రాజీ లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

అనంతరం రానున్న గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. గోదావరి నది తీరంలోని పుష్కర ఘాట్లను పరిశీలించి, భక్తులు



పుణ్యస్నానాలు ఆచరించేందుకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించాలని సూచించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని, వివిధ శాఖల ఆధ్వర్యంలో జరుగుతున్న పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. పుష్కరాల పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటిస్తూ, పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. ఈ పర్యటనలో ఆర్ అండ్ బీ, నీటిపారుదల శాఖల ఈఈలు సుభాష్, అనిల్, ఉద్యానవన శాఖ అధికారి రమణ, ఆలయ ఈవో అంజనా దేవి, తహసీల్దార్ పవన్ చంద్ర, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నేలకొండపల్లి బౌద్ధ క్షేత్రాన్ని అంతర్జాతీయ స్థాయి బౌద్ధ వారసత్వ, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి

- జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ - పర్యాటక మౌళిక సదుపాయాల అభివృద్ధి, పురావస్తు కట్టడాల పరిరక్షణ, పునరుద్ధరణ పనులకు రూ. 4.26 కోట్లు మంజూరు

- కంబోడియా, థాయ్‌లాండ్, భారత దేశాలకు చెందిన బౌద్ధ భిక్షువులతో అంతర్జాతీయ స్థాయిలో బౌద్ధ క్షేత్ర అభివృద్ధికి మాస్టర్ ప్లాన్‌పై చర్చలు.

పాలేరు అక్టోబర్ 13(ప్రజా కలం న్యూస్

నేలకొండపల్లి మండల కేంద్రంలోని చారిత్రక ప్రాధాన్యత కలిగిన ప్రాచీన బౌద్ధ క్షేత్రాన్ని అంతర్జాతీయ స్థాయి బౌద్ధ వారసత్వ, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడానికి తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు. మంగళవారం నేలకొండపల్లి బౌద్ధ క్షేత్రంలో పర్యాటక మౌళిక సదుపాయాల అభివృద్ధి, పురావస్తు కట్టడాల పరిరక్షణ, పునరుద్ధరణపై బౌద్ధ బిక్షువుల సలహాలు, సూచనలు స్వీకరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,

నేలకొండపల్లి తెలంగాణలోని అత్యంత ప్రాముఖ్యత కలిగిన ప్రాచీన బౌద్ధ పురావస్తు క్షేత్రాలలో ఒకటని తెలిపారు. నేలకొండపల్లి లో గతంలో నిర్వహించిన పురావస్తు తవ్వకాల ద్వారా మహాస్తూపం, బౌద్ధ విహారాలు, సమావేశ మందిరాలు, ఇతర బౌద్ధ నిర్మాణాల అవశేషాలు వెలుగులోకి వచ్చాయన్నారు.

పురావస్తు ఆధారాలు ప్రాచీన కాలంలో నేలకొండపల్లి ప్రముఖ బౌద్ధ ధార్మిక, సాంస్కృతిక కేంద్రంగా విలసిల్లిందని తెలియజేస్తున్నాయని, ఈ చారిత్రక సంపదను శాస్త్రీయ పద్ధతిలో పరిరక్షిస్తూ భావితరాలకు అందించడంతోపాటు, దేశవిదేశాల బౌద్ధ యాత్రికులను ఆకర్షించే విధంగా అభివృద్ధి చేయడం ప్రధాన లక్ష్యమని అన్నారు. కేవలం ఒక భవన నిర్మాణంలా కాకుండా, బౌద్ధ ధర్మానికి గౌరవ సూచకంగా, దానికి అనుగుణంగా ఈ ప్రాజెక్ట్‌ను అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్నట్లు స్పష్టం చేశారు. హౌ అభివృద్ధి పనుల ప్రణాళిక రూపకల్పన కోసం పురావస్తు శాఖ సంచాలకులతో పాటు బౌద్ధ ధర్మ నిపుణులు శివనాగిరెడ్డి, రిటైర్డ్ ఐపీఎస్ ఉపేంద్ర రెడ్డి, బుద్ధవనం స్పెషల్ ఆఫీసర్ లక్ష్మయ్య తదితరులతో కూడిన ఒక నిపుణుల కమిటీ (కోర్ టీమ్)ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బౌద్ధ భిక్షువులు, నిపుణుల సలహాలు, సూచనలను స్వీకరించి వచ్చే ఒకటిన్నర సంవత్సరంలో నేలకొండపల్లిని అత్యున్నత బౌద్ధ క్షేత్రంగా మారుస్తామని తెలిపారు.

జీవనంలో మోహాలు, మాయలు వీడి, గౌతమ బుద్ధుడు చూపిన మధ్యే మార్గం ద్వారానే మానవజాతి శాంతియుతంగా జీవించగలదని, అటువంటి మహోన్నత జ్ఞానాన్ని అందించిన బౌద్ధ ధర్మ ప్రచారానికి ఈ ప్రాజెక్ట్ ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. భారతదేశంలోని ప్రముఖ బౌద్ధ క్షేత్రాల సరసన నేలకొండపల్లిని టాప్-3 లో నిలపడమే లక్ష్యమని అన్నారు.

కార్యక్రమంలో హెరిటేజ్ తెలంగాణ శాఖ డైరెక్టర్ ప్రొఫెసర్ అర్జున్ రావు కుతాడి మాట్లాడుతూ, తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో రూ. 2.50 కోట్ల వ్యయంతో నేలకొండపల్లి బౌద్ధ క్షేత్రంలో పర్యాటకులకు అవసరమైన మౌళిక సదుపాయాల అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. అభివృద్ధిలో భాగంగా పర్యాటకులకు అవసరమైన సౌకర్యాలు, సందర్శకుల మార్గాలు, ప్రాంగణ సుందరీకరణ, సమాచార సూచికలు, ఇతర మౌళిక సదుపాయాలను కల్పించడానికి ప్రాధాన్యత ఇవ్వనున్నారన్నారు. రూ. 1.76 కోట్ల వ్యయంతో ప్రాచీన బౌద్ధ విహారాలు, సమావేశ మందిరం, సంబంధిత పురావస్తు నిర్మాణాల పరిరక్షణ, పునరుద్ధరణ పనులను చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ పనులకు అవసరమైన నిధులను వైటీపీఎస్, తెలంగాణ



జెన్ కో ద్వారా సమకూర్చుకున్నట్లు అన్నారు.

పురావస్తు కట్టడాల అసలు నిర్మాణ స్వరూపం, చారిత్రక ప్రాధాన్యత, నిర్మాణ శైలి దెబ్బతినకుండా శాస్త్రీయ పరిరక్షణ పద్ధతుల్లో పనులను చేపట్టనున్నట్లు హెరిటేజ్ తెలంగాణ శాఖ డైరెక్టర్ తెలిపారు.

కంబోడియా, థాయ్‌లాండ్, భారత దేశానికి చెందిన బౌద్ధ భిక్షువులు నేలకొండపల్లి ప్రాచీన బౌద్ధ క్షేత్రం చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాధాన్యతపై ఆసక్తి వ్యక్తం చేశారు. నేలకొండపల్లి మహాస్తూపం, బౌద్ధ విహారాలు, ఇతర ప్రాచీన నిర్మాణాలను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా అభివృద్ధి చేసి, ప్రపంచ బౌద్ధ యాత్రికులను ఆకర్షించే ప్రముఖ బౌద్ధ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని సూచించారు.

నేలకొండపల్లి బౌద్ధ క్షేత్రాన్ని అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేయడానికి సమగ్ర మాస్టర్ ప్లాన్ రూపొందించే అంశంపై కార్యక్రమంలో ప్రత్యేక చర్చలు జరిగాయి. ఇట్టి చర్చల్లో హెరిటేజ్ తెలంగాణ శాఖ, తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ అధికారులు, పురావస్తు, పర్యాటక రంగ నిపుణులు, కన్సల్టెంట్లతోపాటు ఆంజనేయ రెడ్డి, మాజీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సలహాలు, సూచనలతో మాస్టర్ ప్లాన్ రూపొందించే అంశంపై చర్చించారు. ఈ ప్రణాళికలో మహాస్తూపం పరిరక్షణ, బౌద్ధ విహారాల పునరుద్ధరణ, పర్యాటక మౌళిక సదుపాయాల అభివృద్ధి, సందర్శకుల నిర్వహణ, ప్రాంగణ సుందరీకరణ, బౌద్ధ చరిత్రను వివరించే సమాచార వ్యవస్థ వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని చర్చించారు.

ఈ కార్యక్రమంలో ఆర్టీఐ కమీషనర్ పివి. శ్రీనివాస రావు, హెరిటేజ్ తెలంగాణ డిప్యూటీ డైరెక్టర్లు డా. పి. నాగరాజు, ఎన్. నరసింగ్, సూపరింటెండెంట్ ఎ. రాజు, జిల్లా పర్యాటక శాఖ అధికారి సుమన్ చక్రవర్తి, జిల్లా ఇంటర్మీడియేట్ అధికారి రవి బాబు, నేలకొండపల్లి మండల తహసీల్దార్ రాంప్రసాద్, సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి, హైదరాబాద్ ఫ్లీచ్ ఇండియా ఫౌండేషన్ సీఈఓ డా. ఇ. శివనాగిరెడ్డి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, అంతర్జాతీయ బౌద్ధ భిక్షువులు, పురావస్తు పరిశోధకులు, పర్యాటక రంగ ప్రతినిధులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా నైపుణ్య శిక్షణ ఫైనల్ పరీక్షలు

మహిళలు స్వయం ఉపాధి సాధించేందుకు నైపుణ్య శిక్షణ దోహదం

మహబూబ్‌నగర్ ప్రజా కలం ప్రతినిధి అక్టోబర్ 13: మహబూబ్‌నగర్ ఫస్ట్ శిక్షణ కేంద్రంలో మహబూబ్‌నగర్ ఫస్ట్ ఆధ్వర్యంలో, స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి సహకారంతో నియోజకవర్గంలోని నిరుద్యోగ మహిళలకు అందిస్తున్న వివిధ నైపుణ్య శిక్షణ కోర్సులకు సంబంధించిన ఆరవ బ్యాచ్ తుది పరీక్షలు విజయవంతంగా, ప్రశాంత వాతావరణంలో ముగిశాయి. పరీక్షలను సెట్విన్ అధికారులు, మహబూబ్‌నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్, ఇన్‌ఛార్జ్ నిజలింగప్ప తదితరులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పర్యవేక్షించారు. పరీక్షల నిర్వహణ సజావుగా జరిగేలా అవసరమైన ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ., నిరుద్యోగ మహిళల్లో వృత్తి నైపుణ్యాలను పెంపొందించి, వారికి ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు స్వయం ఉపాధి సాధించేలా ప్రోత్సహించడమే ఈ శిక్షణ కార్యక్రమాల ప్రధాన లక్ష్యమని తెలిపారు. శిక్షణ ద్వారా మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించి తమ కుటుంబాల అభివృద్ధికి తోడ్పడగలరని పేర్కొన్నారు. మహిళల ఆర్థిక సాధికారతకు, ఉపాధి అవకాశాల మెరుగుదలకు ఇటువంటి నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సెట్విన్ పరీక్షల నిర్వాహకులు హాజీ అలీ, సరిత, అజిమత్ ఉన్నీసా, లత తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌నినో ప్రభావం.. ఆయిల్‌పామ్ తోటల్లో నీటి యాజమాన్యంపై ప్రత్యేక దృష్టి

వేసవిని తట్టుకునేలా ముందస్తు సాగునీటి చర్యలు చేపట్టాలి

డ్రిప్ ఇరిగేషన్‌తో నీటి పొదుపు.మొక్కల సంరక్షణకు ప్రాధాన్యం

ఖమ్మం, అక్టోబర్ 13
(ప్రజా కలం న్యూస్)

ఎల్‌నినో ప్రభావంతో ఉష్ణోగ్రతలు పెరిగి, వర్షపాతం లోటు ఏర్పడే పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఆయిల్‌పామ్ తోటల్లో నీటి యాజమాన్య చర్యలు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి ఎం.వి. మధుసూదన్ రైతులకు సూచించారు. అధిక ఉష్ణోగ్రతల కారణంగా మొక్కల పెరుగుదల, దిగుబడిపై ప్రతికూల ప్రభావం పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

డ్రిప్ ద్వారా నీటి పొదుపు

ఆయిల్‌పామ్ తోటల్లో డ్రిప్ ఇరిగేషన్ విధానం ద్వారా మొక్కలకు అవసరమైన నీటిని అందించాలని సూచించారు. డ్రిప్ పైపులు, ఎమిటర్లు సక్రమంగా పనిచేస్తున్నాయో లేదో తరచూ పరిశీలించాలి. నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడితే వెంటనే మరమ్మతులు చేపట్టాలి. మొక్కల వయస్సు, నేల స్వభావం, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా నీటి తడులు ఇవ్వాలని పేర్కొన్నారు.

తేమ సంరక్షణకు చర్యలు

తోటల్లో నేల తేమ త్వరగా ఆవిరి కాకుండా మొక్కల మొదళ్ల చుట్టూ ఎండిన ఆయిల్‌పామ్ ఆకులు, ఇతర సేంద్రియ పదార్థాలతో మల్చింగ్ చేయాలి. కలుపు మొక్కలను నియంత్రించడంతోపాటు వర్షపు నీటిని ఒడిసిపట్టే చర్యలు చేపట్టాలి. నీటి నిల్వ గుంతలు, వ్యవసాయ కుంటల్లో అందుబాటులో ఉన్న నీటిని అవసరాలకు అనుగుణంగా వినియోగించుకోవాలి.

కొత్తగా నాటిన మొక్కలు, తక్కువ వయస్సున్న తోటలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి. డ్రిప్ పరికరాల నిర్వహణ, నీటి లభ్యత, మొక్కల ఆరోగ్య పరిస్థితులను రైతులు ఎప్పటికప్పుడు పరిశీలించుకోవాలి. ఆకులు వాడిపోవడం, మొక్కల పెరుగుదల మందగించడం వంటి లక్షణాలు కనిపిస్తే సమీప ఉద్యాన శాఖ అధికారులను సంప్రదించాలని జిల్లా అధికారి సూచించారు.

మల్చింగ్ చేయడం

మొక్క మొదలు చుట్టూ కత్తిరించిన ఆకులు లేదా సేంద్రీయ జీవపదార్థంతో ఒక పొరగా కప్పడం వల్ల నేలలోని తేమ గణనీయంగా ఆదాఅవుతుంది. ఇది నేల సూక్ష్మ వాతావరణాన్ని చల్లబరుస్తుంది అనుత్పాదక నీటి నష్టాన్ని తగ్గిస్తుంది.

అదనపు పొటాషియం మోతాదు వేయడం: అధిక ఉష్ణోగ్రతల ఒత్తిడి ఉన్న కాలంలో తగినంత నీటిపారుదల లేకుండా అధికంగా ఎరువులు వేయకూడదు. అధిక బాష్ప పీడన లోటు (ఫూణ) మరియు అధిక ఉష్ణోగ్రతల ఒత్తిడిని ఎదుర్కొంటున్న తోటలలో, నీటి ఒత్తిడిని తట్టుకోవడానికి, ప్రతి చెట్టుకు ఇచ్చే సాధారణ నాలుగు విడతల పొటాషియం మోతాదులకు అదనంగా, మే లేదా జూన్ నెలలో 0.5 కిలోల మ్యూరియేట్ ఆఫ్ పొటాష్ను అదనపు మోతాదుగా అందించాలి.

ఎరువుల యాజమాన్యం:

తేమ కొరత ఉన్న పరిస్థితులలో, నేల ద్వారా అందించే ఎరువులు (తక్కువ ద్రావణీయత వేర్ల ద్వారా పోషకాలను గ్రహించడంలో పరిమితుల కారణంగా) వాటి సామర్థ్యాన్ని కోల్పోతాయి. వెందురి పద్ధతి ద్వారా ఫెర్టిగేషన్ చేసేటప్పుడు, వేసవి కాలంలో (మే జూన్) ఎకరానికి నెలకు 5-3-10 కిలోల యూరియా, ణూూ మరియు మీూ వాడాలి. ఆ తర్వాత మిగిలిన నెలల్లో 5-3-5 కిలోల సాధారణ మోతాదును అనుసరించాలి.

వాతావరణ హెచ్చరికలు, నేలలోని తేమ మరియు తెగుళ్ల వ్యాప్తిని క్రమం తప్పకుండా పర్యవేక్షించండి, ఎందుకంటే కరువు వలన ఒత్తిడికి గురైన మొక్కలు, తెగుళ్ళు మరియు వ్యాధులకు ఎక్కువగా గురవుతాయి. ఎల్ నినో ప్రభావంతో ముడిపడి ఉన్న రుతువవనాల లోటు పరిస్థితుల ప్రభావాన్ని తగ్గించడానికి వర్షపు నీటి సేకరణ, వ్యవసాయ చెరువులు మరియు రక్షణాత్మక నీటిపారుదల ప్రణాళికను ప్రోత్సహించండి.

ఆకులను కత్తిరించడం మానుకోవాలి: వేసవిలో ఆకులను తీవ్రంగా కత్తిరించడం మానుకోండి, ఎందుకంటే ఆకుల పరిణామం తగ్గడం వల్ల వేడి ఒత్తిడి పెరగవచ్చు. ప్రతి చెట్టుకు కనీసం 30-35 క్రియాశీల ఆకులను ఉండేలా చూసుకోండి.

తెగుళ్ల యాజమాన్యం:

ఎల్ నినో పరిస్థితుల కారణంగా, విదేశీ తెల్లదోమల సముదాయం మరియు కొమ్ము పురుగు (=ప్తఙఅశీఎవతీశీం) పురుగు వంటి ఇప్పటికే ఉన్న కీటకాల జీవ శాస్త్రం మరియు మనుగడపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉంది. అయితే, రుతుపవనాల ప్రారంభం ఆలస్యం కావడం పెరిగిన కనిష్ట ఉష్ణోగ్రతలు కలిసి, రుగోస్ స్పైరలింగ్ వైట్ ఫ్లై, బొండార్స్ నెస్టింగ్ వైట్ ఫ్లై, పామ్ నెస్టింగ్ వైట్ ఫ్లై వంటి రసం పీల్చే కీటకాల వ్యాప్తిని మరియు తీవ్రతను పెంచుతాయి. రసం పీల్చే కీటకాలు, ఆకులను తినే పురుగులు, అలాగే వాటి సహజ శత్రువుల కాలానుగుణ వ్యాప్తి సరళిలో మార్పులు కూడా జరగవచ్చు.

సిఫార్సులు...కీటక తెగుళ్ళ ఉనికిని నిరంతరం పర్యవేక్షించాలి మరియు ICAR-HOPR సిఫార్సు చేసిన యాజమాన్య పద్ధతులను పాటించాలి. అస్పెర్గిల్లస్ స్పీసీస్ =55 వంటి వాతావరణ మార్పులను తట్టుకోగల జీవ నియంత్రణ కారకాలను ఉపయోగించాలి.

పరాగసంపర్కం చేసే వీవిల్స్ ప్రభావం: అధిక ఉష్ణోగ్రతల వల్ల పరాగ సంపర్కం చేసే వీవిల్ యొక్క జీవశాస్త్రం, మనుగడ, గతిశీలత మరియు విస్తరణ, ప్రతికూలంగా ప్రభావితమయ్యే అవకాశం ఉంది. ఇది అంతిమంగా పరాగసంపర్కం సరిగ్గా జరగకపోవడానికి, తత్ఫలితంగా గెలలు విచ్ఛిన్నం కావడానికి దారితీస్తుంది. వీవిల్ యొక్క జీవశాస్త్రంపై మరియు మగ పుష్పగుచ్ఛాలు వికసించడంపై అధిక ఉష్ణోగ్రతల యొక్క ప్రతికూల ప్రభావాలు ఇప్పటికే నమోదు చేయబడ్డాయి. ఇటువంటి పరిస్థితులలో, కొత్తగా స్థాపించబడిన మరియు ఒంటరి తోటలలో పరాగసంపర్కం చేసే వీవిల్ స్థిరనివాసం కూడా తగ్గే అవకాశం ఉంది.

సిఫార్సులు

పరాగ సంపర్కం చేసే పురుగులు మరియు ఆయిల్ పామ్ మొక్కలు రెండింటిపై వేడి ఒత్తిడిని తగ్గించడానికి, క్షేత్ర స్థాయిలో సాపేక్ష ఆర్ద్రతను (=ు) పెంచడానికి బిందు సేద్య వ్యవస్థలో అవుట్లెట్లను తెరిచి ఉంచాలి.

ఆయిల్ పామ్ తోటలలో వేడి ఒత్తిడిని తగ్గించడానికి, కోకో వంటి అంతర పంటలతో పాటు, సుబాబుల్ మరియు కాజురినా వంటి సరిహద్దు పంటలు/గాలి నిరోధకాలను ప్రోత్సహించాలి.

అధిక ఉష్ణోగ్రత, భారీ వర్షపాతం ఉన్న సమయాల్లో పరాగసంపర్కం చేసే కీటకాలను వదలకుండా ఉండాలి.

వ్యాధులపై ప్రభావం:

ఎల్ నినో పరిస్థితులలో నెలకొని ఉన్న తేమ ఒత్తిడి కారణంగా ఆయిల్ పామ్ తోటలలో గానోడెర్మా ప్రేరిత కాండం కుళ్ళు వ్యాధి అధికంగా సంభవించడానికి అవకాశం ఉంది. ఇటువంటి పరిస్థితులు వ్యాధికారక క్రిమి వ్యాప్తిని కూడా అధికం చేయవచ్చు.

భూ సరిహద్దుల స్పష్టమైన గుర్తింపునకు రీసర్వే దోహదం - అదనపు కలెక్టర్ హరిప్రియ



మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి అక్టోబర్ 13:

హన్వాడ మండలం చీకర్లపల్లి గ్రామంలో కొనసాగుతున్న భూముల రీసర్వే పనులను రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, శిక్షణ అసిస్టెంట్ కలెక్టర్ సాయి శివానితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ అశోక్, హన్వాడ తహశీల్దార్ పాల్గొన్నారు.రీసర్వే పనుల పురోగతిని పరిశీలించిన అదనపు కలెక్టర్ గ్రామస్థులతో మాట్లాడారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఎంపిక చేసిన గ్రామాల్లో రీసర్వే కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వివరించారు. భూముల కొలతలను కచ్చితంగా చేపట్టి, సరిహద్దులను స్పష్టంగా గుర్తించేందుకు ఆధునిక రోవర్ సాంకేతికతను వినియోగిస్తున్నట్లు పేర్కొన్నారు. రీసర్వే పూర్తయిన అనంతరం సంబంధిత భూ యజమానులకు ల్యాండ్ పార్సెల్ మ్యాప్స్ (ఎల్పీఎంలు) అందజేస్తామని తెలిపారు. వీటి ద్వారా భూముల సరిహద్దులపై స్పష్టత ఏర్పడటంతో పాటు భవిష్యత్తులో భూ సరిహద్దులు, రెవెన్యూ రికార్డులకు సంబంధించిన వివాదాలను నివారించేందుకు అవకాశం ఉంటుందని వివరించారు. రీసర్వే కార్యక్రమాన్ని సజావుగా, సమర్థంగా పూర్తి చేసేందుకు గ్రామస్థులు అధికారులకు పూర్తి సహకారం అందించాలని అదనపు కలెక్టర్ హరిప్రియ విజ్ఞప్తి చేశారు.

భూముల రీ సర్వేతో రైతుల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

- రీ సర్వే ప్రక్రియలో రైతుల సహకారం అవసరం
- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



నిర్మల్ అక్టోబర్ 13 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి) భూముల రీ సర్వే ద్వారా రైతుల భూ సమస్యలను పరిష్కరించడంతో పాటు, భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. మంగళవారం తానూరులో కొనసాగుతున్న భూముల రీ సర్వే ప్రక్రియను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులను సర్వే పురోగతి, చేపడుతున్న చర్యల వివరాలను అడిగి తెలుసుకున్నారు. రీ సర్వే నిర్వహించే ముందు సంబంధిత రైతులందరికీ ముందస్తుగా సమాచారం అందించాలని అధికారులను ఆదేశించారు. రైతుల సమక్షంలోనే సర్వే నిర్వహిస్తూ, ఎలాంటి వివాదాలకు తావులేకుండా పారదర్శకంగా ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. సర్వే బృందంలోని సిబ్బంది అందరూ విధిగా పాల్గొని, నిర్దేశించిన గడువులోగా రీ సర్వేను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అనంతరం రైతులతో మాట్లాడిన కలెక్టర్, భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలనే లక్ష్యంతో ప్రభుత్వం భూముల సర్వే, రీ సర్వే ప్రక్రియను చేపడుతోందని తెలిపారు. సర్వే సమయంలో సంబంధిత భూముల రైతులు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని, తమ భూములకు సంబంధించిన వివరాలను అధికారులకు తెలియజేయాలని సూచించారు. రీ సర్వే ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా పూర్తయ్యేందుకు రైతులు అధికారులకు సహకరించాలని కోరారు. ఈ పరిశీలనలో తహసీల్దార్ మహేంద్రనాథ్, సర్వేయర్ కిషన్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్టీఆర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

తల్లాడలో టీడీపీ నాయకులతో జనసేన రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరి ఎమ్మెల్సీ అభ్యర్థి గడల శ్రీనివాసరావు భేటీ



తల్లాడ అక్టోబర్ 13 (ప్రజా కలం న్యూస్):

తల్లాడలో తెలుగుదేశం పార్టీ నాయకులతో జనసేన పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ ప్రతినిధి, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి గడల శ్రీనివాసరావు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ప్రజలకు చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. పేదలు, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఎన్టీఆర్ చేసిన కృషి ఎప్పటికీ గుర్తుండిపోతుందని అన్నారు.ఎన్టీఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి నాయకులు సమష్టిగా పనిచేయాలని సూచించారు.కూటమి నాయకుల మధ్య సమన్వయం, పరస్పర సహకారం ఎంతో ముఖ్యమని పేర్కొంటూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. ఎన్టీఆర్ విగ్రహాన్ని పరిశీలించిన గడల శ్రీనివాసరావు..అనంతరం తల్లాడలో ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న ఎన్టీఆర్ విగ్రహాన్ని గడల శ్రీనివాసరావు పరిశీలించారు. విగ్రహ ఏర్పాటుకు సంబంధించిన వివరాలను స్థానిక టీడీపీ నాయకులను అడిగి తెలుసుకున్నారు. ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు ఆయనపై ప్రజలకు ఉన్న అభిమానానికి, గౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ సమావేశంలో స్థానిక తెలుగుదేశం పార్టీ జిల్లా పార్లమెంటరీ హడాక్ కమిటీ సభ్యులు కేతినేని హరీష్ చంద్ర,మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ ధూపాటి. భద్ర రాజు టీడీపీ మండల అధ్యక్షులు సరికొండ శ్రీనివాసరాజు,దుగ్గినేని వెంకటేశ్వర్లు, కొమ్మినేని సత్యనారాయణ, కొమ్మినేని నరసింహ రావు,కాంగ్రెస్ నాయకులు కోడూరి రాము, మండల జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు రాము,జిల్లా నాయకులు బండి నరేష్, పులి రాజేష్,నరసింహారావు, పాల్గొన్నారు

ప్రజా పాలనలో తాండవిస్తున్న అవినీతి బాగోతం..!?

పైసా లేనిదే పైలు కదలని వైనం...! - ప్రతి చిన్న పనికి ఆశ.. అంతకుమించిన కాలయాపన...!

పారదర్శక పాలనకు శ్రీకారం చుట్టకపోతే.. ప్రజా పాలనకు ముప్పు తప్పదా..!?



మహబూబ్ నగర్
ప్రజా కలం ప్రతినిధి అక్టోబర్ 13:

ప్రజల చేత.. ప్రజల కోసం ఎన్నుకోబడిన ప్రజా ప్రభుత్వంలో కొందరి అధికారుల ఇష్టారాజ్యం మితిమీరిపోతుంది. వారి అవినీతి బాగోతం రోజురోజుకు చర్చనీయాంశం అవుతుంది. ప్రతి చిన్న పనికి పైసా లేనిదే పైలు కదలని దుస్థితి నెలకొంది. పైసా ఇవ్వని పనులను వివిధ కారణాలతో కార్యాలయాల చుట్టూ తిప్పుతూ కాలయాపన చేస్తున్నారు. ప్రత్యక్షంగానో.. పరోక్షంగానో వారి దరికి తెచ్చుకుంటున్నారు. పారదర్శకంగా విధులు నిర్వర్తించాల్సిన అధికారులు రోజువారి, నెలవారీ టార్గెట్లను పెట్టుకుని ఒకరికి మించి ఒకరు పోటీ పడుతూ అక్రమ సంపాదనకు ఒడిగడుతున్నారన్న అపవాద నెలకొంది. అధికారులకు ఉన్న అధికారాలను అడ్డం పెట్టుకొని.. చట్టంలోని లొసగులను ఆసరాగా చేసుకుని వారు ఆడిందే ఆట... పాడిందే పాట అన్న చందంగా తయారయింది.!

ప్రజల బాధ వర్ణనాతీతం..!

నిస్వార్థంగా విధులు నిర్వర్తించాల్సిన అధికారులు ప్రతి చిన్న పనికి పైసలు ఆశిస్తూ ఉండడంతో ప్రజల్లో తీవ్ర వ్యతిరేక భావం ఏర్పడుతుంది. నెల నెల వేలల్లో, లక్షల్లో జీతాలు వస్తున్నప్పటికీ సామాన్యుల నుంచి డబ్బులు ఎందుకు ఆశిస్తున్నారో అర్థం కావడం లేదని పలువురు అమాయక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా గ్రామస్థాయిలో, మండల స్థాయిలో అధికారులను మొదలుకొని జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారుల వరకు ప్రతి పనిని కొందరు అర్థిక కోణంలోనే చూస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. పైసలు ఇవ్వని వారి పనిని వారం, నెలలు, సంవత్సరాల తరబడి కూడా తిప్పుతున్నారని పలువురు వాపోతున్నారు. కొంతమంది అధికారులు పైరవీకారుల ద్వారా పనులు చక్కబెడుతున్నట్లు సమాచారం.! మరికొంతమంది మాత్రం అప్పటికప్పుడు పైసలు ఇచ్చి పనులు చేయించుకుంటున్నారని, వారి పని క్షణాల్లో జరిగిపోతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల అవినీతి బాగోతాలపై ఇటీవల కాలంలో అధికార పార్టీకి చెందిన పలువురు సర్పంచులు, నాయకులు ప్రెస్ మీట్ పెట్టి మరీ అధికారుల అవినీతిని ఎండగట్టిన విషయం పాఠకులకు విదితమే.

ప్రజా ప్రభుత్వానికి పెను సవాల్..!?

ఒకపక్క కాంగ్రెస్ సర్కార్ తమది ప్రజా ప్రభుత్వమని చెబుతున్నప్పటికీ... ఆచరణలో ప్రజలకు అందనంత దూరాన ఉందని పలువురు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రజా ప్రభుత్వమంటే అధికారుల ద్వారా ప్రజలకు పాలనలో, సేవలలో చేరువ కావాల్సి ఉంటుంది.! ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా న్యాయంగా నిజాయితీగా తమ బాధ్యతలను నెరవేర్చాల్సిన అధికారులు అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న అన్ ఎడ్యుకేటెడ్, అమాయక ప్రజలను, రైతన్నలను ముప్పు తిప్పలు పెడుతున్నారన్న చర్చ "టాక్" ఆఫ్ ది టౌన్ గా మారిపోయింది. నిజాయితీగా ఇటు ప్రజలకు సేవలు అందించడంలోనూ.. అటు ప్రజా ప్రభుత్వానికి జవాబుదారి తనంగా ఉండడంలోనూ కొంతమంది అధికారులు విఫలమవుతున్నారన్న వాస్తవాలు వెలుగు చూస్తున్నాయి.! ఓట్ల రాజకీయాల కోసం ప్రభుత్వాలు కూడా అధికారుల వ్యవహార శైలిని చూసి చూడనట్లుగా లైట్ తీసుకుంటున్నాయన్న ఆరోపణలు ఊపొందుకుంటున్నాయి. అధికారులు తలుచుకుంటే ప్రభుత్వాలను కూలదోస్తాయన్న బహిరంగ హెచ్చరికలు కూడా ప్రజా ప్రభుత్వాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయేమో తెలియని పరిస్థితి నెలకొంది.!

ప్రజల తీరు మారాలి.. ప్రశ్నించే ధోరణి అలవర్చుకోవాలి..!

ప్రభుత్వ కార్యాలయంలో ఉచితంగా సేవలు పొందే హక్కు ప్రతి ఒక్క పౌరుడికి ఉంటుంది. ఆ సేవను డబ్బుతో కొనాలనే ఆలోచనను విడనాడాలి. ఏ పని ఏ అధికారితో అవుతుందో అన్న స్పష్టతను కలిగి ఉండాలి. అధికారుల మీద మీద పడి పని చేయించుకునే బదులు... ప్రతి ఒక్కరు ప్రశ్నించే వైఖరి అవలంబించుకోవాలి. సంబంధిత శాఖల అధికారులు పనిచేయకపోతే పై అధికారులకు ఫిర్యాదు చేసే ధోరణి ఉండాలి. కాలయాపనకు చేస్తూ ఉంటే కాలయాపన ఎందుకు జరుగుతుందో లిఖితపూర్వకంగా అధికారుల చేత రాయించుకోవాలి. డబ్బుల కోసం ఇబ్బందులకు గురి చేస్తే అవసరమైతే ఏసీబీ అధికారులను ఆశ్రయించాలి. ప్రజా సేవ కోసం విధులను నిబద్ధతతో నిర్వర్తించే అధికారులు అనలు విషయాన్నీ మర్చిపోకూడదు. కొందరు అధికారులైతే ఏకంగా చట్టంలో ఉన్న లొసగులను ఆసరాగా చేసుకుని, అధికారులకు ఉన్న అనుకూలతలను ఉపయోగించుకొని కోర్టులను సైతం తప్పుదోవ పట్టిస్తున్నారంటే పరిస్థితిని మనం ఇట్టే అర్థం చేసుకోవచ్చు.! ఏదిఏమైనాప్పటికీ ప్రజా పాలనలో.. అధికారుల వ్యవహార శైలిలో.. ప్రజల్లో సానుకూలమైన మార్పు వచ్చినప్పుడే గాంధీజీ కలలుగన్న స్వాతంత్రం ప్రతిఫలాలు సిద్ధిస్తాయని ఆశిద్దాం..!

ఎంపీ వద్దిరాజు నివాసంలో బతుకమ్మ సంబరాలు

బతుకమ్మ పాటలు పాడుతూ బతుకమ్మను పేర్చి , ఆడి పాడిన బీఆర్ఎస్ మాజీ ప్రజా ప్రతినిధులు
తన ఇంటికి వచ్చిన ఆడబిడ్డలకు చీర సారే తో ఘనంగా సత్కరించిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర.

ఖమ్మం అక్టోబర్ 13(ప్రజా కలం న్యూస్)

ఖమ్మం బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో బతుకమ్మ ఘనంగా జరుగుతున్న సంబురాల్లో పాల్గొనేందుకు ఖమ్మం చేరుకున్న బీఆర్ఎస్ మాజీ ప్రజా ప్రతినిధులు, మాజీ మంత్రులు, మాజీ ఎంపీలు, మాజీ ఎమ్మెల్యేలకు ఎంపీ వద్దిరాజు రవిచంద్ర సాధర స్వాగతం పలికారు. మంగళవారం మధ్యాహ్నం ఎంపీ వద్దిరాజు రవిచంద్ర నివాసానికి చేరుకున్న ఆడబిడ్డలు. స్వయంగా పాటలు పాడుతూ, సాంప్రదాయబద్ధంగా బతుకమ్మ పేర్చారు. మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవెందర్ రెడ్డి, మాజీ విప్ గొంగడి సునితా రెడ్డి, మాజీ ఎంపీ మాలోత్ కవిత, మాజీ ఎమ్మెల్యే చంద్రావతి, మాజీ జడ్పీ చైర్ పర్సన్ తుల ఉమ, మాజీ కార్పొరేషన్ చైర్ పర్సన్లు రజనీ సాయిచంద్, మంత్రి శ్రీదేవి, వద్దిరాజు అనీల పలువురు మహిళల నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. లిదగ్గరుండి మహిళ నేతలకు పూలు, పూజా సామాన్లను ఎంపీ



వద్దిరాజు రవిచంద్ర అందజేశారు. సోదరీమణులు పాటలు పాడుతూ బతుకమ్మలు పేరుస్తుంటే రవిచంద్ర సాయం అందించారు. అనంతరం వద్దిరాజు రవిచంద్ర నివాసంలో బీఆర్ఎస్ మాజీ ప్రజా ప్రతినిధులు బృందం బతుకమ్మ ఆడారు. తన ఇంటికి విచ్చేసిన మహిళా సోదరీమణులందరినీ సాదరంగా ఆహ్వానించిన వద్దిరాజు కుటుంబ సభ్యులు.వారిని చీర సారె తో సత్కరించారు.

కూతురి పెళ్లి వేళ.. తండ్రి మరణంతో తీరని విషాదం!

హల్దీ వేడుకలో ఆనందంగా గడిపి.. తెల్లవారుజామున గుండెపోటుతో కన్నుమూత
కూతురి వివాహం కోసం అన్ని ఏర్పాట్లు చేసిన తండ్రి.. పెళ్లి చూడకుండానే అనంతలోకాలకు.. కన్నీటి మధ్య ఒక్కటైన నూతన వధూవరులు

నిర్మల్ అక్టోబర్ 13 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి)

కూతురి పెళ్లిని ఘనంగా జరిపించి, ఆమెను అత్తవారింటికి సాగనంపాలని ఆ తండ్రి ఎన్నో కలలు కన్నాడు. తన జీవితంలో సంపాదించిన దానికంటే పిల్లల భవిష్యత్తునే గొప్ప సంపదగా భావించాడు. పిల్లలకు ఉన్నత విద్య అందించి, ఉద్యోగాల్లో స్థిరపడేలా చేయడమే కాకుండా, కూతురి వివాహాన్ని కూడా తన చేతుల మీదుగా జరిపించేందుకు అన్ని ఏర్పాట్లు చేశాడు. ఇంట్లో పెళ్లి సందడి మొదలైంది. బంధుమిత్రుల రాకతో ఆ కుటుంబంలో ఆనందం వెల్లివిరిసింది. పెళ్లికి ముందు రోజు జరిగిన హల్దీ వేడుకలో కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా గడిపాడు. కానీ, తెల్లవారేసరికి ఆ ఆనందం ఆవిరైపోయింది. కూతురి పెళ్లి చూడాల్సిన తండ్రి గుండెపోటుతో కన్నుమూశాడు. పెళ్లి పీటలపై కూర్చోవాల్సిన కూతురికి తండ్రి లేడన్న వార్త పిడుగులా తగిలింది. మంగళవాయిద్యాలతో మార్మోగాల్సిన ఇంట్లో కన్నీటి రోదనలు వినిపించాయి. తండ్రి ఎంతో ప్రేమతో చేసిన వివాహ ఏర్పాట్ల మధ్యే, ఆయన లేని లోటుతో కూతురి పెళ్లి జరగడం సారంగాపూర్‌లో ప్రతి ఒక్కరినీ కలచివేసింది.

పిల్లల భవిష్యత్తే జీవిత లక్ష్యంగా.. నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండల కేంద్రానికి చెందిన షేక్ సాహెబ్ హుస్సేన్ గతంలో ఖైసా యూనియన్ బ్యాంకులో ఉద్యోగిగా పనిచేసి పదవీ విరమణ పొందారు. ఉద్యోగ బాధ్యతలను నిర్వహిస్తూనే కుటుంబానికి తగిన సమయం కేటాయిస్తూ పిల్లల భవిష్యత్తు కోసం నిరంతరం శ్రమించారు. వారికి మంచి విద్య అందించాలనే లక్ష్యంతో కష్టపడ్డారు. తన పిల్లలు జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఆయన కృషితో ఇద్దరు కుమారులు యూనియన్ బ్యాంకులో ఉద్యోగాలు సాధించగా, మరో కుమారుడు గ్రామీణ బ్యాంకులో ఉద్యోగం పొందాడు. ఇతర కుమారులకు ఉన్నత చదువులు అందించేందుకు హైదరాబాద్‌లో చదివిస్తున్నారు. కూతురికి కూడా మంచి విద్య అందించి, ఆమెకు మంచి సంబంధం కుదిర్చి వివాహం జరిపించాలని ఆశించారు.

ఒక్క రాత్రిలో మారిపోయిన పరిస్థితి

అక్టోబర్ 12న కూతురి వివాహం జరిపించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. అక్టోబర్ 11న నిర్వహించిన హల్దీ వేడుకలో బంధువులు, కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడిపారు. మరుసటి రోజు కూతురి వివాహాన్ని కళ్లారా చూసి ఆశీర్వదించాలన్న ఆశతో ఉన్నారు. ఇంతలోనే అక్టోబర్ 12 తెల్లవారుజామున సుమారు నాలుగు గంటలకు ఆయనకు గుండెపోటు వచ్చింది. ఆందోళనకు గురైన కుటుంబ సభ్యులు వెంటనే నిర్మల్ పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అయితే, వైద్యులు పరీక్షించి అప్పటికే ఆయన మృతి చెందినట్లు నిర్ధారించారు. దీంతో పెళ్లి ఇంట్లో ఒక్కసారిగా విషాదం అలుముకుంది.

పెళ్లి కళకళల మధ్య కన్నీటి సంద్రం... కూతురి పెళ్లి కోసం చేసిన ఏర్పాట్లు కళ్లముందే కనిపిస్తున్నా, వాటిని దగ్గరుండి పర్యవేక్షించాల్సిన తండ్రి లేకపోవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర వేదనకు గురయ్యారు.



పెళ్లి వేడుకకు వచ్చిన బంధువులు ఈ అనూహ్య ఘటనతో దిగ్భ్రాంతికి లోనయ్యారు. నిన్నటి వరకు నవ్వులు, పలకరింపులతో సందడిగా ఉన్న ఇంట్లో రోదనలు మిన్నంటాయి. కూతురిని ఆశీర్వదించి కొత్త జీవితంలోకి సాగనంపాల్సిన తండ్రి ఇక లేడనే వాస్తవాన్ని కుటుంబ సభ్యులు జీర్ణించుకోలేకపోయారు.

తండ్రి ఆశయానికి కన్నీటి వీడ్కోలు

ఒకవైపు కుటుంబ పెద్దను కోల్పోయిన బాధ.. మరోవైపు జరగాల్సిన కూతురి వివాహం. ఆ కుటుంబానికి ఎదురైన ఈ పరిస్థితి వర్ణనాతీతం. తండ్రి ఎంతో శ్రమించి, ఎంతో ఆశతో చేసిన ఏర్పాట్ల మధ్యే అదే రోజు వివాహం జరిపించారు. తండ్రి ఆశీర్వాదం లేకుండానే పెళ్లి పీటలపై కూర్చున్న కూతురిని చూసి అక్కడున్న వారి కళ్లలో నీళ్లు తిరిగాయి. తన కూతురి జీవితంలో అత్యంత ముఖ్యమైన ఘట్టాన్ని చూడాలన్న తండ్రి ఆశ నెరవేరకపోవడం అందరినీ కలచివేసింది. కూతురి మెడలో మూడు ముళ్లు పడిన సమయంలో ఇంట్లో ఆనందం వెల్లివిరియాల్సి ఉండగా, తండ్రి జ్ఞాపకాలు కుటుంబ సభ్యులను కన్నీళ్లలో ముంచెత్తాయి. కూతురి భవిష్యత్తు కోసం జీవితమంతా కష్టపడి, ఆమె వివాహానికి అన్ని ఏర్పాట్లు చేసిన తండ్రి.. ఆ పెళ్లిని చూడకుండానే దూరమయ్యాడు. కూతురిని పెళ్లి కూతురిగా చూడాలన్న ఆశ మిగిలిపోయింది.. ఆమె కొత్త జీవితంలోకి అడుగుపెట్టిన రోజే తండ్రి జ్ఞాపకం కన్నీటిగా మారింది. ఆనందంతో నిండాల్సిన పెళ్లి ఇల్లు విషాదంలో మునిగిపోవడంతో సారంగాపూర్‌లో ఈ ఘటన చర్చనీయాంశంగా మారింది.

రబీ పంటల సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమం

తానూర్, అక్టోబర్ 13(ప్రజా కలం): మండలంలోని హిప్నెల్లి గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రబీ పంటల సాగుపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు,ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి మనిషా , సర్పంచ్ గంగాసాగర్-శివరాం, పంచాయతీ కార్యదర్శి అజీజ్, అగ్రికల్చర్ ఆఫీసర్ అంబాదాస్ పాల్గొని మాట్లాడారు, రబీ సీజన్‌లో విత్తనాల ఎంపిక, నీటి యాజమాన్యం, తెగుళ్ల నివారణపై రైతులకు పలు సూచనలు చేశారు,గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

తల్లాడ సర్పంచ్ ఉప సర్పంచ్ లకు ధన్యవాదాలు..వాలీబాల్ క్రీడాకారులు..



తల్లాడ అక్టోబర్ 13 ప్రజా కలం న్యూస్ తల్లాడలో వాలీబాల్ క్రీడా మైదానానికి సంబంధించి కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చిన తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు, ఉపసర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి లకు తల్లాడ వాలీబాల్ క్రీడాకారులు ధన్యవాదాలు తెలిపారు. క్రీడాకారులను గుర్తించి ఈ అవకాశం కల్పించినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ధారావత్ కృష్ణ, ఉపేందర్, గ్రౌండ్ ఇంచార్జ్ షేక్ మహారాజ్, మొక్క సైదులు, పెరిక శీను, యానిన్ పాషా, తోట సంపత్,రాంబాబు,నాగ, శివ,అజయ్,భాను, సత్యనారాయణ,తదితరులు ఉన్నారు.

నాగర్‌కర్నూల్‌లో ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల సమ్మె

ఉద్యోగ భద్రత కల్పించి, న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి
అక్టోబర్ 14న రాష్ట్రవ్యాప్తంగా బతుకమ్మ ఆడుతూ నిరసనలు

నాగర్‌కర్నూల్ అక్టోబర్ 13(ప్రజా కలం): జాతీయ ఆరోగ్య మిషన్ ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో సమ్మె ను ప్రారంభించారు.రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఉద్యోగులు ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు. ఉద్యోగులకు భద్రత కల్పించడంతో పాటు, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఈ సందర్భంగా ఎన్‌హెచ్‌ఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండిగౌస్ పాషా డిమాండ్ చేశారు. ఈ సమ్మె కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా కమిటీ సభ్యులతో పాటు వివిధ విభాగాలకు చెందిన మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు. మొత్తం 78 కేడర్లకు చెందిన ఉద్యోగులు తమ డిమాండ్ల సాధన కోసం ఉద్యమంలో భాగస్వాములయ్యారన్నారు.ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని నాయకులు కోరారు.

14న బతుకమ్మ ఆడుతూ నిరసనలు

ఉద్యమంలో భాగంగా ఈ నెల 14న రాష్ట్రవ్యాప్తంగా బతుకమ్మ ఆడుతూ నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని ఉద్యోగ సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. తమ న్యాయమైన డిమాండ్లు నెరవేరే వరకు ఐక్యంగా ఉద్యమాన్ని కొనసాగించాలని వారు ఉద్యోగులకు సూచించారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంల ఎన్ హెచ్ ఎం జిల్లా జేఏసీ అధ్యక్షులు డాక్టర్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



దేశాన్ని ప్రగతి పథంలో నడిపించే శక్తి యువతలోనే ఉంది - నర్వ పవన్

కూకట్ పల్లి, అక్టోబర్ 13, ప్రజా కలం ప్రతినిధి:
కేపీహెచ్ బి కాలనీ మలేషియన్ టౌన్‌షిప్ కమ్యూనిటీ లో అర్హులైన



పట్టభద్రుల కోసం మంగళ వారం ప్రత్యేక ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక బిజెపి నాయకులు నర్వ పవన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కమ్యూనిటీ అపార్ట్ మెంట్ లలో ఉన్న అర్హులైన పట్టభద్రుల ఓటర్లు నుండి విశేష స్పందన లభించింది. పట్టభద్రులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఓటరుగా నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా నర్వ పవన్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో మార్పు రావాలంటే చురుకైన విద్యావంతులహో భాగస్వామ్యంతోనే సాధ్యమవుతుందన్నారు . యువత ముందుకు వచ్చి దేశ రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషించాల్సిన అవసరం ఉందన్నారు. దేశాన్ని మరింత ప్రగతి పథంలో నడిపించే శక్తి నేటి యువత లోనే ఉందన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమానికి సహకరించిన పట్టభద్రులకు, కమ్యూనిటీ సభ్యులకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.

తెలంగాణ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఎల్లమ్మ తల్లికి మొక్కులు

గజ్వేల్:13 అక్టోబర్ 2026 (ప్రజా కలం ప్రతినిధి)
గజ్వేల్- ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 10వ వార్డు ఏటిగడ్డ కిష్టాపూర్‌లో నిర్వహించిన ఎల్లమ్మ తల్లి లంద ప్రతిష్ఠ మహోత్సవంలో తెలంగాణ



రక్షణ సేన గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జి కొట్టాల యాదగిరి,కొల్లాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి పగడాల శ్రావణి పాల్గొని ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రజలందరూ సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని ఎల్లమ్మ తల్లిని ప్రార్థించినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో తెలంగాణ రక్షణ సేన పార్టీ అధికారంలోకి రావాలని,కవితక్క ముఖ్యమంత్రి కావాలని అమ్మవారిని కోరుకున్నట్లు పేర్కొన్నారు.పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఎల్లమ్మ తల్లికి మొక్కులు చెల్లించుకుంటామని తెలిపారు.ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు తమపై, తెలంగాణ ప్రజలపై ఉండాలని ప్రార్థించినట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఎడ్ల నర్సింలు,పట్టణ యువజన నాయకుడు కూరాకుల శ్రీకాంత్, 7వ వార్డు అధ్యక్షుడు కుమార్,8వ వార్డు అధ్యక్షుడు మధు,చందు,నర్సింలు, మధు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాద బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే

వనపర్తి : పోయిన మంగళవారం వనపర్తి మండలం పెద్దగూడెం స్టేజి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో వనపర్తి పట్టణం 9వ వార్డు బుడగ జంగాల కాలనీకి చెందిన వారి ఆటో ప్రమోదానికి గురైంది.ఈ ప్రమాదంలో ఎనిమిది మంది గాయపడగా అందులో వనజ అక్కడికక్కడే మృతి చెందింది. సుహాసిని అనే మహిళ తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందింది.విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సోమవారం ఉదయం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి వివరాలను అడిగి తెలుసుకున్నారు.గాయపడిన వారితో మాట్లాడారు. 20వేల రూపాయలను తక్షణ సహాయంగా అందించారు.సుహాసిని మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అధైర్యం అవసరం లేదని తాను ఎల్లవేళలా అండదండగా ఉంటారని ఎలాంటి ఇబ్బందులు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని ఆయన వారికి సూచించారు.కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా జర్నల్ సెక్రెటరీ బ్రహ్మంచారి, పట్టణ అధ్యక్షులు కదిరె రాములు, కౌ.ఒ రమేష్, కౌన్సిలర్లు పాకనాటి కృష్ణయ్య,గొల్లరవి,పెబ్బేరు మండలాధ్యక్షులు యాపర్ల రామిరెడ్డి, వనపర్తి పట్టణ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఆయుబ్ ఖాన్, మాజీ జడ్పిటిసి గొల్ల వెంకటయ్య, కాంగ్రెస్ నాయకులు వెంకటేష్, పాల రవి, చీర్ల జనార్దన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అదరగొట్టిన గిరిజన క్రీడా పాఠశాల ఆసిఫాబాద్ విద్యార్థినీలు

ఆసిఫాబాద్ : అక్టోబర్ 11న ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో జరిగిన 12వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ పోటీల్లో కొమురం భీం జిల్లా 4 గోల్డ్ , 2 సిల్వర్ , 6 బ్రాంజ్ మొత్తం 12 పతకాలు సాధించి ఓవరాల్ ఛాంపియన్ గా నిలిచింది. ద్వితీయ స్థానంలో ములుగు జిల్లా నిలిచింది.బిఈ విజయం వెనుక అథ్లెటిక్స్ కోచ్ బివిద్యాసాగర్ గారి నిరంతర కృషి దాగి ఉంది. ఒకవైపు క్రీడాకారులకు ఓవరాల్ ఛాంపియన్ కోసం ప్రత్యేక శిక్షణ ఇవ్వడం, మరొకవైపు 12వ రాష్ట్రస్థాయి పోటీల కోసం ఎలాంటి సాంకేతిక లోపాలు రాకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయడం, మరొకవైపు కొత్తగా వేస్తున్న గిరిజన క్రీడా పాఠశాల గ్రౌండ్ ప్రిపరేషన్, ట్రాక్ మార్కింగ్, జావెలిన్ డ లాంగ్ జంప్ పిట్స్ తయారీ మూడింటినీ ఏకకాలంలో సమర్థవంతంగా నిర్వహించి విజయాన్ని సాధించారు. ఓవరాల్ ఛాంపియన్ సాధించిన విద్యార్థినీలను జిల్లా కలెక్టర్ కె. హరిత, ఐటీడీఏ పీఓ మంద మకరంద్, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ జాదవ్ అంబాజీ, ఏసీఎంఓ ఉద్ధవ్, డీఎస్ఓ షేకు, జీసీడీఓ శకుంతల, ప్రధాన ఉపాధ్యాయుడు లింబారావు, వ్యాయామ ఉపాధ్యాయుడు మీనా రెడ్డి, ఎస్సీఆర్టీ రవీందర్, హెచ్‌డబ్ల్యూఓ విజయలక్ష్మి, హ్యాండ్ బాల్ కోచ్ అరవింద్, ఖో-ఖో కోచ్ తిరుమల్, పాఠశాల అధ్యాపక బృందం అభినందించారు. ఇలాంటి ఛాంపియన్ షిప్ లు మరెన్నో తీసుకోవాలని, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు కోట్నాక విజయ్, ప్రధాన కార్యదర్శి గుండం లక్ష్మణ్ తెలిపారు. అసోసియేషన్ సపోర్టు క్రీడా పాఠశాలకు ఎప్పుడూ ఉంటుందని తెలిపారు.

దుర్గామాత మండపాల వద్ద

అప్రమత్తంగా ఉండాలి

-నిబంధనలు పాటిస్తూ నిమజ్జనాలు నిర్వహించాలి

-దుర్గామాతను దర్శించుకున్న సీఐ రవికుమార్‌కు ఘన సన్మానం



గజ్వేల్: అక్టోబర్ 13 (ప్రజా కలం ప్రతినిధి)
దుర్గామాత మండపాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలని గజ్వేల్ సీఐ రవికుమార్ సూచించారు.మంగళవారం ప్రజ్ఞాపూర్‌లో శివశక్తి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాన్ని ఆయన సందర్శించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా శివశక్తి యూత్ కమిటీ సభ్యులు ఎల్ల శ్రీకాంత్,మాదగారి శివకుమార్ ఆధ్వర్యంలో సీఐ రవికుమార్‌ను ఘనంగా సన్మానించారు.సీఐ మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో అమ్మవారిని పూజించడం మానసిక ప్రశాంతతను కలిగిస్తుందని అన్నారు.పూజలు, తీర్థప్రసాదాల సమయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.గజ్వేల్--ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని దుర్గామాత మండపాల నిర్వాహకులు పోలీసుల సూచనలు పాటిస్తూ,డప్పు వాయిద్యాలతో సంప్రదాయబద్ధంగా నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.అధిక శబ్దంతో డీజేలు వినియోగించేందుకు అనుమతి లేదని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పాత్రికేయులు చెక్కల రమేష్,అరుణోజు వెంకట్ చారి,యూత్ కమిటీ సభ్యులుమర్రి స్వామి,వినయ్, సాయి,హర్షవర్ధన్,బన్నీ,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

గౌడ సోదరులకు కాటమయ్య రక్ష కిట్ల పంపిణీ

- గీత కార్మికుల ప్రాణరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు



గజ్వేల్, అక్టోబర్ 13 (ప్రజా కలం ప్రతినిధి):
తాటి చెట్లు ఎక్కి కల్లు గీసే గీత కార్మికుల భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న 'కాటమయ్య రక్ష' కిట్లను మంగళవారం గజ్వేల్ నియోజకవర్గంలోని బూరుగుపల్లి గ్రామంలో పంపిణీ చేశారు. గజ్వేల్ ఎక్సైజ్ సీఐ శిరీష, ఎస్సై శైలజ,బీసీ సంక్షేమ అధికారి సుశాంత్ ఆధ్వర్యంలో గౌడ సంఘం సభ్యులకు 100 కిట్లను అందజేశారు.అనంతరం కిట్ల వినియోగంపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ శిరీష మాట్లాడుతూ తాటి చెట్లు ఎక్కి కల్లు గీసే క్రమంలో గీత కార్మికులు తరచూ ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ప్రమాదాలను నివారించి,గీత కార్మికుల ప్రాణాలను కాపాడాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఆధునిక సాంకేతికతతో కూడిన కాటమయ్య రక్ష కిట్లను అందిస్తోందని తెలిపారు.గీత కార్మికులు తాటి చెట్లను సులభంగా ఎక్కేందుకు,ప్రమాదవశాత్తు కింద పడకుండా ఉండేందుకు ఈ కిట్లను రూపొందించినట్లు వివరించారు.ఒక్కో కిట్‌లో తాడు,క్లిప్పులు,హ్యాండిల్స్, స్లింగ్ బ్యాగ్,లెగ్ లూప్ తదితర పరికరాలు ఉంటాయని పేర్కొన్నారు. ఈ పరికరాలను సక్రమంగా వినియోగించడం ద్వారా చెట్లు ఎక్కే సమయంలో ప్రమాదాల ముప్పును తగ్గించుకోవచ్చని తెలిపారు.కిట్ల పంపిణీతో పాటు వాటిని ఉపయోగించే విధానంపై శిక్షణ ఇవ్వడం ద్వారా గీత కార్మికులకు భద్రతపై అవగాహన కల్పించారు.గీత కార్మికులు ప్రభుత్వ సదుపాయాలను సద్వినియోగం చేసుకుంటూ తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ సిబ్బంది,గౌడ సంఘం సభ్యులు,సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహిళా పోలీసులకు గౌరవం, భద్రత కల్పించాలి

-లింగ సమానత్వం, సాధికారతతోనే సమ్మిళిత కార్యాలయ వాతావరణం

- మహిళా పోలీసులతో ముఖాముఖి సమావేశంలో సీపీ రష్మి పెరుమాళ్

సిద్దిపేట:13 అక్టోబర్ 2026 (ప్రజా కలం ప్రతినిధి):
మహిళా పోలీసు అధికారుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, లింగ సమానత్వం, పరస్పర గౌరవం ద్వారా సాధికారత సాధించడమే లక్ష్యంగా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో మంగళవారం 'జెండర్ సెన్సిటైజేషన్'పై ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాళ్, ఐపీఎస్ మహిళా పోలీసు సిబ్బందితో ముఖాముఖి సంభాషించి, వారి సమస్యలు,విధి నిర్వహణలో ఎదురవుతున్న సవాళ్లపై చర్చించారు.
పోలీస్ శాఖలో మహిళల పాత్ర, లింగ సమానత్వం,పని ప్రదేశంలో అనుకూల వాతావరణం కల్పించడం వంటి అంశాలపై సీపీ సుదీర్ఘంగా మాట్లాడారు. ప్రతి మహిళా ఉద్యోగికి తగిన ప్రాధాన్యత,భద్రత,గౌరవం లభించేలా సురక్షితమైన,సమ్మిళిత వాతావరణాన్ని కల్పించడం అత్యంత ముఖ్యమని స్పష్టం చేశారు.విధి నిర్వహణలో మహిళా సిబ్బంది ఎదుర్కొంటున్న సవాళ్లను అర్థం చేసుకుంటూ,పరస్పర గౌరవంతో పనిచేసినప్పుడే నిజమైన సాధికారత సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మహిళా పోలీసులు తమ అభిప్రాయాలను,క్షేత్రస్థాయి అనుభవాలను,వ్యక్తిగతంగా ఎదుర్కొంటున్న సమస్యలను సీపీ దృష్టికి తీసుకురాగా,వాటి పరిష్కారానికి ఆమె సానుకూలంగా స్పందించారు. పోలీస్ వ్యవస్థలో మహిళలు శారీరకంగా,మానసికంగా దృఢంగా ఉండటంతోపాటు,ఒకరినొకరు గౌరవించుకుంటూ పరస్పరం సహకరించుకునే కార్యాలయ సంస్కృతిని పెంపొందించుకోవాలని సీపీ రష్మి పెరుమాళ్ సూచించారు.మహిళా సిబ్బందికి సమాన అవకాశాలు కల్పిస్తూ,వారి ఆత్మవిశ్వాసం, సామర్థ్యాలను మరింత పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆమె పేర్కొన్నారు.



తోటి ఉపాధ్యాయుడి కుటుంబానికి టీపీటీఎఫ్ అండ

- రూ.30 వేల ఆర్థిక సాయం అందజేత

గజ్వేల్:13అక్టోబర్ 2026 (ప్రజా కలం ప్రతినిధి):
అనారోగ్యంతో మృతి చెందిన తోటి ఉపాధ్యాయుడు మోతే వెంకటేష్ కుటుంబానికి తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) గజ్వేల్ శాఖ అండగా నిలిచింది. కుటుంబ పెద్దను కోల్పోయి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధిత కుటుంబానికి రూ.30 వేల ఆర్థిక సాయం అందజేసి మానవత్వాన్ని చాటుకుంది.గజ్వేల్ మండలం కోమటిబండ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న మోతే వెంకటేష్ 20 రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు.ఆయనకు భార్యతో పాటు ఆరేళ్లలోపు ఇద్దరు చిన్నపిల్లలు ఉన్నారు. కుటుంబ పెద్ద మరణంతో ఆ కుటుంబం కష్టాల్లో పడటాన్ని గుర్తించిన టీపీటీఎఫ్ గజ్వేల్ శాఖ ఉపాధ్యాయులు తమ వంతు సహాయంగా రూ.25 వేల ఆర్థిక సాయాన్ని సమకూర్చారు.వీరికి తోడుగా గజ్వేల్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఇంచార్జి బూరుగుపల్లి ప్రతాపరెడ్డి రూ.5 వేల సాయం అందించారు.దీంతో మొత్తం రూ.30 వేల ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబానికి అందజేశారు.గజ్వేల్‌లోని టీపీటీఎఫ్ జోన్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో వెంకటేష్ కుటుంబ సభ్యులకు ఈ ఆర్థిక సాయాన్ని అందించారు.కష్టకాలంలో ఉన్న తోటి ఉపాధ్యాయుడి కుటుంబానికి అండగా నిలవడం ద్వారా ఉపాధ్యాయుల మధ్య ఉన్న ఆత్మీయతను,సామాజిక బాధ్యతను చాటుకున్నారు.ఈ సందర్భంగా టీపీటీఎఫ్ ప్రతినిధులు మాట్లాడుతూ ఫెడరేషన్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికే పరిమితం కాకుండా సామాజిక స్పృహతో సేవా కార్యక్రమాలను కూడా నిర్వహిస్తుందని తెలిపారు.ఆపదలో ఉన్న ఉపాధ్యాయ కుటుంబాలకు అండగా నిలవడం తమ బాధ్యతగా భావిస్తున్నామని పేర్కొన్నారు.

అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన కౌన్సిలర్ గోలి మమతా సంతోష్

- యంగ్ స్టార్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వైభవంగా శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

గజ్వేల్:13 అక్టోబర్ 2026 (ప్రజా కలం ప్రతినిధి)
గజ్వేల్ పట్టణంలోని 18వ వార్డులో యంగ్ స్టార్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి.దేవీ నవరాత్రుల సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు



అమ్మవారి మండపాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించి,ప్రతిరోజూ ప్రత్యేక పూజలు,అర్చనలు నిర్వహిస్తున్నారు.ఉత్సవాల్లో భాగంగా మంగళవారం నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో కౌన్సిలర్ గోలి మమతా సంతోష్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.యంగ్ స్టార్ యూత్ అసోసియేషన్ సభ్యులతో కలిసి అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి,తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా గోలి మమతా సంతోష్ మాట్లాడుతూ. యువత భక్తిమార్గంలో పయనించాలని ఆకాంక్షించారు.దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు,సుఖసంతోషాలతో జీవించాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు.శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలతో పట్టణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొందని పేర్కొన్నారు.భక్తులంతా నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.ఈ కార్యక్రమం యంగ్ స్టార్ యూత్ అసోసియేషన్ సభ్యులు కాశమైన సందీప్ కుమార్,సాయికిరణ్,వనం శివకుమార్ వల్లబోజు నిఖిల్ చారి,నవీన్, సన్నీ నిఖిల్, కాలనీవాసులు పాల్గొన్నారు

నందిగామ అభివృద్ధిలో మరో మైలురాయి

నందిగామ: నందిగామ నియోజకవర్గంలో విద్యారంగ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ, భవిష్యత్ తరాలకు నాణ్యమైన విద్యావకాశాలు అందించాలనే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం నాడు నందిగామ మండలం రాఘవపురం గ్రామంలో శాశ్వత కేంద్రీయ విశ్వవిద్యాలయ భవనం నిర్మాణానికి సంబంధించి జరుగుతున్న పనుల పురోగతిని అధికారులు, కూటమి నాయకులతో కలిసి ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా నిర్మాణ పనులు ఏ మేరకు పూర్తయ్యాయి, ప్రస్తుతం కొనసాగుతున్న పనుల పరిస్థితి ఏమిటి అనే అంశాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పనుల్లో జాప్యం లేకుండా నిర్దేశిత ప్రణాళిక ప్రకారం ముందుకు సాగాలని, నిర్మాణ నాణ్యత విషయంలో రాజీ పడకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.విద్యారంగ అభివృద్ధికి ప్రాధాన్యతకేంద్రీయ విశ్వవిద్యాలయ శాశ్వత భవనం అందుబాటులోకి రావడం వల్ల విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు, ఉన్నత విద్యకు సంబంధించిన మౌలిక సదుపాయాలను బలోపేతం చేసేందుకు దోహదపడనుంది. ఈ నిర్మాణం పూర్తయితే నందిగామ ప్రాంతానికి విద్యాపరంగా మరింత గుర్తింపు లభించే అవకాశముంది. విద్యార్థుల భవిష్యత్తుకు ఉపయోగపడే ఇటువంటి కీలక ప్రాజెక్టుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ, అవసరమైన సమన్వయంతో పనులు ముందుకు సాగేలా చూడటమే తన లక్ష్యమని ఎమ్మెల్యే సౌమ్య క్షేత్రస్థాయి పర్యటన స్పష్టం చేస్తోంది. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.



బాలాపూర్‌లో దారుణ హత్య

భార్యను గొంతుకోసి చంపిన భర్త

కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న బాలాపూర్ పోలీసులు

మహేశ్వరం , అక్టోబర్ 13 (ప్రజా కలం):

హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలోని బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణ హత్య ఘటన చోటుచేసుకుంది.బాలాపూర్ లో అజ్మీరా (32) అనే మహిళను ఆమె భర్త ముస్తఫా కత్తితో గొంతు కోసి హత్య చేసినట్లు తెలుస్తోంది. కుటుంబ కలహాల నేపథ్యంలోనే ఈ ఘాతుకానికి పాల్పడినట్లు ప్రాథమిక సమాచారం.సమాచారం అందుకున్న బాలాపూర్ పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.హత్యకు గల పూర్తి కారణాలపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

వెలిమెలలో పోలీసుల భరోసా

-ప్రజా సమస్యలపై పోలీసుల అవగాహన..

పటాన్‌చెరు, అక్టోబర్ 13 (ప్రజా కలం) ప్రతినిధి

శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజా సమస్యల పరిష్కారం, ఫిర్యాదులపై సత్వర స్పందన లక్ష్యంగా వెలిమెల గ్రామంలో సైబరాబాద్



కమిషనరేట్ ఆధ్వర్యంలో పోలీస్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు పోలీసుల సేవలు, సమస్యల పరిష్కారానికి అనుసరించాల్సిన విధానాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ శ్రీనివాస్ కుమార్, సీఐ ఎం. రవీందర్, ఎస్ఐ రాజు పాల్గొని ప్రజల సమస్యలు, శాంతిభద్రతలకు సంబంధించిన అంశాలపై వివరించారు. షాపురం నర్సింహా రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.పటాన్‌చెరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఘనపూర వేముకుంట, పాటి, కర్ధనూరు, వెలిమెల, వెలిమెల తండా, సందిగూడెం గ్రామాల ప్రజలు శాంతిభద్రతల సమస్యలు, ఇతర ఇబ్బందులు, ఫిర్యాదుల పరిష్కారం కోసం పటాన్‌చెరు పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని సూచించారు..

కోల్గూర్‌లో ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన సర్పంచ్ గొడుగు జ్యోతి స్వామి

గజ్వేల్:13 అక్టోబర్ 2026 (ప్రజా కలం ప్రతినిధి):

సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం కోల్గూర్ గ్రామంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో,కన్నుల పండువగా కొనసాగుతున్నాయి. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారి మండపాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించి, ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా మంగళవారం గ్రామ సర్పంచ్ గొడుగు జ్యోతి స్వామి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.గ్రామస్తులతో కలిసి అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా సర్పంచ్ గొడుగు జ్యోతి స్వామి మాట్లాడుతూ దుర్గామాత ఆశీస్సులతో కోల్గూర్ గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. గ్రామంలో శరన్నవరాత్రి ఉత్సవాలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొందని పేర్కొన్నారు.భక్తులంతా భక్తిశ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.ఈ పూజా కార్యక్రమంలో కొండల్ రెడ్డి,కిషన్ గౌడ్,నరేష్,డిరోజ్ గౌడ్,సాయి,పుష్పర్, సాగర్‌తో పాటు కోల్గూర్ గ్రామస్తులు పాల్గొన్నారు.



గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యం

- బతుకమ్మ నిమర్జనం కోసం చెరువులోకి మెట్ల నిర్మాణం పనులు చేపట్టిన
- పెండ్యాల సర్పంచ్ జైత్వారం జగన్మోహన్ రెడ్డి



మహేశ్వరం, అక్టోబర్ 13 (ప్రజా కలం):

గ్రామాల్లో బతుకమ్మ సందడి మొదలైంది. మహిళలు బతుకమ్మలు ఆడిన తర్వాత చెరువులో నిమజ్జనం చేస్తారు. ఆ సమయంలో మహిళలు పడుతున్న ఇబ్బందులను గుర్తించిన పెండ్యాల గ్రామ సర్పంచ్ జైత్వారం జగన్మోహన్ రెడ్డి చెరువు లోపల మెట్ల నిర్మాణ పనులు ప్రారంభించారు. గతంలో ఆ చెరువుకు బయటి వైపు మెట్లు నిర్మించారు. మహేశ్వరం మండల పరిధిలోని పెండ్యాల గ్రామ పంచాయతీకి ఆనుకొని ఉన్న చెరువుకు గ్రామ సర్పంచ్ జైత్వారం జగన్మోహన్ రెడ్డి మెట్లు ఏర్పాటు చేయిస్తున్నారు. దీంతో బతుకమ్మల నిమజ్జన సమయంలో మహిళలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా భయం లేకుండా నిమజ్జనం చేసుకునే వీలు కలుగుతుంది. అంతేకాకుండా చెరువు మరింత ఆకర్షణీయంగా మారనుంది.సోమవారం చెరువు మెట్ల నిర్మాణ పనులను నగర నిజం ప్రతినిధి పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ జైత్వారం జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామాన్ని విడతలవారీగా అభివృద్ధి చేస్తామని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తామని తెలిపారు.

భక్తితో పోచమ్మకు పూజలు

- పోచమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు..
-అన్నపూర్ణాదేవి అవతారంలో దర్శనం..
-అన్నదానంలో భక్తులకు సేవలు..
-ఉత్సవాల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నేతలు ఆదర్శ్ రెడ్డి..



పటాన్‌చేరు, అక్టోబర్ 13 (ప్రజా కలం) ప్రతినిధి

రాయసముద్రం చెరువు తీరంలోని పోచమ్మ ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తి పారవశ్యంతో కొనసాగుతున్నాయి. అమ్మవారి దర్శనం, ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఈ ఉత్సవాల్లో భాగంగా పటాన్‌చేరు నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి ఆదర్శ్ రెడ్డి పాల్గొని పోచమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు..

అన్నపూర్ణాదేవి అవతారంలో అమ్మవారి దర్శనం..

శరన్నవరాత్రుల మూడో రోజు పోచమ్మ అమ్మవారు శ్రీ అన్నపూర్ణాదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయానికి చేరుకున్న ఆదర్శ్ రెడ్డి భక్తిశ్రద్ధలతో పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఆలయంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదం అందిస్తూ సేవలందించారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆలయానికి తరలివచ్చిన భక్తులతో పరిసరాలు సందడిగా మారాయి..

భక్తి, సేవకు ప్రాధాన్యం..

దైవదర్శనంతో పాటు అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం ద్వారా ఆదర్శ్ రెడ్డి ఉత్సవాల్లో భాగస్వామ్యమయ్యారు. శరన్నవరాత్రి వేడుకలు భక్తుల్లో ఆధ్యాత్మిక భావనను పెంపొందించడంతో పాటు సామాజిక ఐక్యతకు వేదికగా నిలుస్తున్నాయి. ఆలయాల్లో నిర్వహించే పూజలు, అన్నదాన కార్యక్రమాలు భక్తులను ఒకచోట చేర్చి సేవాభావాన్ని చాటుతున్నాయి. ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జగన్నాథ్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, పరమేశ్ యాదవ్, శ్రీకాంత్ రెడ్డి, మురళి, జానీ, కుమార్, అప్పల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు..

మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో

ఘనంగా బతుకమ్మ సంబరాలు

సంప్రదాయబద్ధంగా బతుకమ్మలను పేర్చి వేడుకల్లో పాల్గొన్న మహిళలు, సిబ్బంది



మల్కాజిగిరి, అక్టోబరు 13 (ప్రజా కలం ప్రతినిధి): తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. మల్కాజిగిరి జోన్ కార్యాలయ పరిధిలోని మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన ఈ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగాయి. పూల పండుగ బతుకమ్మ సంబరాలతో కార్యాలయ ప్రాంగణం సందడిగా మారింది.

ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్, డిప్యూటీ కమిషనర్ జకియా సుల్తానా, వివిధ విభాగాల అధిపతులు, జోనల్ కార్యాలయం, మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. వారితో పాటు కమ్యూనిటీ ఆర్గనైజర్లు, స్వయం సహాయక బృందాల సభ్యులు, రిసోర్స్ పర్సన్లు, పట్టణ మహిళా సమాఖ్య సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై బతుకమ్మ వేడుకలను విజయవంతం చేశారు.

మహిళలు వివిధ రకాల రంగురంగుల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి కార్యాలయానికి తీసుకొచ్చారు. సంప్రదాయ పద్ధతిలో పూలను పేర్చి బతుకమ్మలను అలంకరించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతితో ముడిపడిన జీవన విధానానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను అందరూ కలిసి జరుపుకోవడం వేడుకలకు మరింత ప్రత్యేకతను తీసుకొచ్చింది.

ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ పండుగ సంబరాల్లో పాల్గొన్నారు. మహిళా సమాఖ్యలు, స్వయం సహాయక బృందాల సభ్యుల భాగస్వామ్యంతో కార్యక్రమం ఆహ్లాదకరంగా సాగింది. ఉద్యోగులు, మహిళా సంఘాల సభ్యులు ఒకే వేదికపై కలిసి సంప్రదాయ పండుగను జరుపుకోవడం ద్వారా కార్యాలయంలో పండుగ వాతావరణం నెలకొంది.

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో బతుకమ్మ వంటి పండుగలు కీలక పాత్ర పోషిస్తాయి. మహిళల ఐక్యతను, సామాజిక సమైక్యతను చాటిచెప్పే ఈ వేడుకల్లో మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు ఉత్సాహంగా పాల్గొని బతుకమ్మ సంబరాలను విజయవంతం చేశారు.



ఘనంగా బోనాల ఊరేగింపు

అమ్మవారి నామస్మరణతో మార్మోగిన రంగంపేట గ్రామం

భక్తిశ్రద్ధలతో పాల్గొన్న భక్తులు

మెదక్ అక్టోబర్ 13(ప్రజాకలం ప్రతినిధి) బోనాల పండుగ సందర్భంగా కొల్చారం మండలం రంగంపేట గ్రామంలో బోనాల ఊరేగింపు భక్తులు



ఘనంగా నిర్వహించారు. మహిళలు సంప్రదాయబద్ధంగా అలంకరించిన బోనాలను నెత్తిన ఎత్తుకొని అమ్మవారికి సమర్పించేందుకు ఊరేగింపులో పాల్గొన్నారు. భక్తులు అమ్మవారి నామస్మరణ చేస్తూ, డప్పు చప్పుళ్లు, మంగళవాయిద్యాలు పోతరాజుల విన్యాసాల నడుమ ఊరేగింపును ఉత్సాహంగా కొనసాగించారు. గ్రామంలోని ప్రధాన వీధుల గుండా సాగిన ఊరేగింపులో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పండుగ వాతావరణంతో గ్రామమంతా సందడిగా మారింది. గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని భక్తులు అమ్మవారిని ప్రార్థించారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన బోనాల ఉత్సవాలు గ్రామంలో ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి.

గీతంలో ఆవిష్కరణలపై శిక్షణ

-సంస్థాగత సమస్యలకు సృజనాత్మక పరిష్కారాలు

పటాన్‌చేరు, అక్టోబర్ 13(ప్రజా కలం) ప్రతినిధి

సంస్థాగత సవాళ్లకు వినూత్న పరిష్కారాలు కనుగొనే లక్ష్యంతో గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్‌లో నవంబర్ 26 నుంచి 28 వరకు మూడు రోజుల యాజమాన్య వికాస కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. వ్యాపార భాగస్వామ్య కేంద్రం ఆధ్వర్యంలో జరిగే ఈ శిక్షణలో రూపకల్పనాత్మక ఆలోచనలు, సమస్యల గుర్తింపు, నృజనాత్మక పరిష్కారాలు, నమూనాల తయారీ, పరీక్షలు, వినియోగదారుల అవసరాల విశ్లేషణ వంటి అంశాలపై అవగాహన కల్పించనున్నారు. సంస్థల్లో ఆవిష్కరణలు, సమన్వయం, మార్పును ప్రోత్సహించే నైపుణ్యాలను పెంపొందించడంపై ప్రత్యేక దృష్టి సారించనున్నారు. డాక్టర్ సుభేందు కుమార్ మిశ్రా, డాక్టర్ తపస్ బంధా సమన్వయకర్తలుగా వ్యవహరించనున్నారు. ఆసక్తి ఉన్నవారు 96500 89575 నంబరును సంప్రదించవచ్చు లేదా cbe@gitam.eduకు ఈ-మెయిల్ చేయవచ్చు..

శ్రీ సంతోషిమాత ఆలయంలో ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

- రాజమౌళి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదానం
- అమ్మవారికి ప్రత్యేక పూజలు - భక్తులకు అన్నప్రసాద వితరణ

గజ్వేల్, అక్టోబర్ 13 (ప్రజా కలం ప్రతినిధి):

సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని శ్రీ సంతోషిమాత ఆలయంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మంగళవారం అమ్మవారికి విశేష పూజలు,ప్రత్యేక అర్చనలు నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ గుంటుకు లక్ష్మీ శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాధిక శ్రీనివాస్ రెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్.సి.సంతోష్ మాట్లాడుతూ అన్నదానం మహాదానమని పేర్కొన్నారు.ప్రతి సంవత్సరం శ్రీ సంతోషిమాత ఆలయంలో విశేష పూజలు నిర్వహించడంతో పాటు,తమ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఒకరోజు అన్నదాన కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని ఆనవాయితీగా కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆలయంలో భక్తుల సందడి నెలకొంది.అమ్మవారి దర్శనం కోసం భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో పురోహితులు దేశపతి రాజశేఖర శర్మ, ఫ్రెండ్స్ ఫర్ యు అసోసియేషన్ సభ్యులు విష్ణువర్ధన్ రెడ్డి,బ్రాహ్మణపల్లి భిక్షపతి, కొమురవెల్లి ప్రవీణ్, ఆర్యవైశ్య సంఘం నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.





దుర్గామాత అమ్మవారి ఆశీస్సులు తీసుకున్న ఖైరతాబాద్ గణేష్ ఉత్సవ కమిటీ చైర్మన్ రాజకుమార్ ముదిరాజు, గుబ్బల లక్ష్మీనారాయణ

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) ఇంద్ర కిలాద్రి అసోసియేషన్ ఆధ్వర్యంలో సుభాష్ నగర్ లాస్ట్ బస్ స్టాప్ లో శ్రీశ్రీ దుర్గామాత పూజ మహోత్సవం సందర్భంగా దేవీ నవరాత్రులలో భాగంగా జరిగిన అన్నదాన కార్యక్రమంలో ఖైరతాబాద్ గణేష్ ఉత్సవ కమిటీ చైర్మన్ రాజకుమార్ ముదిరాజ్ సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ మరియు విగ్రహ దాత శివశంకర్ దుర్గామాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించారు. ఈకార్యక్రమంలో కమిటీ సభ్యులు కృష్ణవేణిరెడ్డి, శ్రీలక్ష్మిరెడ్డి, శశికళ రెడ్డి, ప్రసన్న, కామనాయుడు, రామ్మోహన్ రెడ్డి, విజయలక్ష్మి, కుమారి, జ్యోతి, లక్ష్మి, సంతోష్, కుమార్, మహేష్, హరి, బాలకృష్ణ, సాదు, శివ భక్తులు పాల్గొన్నారు.

బడంగ్‌పేట్ డివిజన్ నూతన బీజేపీ అధ్యక్షుడిగా పవన్ కుమార్ పటేల్ నియామకం

- పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా -పవన్ కుమార్ పటేల్

మహేశ్వరం, అక్టోబర్ 13 (ప్రజా కలం)

మహేశ్వరం నియోజకవర్గం, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని బడంగ్‌పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడిగా పవన్ కుమార్ పటేల్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా పవన్ కుమార్ పటేల్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో బడంగ్‌పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన పార్టీ పెద్దలకు, చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర రెడ్డికి, రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ కి, మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్ అందెల శ్రీరాములకి, అలాగే బడంగ్‌పేట్, నాదెర్గుల్, బాలాపూర్ డివిజన్ల బీజేపీ నాయకులకు, జిల్లా నాయకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తనకు అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తిస్తూ, బీజేపీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని, బడంగ్‌పేట్ డివిజన్‌లో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతానని ఆయన తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రజలకు మరింత చేరువవుతూ పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని స్పష్టం చేశారు.



జిల్లెలగూడ 60వ డివిజన్ సాయి నగర్‌లో ఇందిరమ్మ చీరల పంపిణీ

మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్దపీట

మాజీ కార్పొరేటర్ గజ్జల రామచందర్

మహేశ్వరం , అక్టోబర్ 13, (ప్రజా కలం)

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు, మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి సూచనలతో జిల్లెలగూడ 60వ డివిజన్ పరిధిలోని సాయి నగర్‌లో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ కార్పొరేటర్, రంగారెడ్డి జిల్లా



కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు గజ్జల రామచందర్ మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళల సంక్షేమం, ఆర్థిక స్వావలంబన, సాధికారతకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. మహిళల గౌరవాన్ని పెంపొందించడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌పీలు జి. కవిత, ఎస్. హైమావతి, కె. పద్మ, డ్వాక్రా సంఘం అధ్యక్షురాళ్లు ఎస్. గంగమ్మ, ఎస్. శోభారాణి, సంఘ సభ్యురాలు ఎస్. పుష్పమ్మ, కె. లావణ్యతో పాటు డ్వాక్రా సంఘాల సభ్యులు, స్థానిక మహిళలు పాల్గొన్నారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఇందిరమ్మ చీరలను స్వీకరించారు.

ఢిల్లీలోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశంలో పాల్గొన్న డీసీసీ అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి

మహేశ్వరం, అక్టోబర్ 13,(ప్రజా కలం)

ఢిల్లీలోని ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి నివాసంలో జరిగిన ప్రత్యేక సమావేశంలో రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి గారు పాల్గొన్నారు. ఇటీవల ఏఐసీసీ పిలుపు మేరకు చేపట్టిన నిరసన మార్చ్ అత్యంత విజయవంతం కావడంతో, ఈ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, డీసీసీ, సీడీసీసీ అధ్యక్షులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు సుదీర్ఘంగా చర్చించారు. భవిష్యత్ కార్యాచరణ, పార్టీ బలోపేతం, ప్రజా సమస్యలపై పోరాటాలకు సంబంధించి పలు కీలక సూచనలు, మార్గదర్శకాలు చేశారు.





ప్రజలకు మెరుగైన వసతులు కల్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలి:ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

130 – సుభాష్ నగర్ డివిజన్ “వాసు లేఔట్” కాలనీలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ పాదయాత్ర నిర్వహించారు.

ఈసందర్భంగా కాలనీలో విద్యుత్ తీగలు ప్రమాదకరంగా ఉన్నాయని, పారిశుద్ధ్య నిర్వహణ సరిగా లేదని, మౌళిక వసతులను మెరుగు పరిచాలని కాలనీ వాసులు ఎమ్మెల్యేని కోరారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ మాట్లాడుతూ... సుభాష్ నగర్ వాసు లే ఔట్ లో గతంలో ఎన్నో రకాల మౌలిక వసతులను కాలనీ అభివృద్ధికి అనుగుణంగా అభివృద్ధి పరిచామని, నూతనంగా ఏర్పాటైన కొన్ని గల్లీలో త్రాగునీటి సరఫరా, సీసీ రోడ్లు వంటి మౌలిక వసతులను పూర్తిస్థాయిలో అభివృద్ధి పరుస్తామన్నారు.

కాలనీలో ప్రజలకు ప్రమాద భరితంగా ఉన్న విద్యుత్ తీగలను వెంటనే మార్చాలని, అదేవిధంగా దోమల బెడదను నివారించేందుకు క్రమం తప్పకుండా ఫాగింగ్ చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ ఉప కమీషనర్ లావణ్య, వివిధ విభాగాల అధికారులు, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు బలరాం రెడ్డి, ఇస్మాయిల్, గుబ్బాల లక్ష్మీ నారాయణ, కోలా శ్రీకాంత్, నరన్వతి ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు పద్మలతారెడ్డి, కాలనీ వాసులు భాస్కర్ రెడ్డి, హరీష్, రమణయ్య, రాంబాబు, శ్రీనివాస్, యోగేష్, ఆది నారాయణ, భాస్కర్ రావు, వెంకటేష్, వందన, స్వాతి, నిత్య, లక్ష్మీ, వసంతలు పాల్గొన్నారు.

ఇండియా కూటమి ఆధ్వర్యంలో సర్ వ్యతిరేక నిరసన

పాల్గొన్న యూత్ కాంగ్రెస్ నాయకులు చేగూరి వంశీ రాజ్

వలిగొండ అక్టోబర్ 13 ప్రజాకలం:ఓటర్ల సవరణ ప్రక్రియలో అక్రమాలపై



జవాబుదారీతనం కోరుతూ, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఇండియా కూటమి ఆధ్వర్యంలో న్యూఢిల్లీలో చేపట్టిన సర్ వ్యతిరేక నిరసన కార్యక్రమంలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డితో కలిసి చేగూరి వంశీ రాజ్ నిరసనలో పాల్గొని ఓటర్ల హక్కుల పరిరక్షణ,ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు తమ సంఘీభావాన్ని ప్రకటించారు.ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమని,ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో విశ్వాసం నిలబెట్టేందుకు పారదర్శకత, జవాబుదారీతనం అవసరమని నిరసన కార్యక్రమంలో పాల్గొన్న అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ బట్టు సందీప్,ఎన్ఎస్ యుఐ భువనగిరి అసెంబ్లీ అధ్యక్షుడు గొల్లపల్లి వినయ్,యూత్ కాంగ్రెస్ నాయకులు నారగోని మురళి,తదితరులు పాల్గొన్నారు.

ట్రూ అప్ చార్జీల పెంపును ఉపసంహరించుకోవాలి

రైతులకు 24 గంటల విద్యుత్.. కోతలు లేకుండా నాణ్యమైన సరఫరా చేయాలి

కోమటిరెడ్డి చంద్రారెడ్డి సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు

బీబీనగర్, అక్టోబర్ 13 (ప్రజాకలం) రాష్ట్రంలో ప్రజలపై ట్రూ–అప్ చార్జిల రూపంలో భారం మోపే విధంగా విద్యుత్ చార్జిల పెంపు నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో బీబీనగర్ కరెంట్ ఏఈ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం ఏఈ మనోహర్ రెడ్డికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. చంద్రారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి డిస్కంలకు 7,635 కోట్లు ట్రూ–అప్ చార్జిల పేరుతో నష్టాలను పూడ్చుకునేందుకు అదనపు వసూళ్ల రూపంలో 2026 నవంబర్ నెలలో యూనిట్ కు 30 పైసలు డిసెంబర్ నెల బిల్లు నుండి 50 పైసల చొప్పున పెంచాలని డిస్కంలు నిర్ణంచడం, సామాన్య మధ్య తరగతి ప్రజల నడ్డివిరచడమేనని ఈ పెంపు నిర్ణయాన్ని ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే పెట్రోల్, డీజిల్, గ్యాస్ తో పాటు నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగి ప్రజలు అల్లాడుతుంటే మరోవైపు కరెంట్ చార్జిల పెంపుతో వారి బ్రతుకులు మరింత భారంగా మారుతాయని అన్నారు. ప్రభుత్వ శాఖల నుండి డిస్కంలకు రావలసిన బకాయిలను రాబట్టడంలో విఫలమైన ప్రభుత్వం, అబారాలను ప్రజల మీదకు నెట్టడం సరికాదని తక్షణమే యూనిట్ల మీద అదనపు విద్యుత్ చార్జిల పెంపు ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని, కరెంట్ కోతలు లేకుండా నాణ్యమైన విద్యుత్ అందించాలని డిమాండ్ చేశారు, జిల్లావ్యాప్తంగా కరువు ఛాయలు స్పష్టంగా కనిపిస్తున్న ప్రభుత్వం మాత్రం రైతుల సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆయన తీవ్రంగా విమర్శించారు వర్షాలు లేక పంటలు దెబ్బతింటున్న సమయంలో కనీసం బావులు బోర్ల కింద సాగు చేసుకుంటున్న రైతులకైనా నిరంతర విద్యుత్ అందించి పంటలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు వ్యవసాయానికి అవసరమైన సమయంలో విద్యుత్ కోతలు విధించడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు బోర్ల కింద నాట్లు వేసిన రైతులకు సక్రమంగా విద్యుత్ సరఫరా కాకపోవడంతో నీరు అందక నాటుపెట్టిన వరి పొలాలు కళ్ళముందే ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కరెంటు ఎప్పుడు వస్తుందో పోతుందో తెలియక రైతులు రాత్రింబవళ్లు పొలాల వద్ద పడికాపులు రాయాల్సిన పరిస్థితి నెలకొందన్నారు.

కరువు పరిస్థితుల్లో రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం తక్షణమే ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు వ్యవసాయానికి 24 గంటల నిరంతర విద్యుత్ తో పాటు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని ట్రాన్స్ఫార్మర్లు విద్యుత్ లైన్ల సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు పంటలు చేతికొచ్చే దశలో విద్యుత్ కోదలతో రైతులు నష్టపోవడం అత్యంత బాధాకరమన్నారు ఇప్పటికీ కరెంటు నీటి కొరత కారణంగా ఎండిపోయిన పంటలను ప్రభుత్వం వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలించి సర్వే చేయాలని డిమాండ్ చేశారు ఎండిపోయిన ప్రతి ఎకరా పంటకు రూ,30 వేలు ఇతర పంటలకురూ ,20 వేలు చొప్పున నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని కోరారు కరువు ప్రభావిత గ్రామాలను గుర్తించి ప్రత్యేక



గ్రంథాలతో పంట నష్టం అంచనా వేయాలని తాగునీరు పశువులకు నీరు పశుగ్రాసం వంటి అత్యవసర ఏర్పాట్లు చేపట్టాలని అన్నారు

రైతులు అప్పులు చేసి సాగు పెట్టుబడును పెట్టారని పంటలు ఎండిపోతే వారి కుటుంబాల జీవనమే సంక్షోభంలో పడుతుందని తెలిపారు రైతులను ఆదుకుంటామని ప్రకటనలు చేయడం కాకుండా ప్రభుత్వం వెంటనే క్షేత్రస్థాయిలోకి వచ్చే పరిస్థితిలను పరిశీలించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బండారు శ్రావణ్ కుమార్, పట్టణ కార్యదర్శి బండారు శ్రీరాములు, మండల కమిటీ సభ్యులు రేను రామచంద్రారెడ్డి, పొట్ట యాదమ్మ, మేకల బాబు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, మందకిరణ్, పంజాల జంగయ్య, ఆకునూరి రాజమౌళి, గోవిందు నాయక్,తదితరులు పాల్గొన్నారు

కార్మిక హక్కుల పరిరక్షణకై పోరాడే ఏకైకసంఘం ఏఐటీయూసీ

- ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ

- వలస కార్మికులపై భవిష్యత్తులో ఉద్యమాలు7 నిర్వహిస్తాం

- రాష్ట్ర కార్యదర్శి పానుగంటి పర్వతాలు

మహేశ్వరం, అక్టోబర్ 13, (ప్రజా కలం)

కందుకూరు మండల కేంద్రంలో ఏఐటియుసి కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా ర్యాలీ,బహిరంగ సభ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి అధ్యక్షత కొమ్మగళ్ళ రాజు వహించారు. ఈ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరసింహ మాట్లాడుతూ కార్మిక హక్కుల పరిరక్షణ కోసం పోరాడే ఏకైక కార్మిక సంఘం ఏఐటియుసి అని తెలిపారు. ఏఐటియుసి కందుకూరు మండలం నూతన కార్యాలయాన్ని రాష్ట్ర కార్యదర్శి పానుగంటి పర్వతాలు జిల్లా ప్రధాన కార్యదర్శి దత్తు నాయక్ తో కలిసి ఆయన ప్రారంభించారు. ఏఐటీయూసీ జెండా ఆవిష్కరణ రాష్ట్ర కార్యదర్శి పానుగంటి పర్వతాల ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో వారు మాట్లాడుతూ కార్మికుల కనీస వేతనాలు. ఈ ఎస్ ఐ పి ఎఫ్ బోన స్ చట్టాల అమలు కోసం నిరంతరం పోరాడే కార్మిక సంఘం ఏఐటీయూసీ అని వారు తెలిపారు. ఫ్యూచర్ సిటీ ప్రాంతం దినదిన అభివృద్ధి అవుతున్న ప్రాంతమని ఇక్కడ బహుళ అంతస్తుల నిర్మాణాలు అంతర్జాతీయ పరిశ్రమలు వస్తున్నందున ఈ ప్రాంతంలో వలస కార్మికుల సంఖ్య గణనీయంగా ఉందని వీరి సమస్యల పరిష్కారం కోసం ఏఐటియుసి నాయకత్వం నిరంతరం అందుబాటులో ఉండి ఉద్యమాలు నిర్వహించాలని వారు సూచించారు. కార్మిక కార్యాలయం కార్మికులకు అందుబాటులో ఉండి నాయకులు నిరంతరం ఆఫీస్ నుండి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా కార్మికులకు ఎదురయ్యే సమస్యల పరిష్కారం కోసం నాయకత్వం నిరంతరం కృషి చేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బి.దత్తు నాయక్, జిల్లా కార్యవర్గ సభ్యులు దేవేందర్ గౌడ్, ఏఐటియుసి కందుకూరు మండల అధ్యక్ష కార్యదర్శులు యాదగిరి, ప్రవీణ్, బ్రహ్మచారి, రవన్న, జంగయ్య సాంసంగ్ పప్పు, శివ రాజు రమేష్ రాకేష్ కవిత శాంతి తదితరులు పాల్గొన్నారు.




రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో చల్లగా ఉండాలి

- సూర్యగిరి ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకున్న రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి

మహేశ్వరం, అక్టోబర్ 13, (ప్రజా కలం)

తుక్కుగూడ డివిజన్ రావిర్యాలలో జరుగుతున్న దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం నాడు శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ తల్లిని రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు, తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రెడ్డిగళ్ల రత్నం, ఆలయ ఈవో మోహన్ రావు, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రెటరీ రెడ్డిగళ్ల అజయ్, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు చింతకింది నవీన్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, పులిజాల రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



తల్లిదండ్రుల జ్ఞాపకార్థం మేరకు గ్రామపంచాయతీ కార్మికులకు దసరా వస్త్రాలు కానుకలు

-ఉపసర్పంచ్ చిలుకల సంతోష్ యాదవ్

భూదాన్ పోచంపల్లి అక్టోబర్ 13 (ప్రజా కలం)

దసరా పండుగను పురస్కరించుకొని శివారెడ్డి గూడెం గ్రామ ఉపసర్పంచ్ చిలుకల సంతోష్ యాదవ్ తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం మేరకు గ్రామపంచాయతీ కార్మికులకు దసరా వస్త్రలను కానుకలను పంపిణీ చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి



మండలం శివ రెడ్డిగూడెం గ్రామం ఉప సర్పంచ్ చిలకల సంతోష్ యాదవ్ సేవ భావంతో ముందుకొచ్చి తమ గ్రామపంచాయతీలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు దసరా పండుగ సందర్భంగా తనకు తోచినంత సహాయం చేయాలని ముందుకు వచ్చి వాళ్లకు తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం మేరకు పండుగ వేళ కార్మికుల కుటుంబాల్లో ఆనందాన్ని నింపాలనే ఉద్దేశంతో వస్త్ర కానుకలను అందజేయడం సంతోషంగా ఉందని అన్నారు.సమాజంలో ప్రతి ఒక్కరూ సేవాభావంతో ముందుకు వచ్చి, గ్రామ అభివృద్ధిలో భాగస్వాములైన కార్మికులను గౌరవించాలని అని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొక్క మల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉప్పునూతల వెంకటేష్ యాదవ్, మార్కెట్ చైర్మన్, వార్డు సభ్యులు, గ్రామ కార్యదర్శి, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

తల్లి, కుమారుడి అదృశ్యం.. కేసు నమోదు

బీబీనగర్, అక్టోబరు 13 (ప్రజాకలం): తొమ్మిదేళ్ల కుమారుడితో కలిసి కూరగాయలు కొనుగోలు చేసేందుకు వెళ్లిన ఓ మహిళ అదృశ్యమైన ఘటన మండల కేంద్రంలోని కొండమడుగులో చోటు చేసుకుంది.



పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వనపర్తి జిల్లా కొత్తకోట మండలం పామాపురానికి చెందిన ఇరుగదినిల్లా రాములమ్మ (25) కుటుంబ కలహాల నేపథ్యంలో భర్త ఈశ్వర్‌రెడ్డికి దూరంగా ఉంటోంది. కుమారుడు నానితో కలిసి కొండమడుగు బ్రిడ్జి సమీపంలో నివసిస్తోంది. ఈ నెల 6న సాయంత్రం 6 గంటలకు కుమారుడిని వెంటబెట్టుకుని కూరగాయలు కొనేందుకు మార్కెట్‌కు వెళ్లింది. అప్పటి నుంచి ఇద్దరూ తిరిగి రాలేదు. బంధువులు చుట్టుపక్కల ప్రాంతాల్లో వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో మహిళ సోదరుడు రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. తల్లి, కుమారుడి ఆచూకీ ఎవరికైనా తెలిస్తే బీబీనగర్ పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

శరన్నవరాత్రి మహోత్సవాలకు ఆహ్వానం

పీఏసీఎస్ చైర్మన్ పొట్లోళ్ల శ్యామ్ గౌడ్‌కు ఆహ్వాన పత్రిక అందజేత

బీబీనగర్, అక్టోబర్ 13 (ప్రజాకలం): మండల పట్టణ కేంద్రంలోని




హారిక స్కూల్ వద్ద, వేణుగోపాలస్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించనున్న శ్రీశ్రీశ్రీ శరన్నవరాత్రి మహోత్సవాలకు హాజరుకావాలని మంగళవారం పీఏసీఎస్ చైర్మన్ పొట్లోళ్ల శ్యామ్ గౌడ్‌ను ఉత్సవ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు.

దుర్గామాత అమ్మవారి ఆశీస్సులు తీసుకున్న ఖైరతాబాద్ గణేష్ ఉత్సవ కమిటీ చైర్మన్

రాజకుమార్ ముదిరాజు, గుబ్బల లక్ష్మీనారాయణ

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) ఇంద్ర కిలాద్రి అసోసియేషన్ ఆధ్వర్యంలో సుభాష్ నగర్ లాస్ట్ బస్ స్టాప్ లో శ్రీశ్రీ దుర్గామాత పూజ మహోత్సవం సందర్భంగా దేవీ నవరాత్రులలో భాగంగా జరిగిన అన్నదాన కార్యక్రమంలో ఖైరతాబాద్ గణేష్ ఉత్సవ కమిటీ చైర్మన్ రాజకుమార్ ముదిరాజ్ సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ మరియు విగ్రహ దాత శివశంకర్ దుర్గామాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించారు. ఈకార్యక్రమంలో కమిటీ సభ్యులు కృష్ణవేణిరెడ్డి, శ్రీలక్ష్మిరెడ్డి, శశికళ రెడ్డి, ప్రసన్న, కామనాయుడు, రామ్మోహన్ రెడ్డి, విజయలక్ష్మి, కుమారి, జ్యోతి, లక్ష్మి, సంతోష్, కుమార్, మహేష్, హరి, బాలకృష్ణ, సాదు, శివ భక్తులు పాల్గొన్నారు.



నీలం మధుకు ఎమ్మెల్సీ ఇవ్వాలి

: ముదిరాజ్ మహాసభ డిమాండ్

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) అక్టోబర్ 13:

గవర్నర్ కోటాలో ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన ప్రముఖ నాయకులు నీలం మధు ముదిరాజ్ గారికి ఎమ్మెల్సీ పదవి ఇచ్చి, చట్టసభల్లో తగిన గౌరవం కల్పించాలని బాల్కొండ నియోజకవర్గ ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు జక్కం అశోక్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. నీలం మధు నాయకత్వానికి ముదిరాజ్ సామాజిక వర్గంతో పాటు యువత సైతం పూర్తి స్థాయిలో మద్దతుగా నిలుస్తోందని ఆయన తెలిపారు.



బాల్కొండ నియోజకవర్గంలోని ముదిరాజ్ సామాజిక సంఘాలు మరియు యువతతో జక్కం అశోక్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సామాజికంగా, రాజకీయంగా ఎంతో ప్రాధాన్యత ఉన్న ముదిరాజ్ వర్గానికి ప్రభుత్వంలో పెద్దపీట వేయాల్సిన అవసరం ఉందన్నారు. నీలం మధు ముదిరాజ్ గారికి ఎమ్మెల్సీ పదవి ఇవ్వడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ సామాజిక వర్గానికి న్యాయం చేయాలని పత్రికా ముఖంగా విజ్ఞప్తి చేశారు.

ముదిరాజ్ సామాజిక వర్గ సమస్యలను పరిష్కరించి, వారికి న్యాయం చేయాలని కోరుతూ త్వరలోనే ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారిని కలిసి వినతిపత్రం (మెమోరాండం) సమర్పించనున్నట్లు జక్కం అశోక్ వెల్లడించారు. నీలం మధు ముదిరాజ్ గారి సమర్థవంతమైన నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి, బలోపేతానికి తామంతా అంకితభావంతో కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు.

కంటేశ్వర్ రైల్వే అండర్‌పాస్ మూసివేత

16 నుండి 45 రోజుల పాటు ట్రాఫిక్ ఆంక్షలు

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) అక్టోబర్ 13

నిజామాబాద్ నగరంలోని కంటేశ్వర్ రైల్వే అండర్‌పాస్ మార్గంలో ప్రయాణించే వాహనదారులకు ముఖ్య గమనిక. దక్షిణ మధ్య రైల్వే డబుల్ ట్రాక్ పనుల విస్తరణలో భాగంగా ఈ నెల 16వ తేదీ (శుక్రవారం) ఉదయం నుండి సుమారు 45 రోజుల పాటు అండర్‌పాస్ ఒకవైపు పూర్తిగా మూసివేయబడుతుందని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ఐ.పీ.ఎస్., ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్టీఆర్ చౌరస్తా వైపు నుండి జెడ్పి చౌరస్తా మరియు కంటేశ్వర్ బైపాస్ వెళ్లే దారిలో ఈ ఆంక్షలు అమలులో ఉంటాయని, నగర ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ప్రత్యామ్నాయ మార్గాలను ఏర్పాటు చేసినట్లు సీపీ పేర్కొన్నారు.

మార్చబడిన ట్రాఫిక్ రూట్లు ఇవే:

నగరంలోనికి వచ్చే వాహనాలు: ఆర్మూర్, నిర్మల్, అదిలాబాద్, కరీంనగర్, కామారెడ్డి, హైదరాబాద్ వైపు నుండి నిజామాబాద్ పట్టణంలోనికి వచ్చే వాహనాలు కంటేశ్వర్ బైపాస్, మీసేవ కంటేశ్వర్ మీదుగా.. ఇప్పటికే పనులు పూర్తయిన ఒకవైపు అండర్ పాస్ గుండా ఎన్టీఆర్ చౌరస్తా చేరుకోవాలి. అక్కడ నుండి కుడి వైపునకు తిరిగి రైల్వే స్టేషన్ ముందరి భాగం గుండా బస్టాండ్‌కు చేరుకోవచ్చు.

నగరం నుండి బయటకు వెళ్లే వాహనాలు: నిజామాబాద్ నుండి ఆర్మూర్, కరీంనగర్, అదిలాబాద్, నిర్మల్, కామారెడ్డి, హైదరాబాద్ వైపు వెళ్లే వాహనాలు దేవీ రోడ్డు రైల్వే ఫ్లై ఓవర్ ఉపయోగించి దుబ్బ శివాజీ స్టాచ్యూ, దుబ్బ రోడ్ మీదుగా ప్రయాణించాలి. దుబ్బా చౌరస్తా మహాలక్ష్మి టెంపుల్ వద్ద ఎడమ వైపునకు తిరిగి ఖానాపూర్ చౌరస్తా చేరుకోవచ్చు. లేదా మహాలక్ష్మి టెంపుల్ నుండి నేరుగా కాలేజ్ "ఖ" టర్న్ దాకా వెళ్లి బైపాస్ మీదుగా కంటేశ్వర్ ణ.ూా చౌరస్తాకు చేరుకోవచ్చు.



హైదరాబాద్, కామారెడ్డి వెళ్లే ఇతర వాహనాలు: ఎన్టీఆర్ చౌరస్తా, కోర్ట్ చౌరస్తా, పులాంగ్ చౌరస్తా నుండి మాధవ నగర్ రైల్వే గేట్ దాటుతూ మాధవ నగర్ బైపాస్ ద్వారా హైదరాబాద్ రోడ్డుకు వెళ్లవచ్చు.

బోధన్, బాన్సువాడ, వర్ని మార్గాలు: ఈ మార్గాల్లో వెళ్లే వాహనదారులు ఎలాంటి మార్పులు లేకుండా యధావిధిగా పాత రూట్లలోనే ప్రయాణించవచ్చు.

సుమారు 45 రోజుల పాటు జరిగే ఈ అభివృద్ధి పనులకు నగర ప్రజలు, వాహనదారులు సహకరించి, పోలీస్ శాఖ సూచించిన ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా తమ ప్రయాణాలను సాగించాలని పోలీస్ పి.ఆర్.ఓ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

అత్యవసర హెల్ప్‌లైన్ నంబర్లు:
ఆర్టీసీ కంట్రోల్ రూమ్: 9959226022
పోలీస్ కంట్రోల్ రూమ్: 8712659700, 08462-226090
ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ SHO: 8712659842

వేల్పూర్‌లో ఘనంగా కిశోర బాలికల బతుకమ్మ సంబరాలు

పూలలోని ఔషధ గుణాలను వివరించిన ఏపిఎం మాణిక్యం

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) అక్టోబర్ 13 :

వేల్పూర్ మండల కేంద్రంలో కిశోర బాలికల బతుకమ్మ పండుగ వేడుకలు మంగళవారం అత్యంత వైభవంగా జరిగాయి. మహిళా సమాఖ్య సీసీ మార్వాడి రాధా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సంబరాలలో బాలికలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని, ప్రకృతి సిద్ధమైన పూలతో బతుకమ్మలను అందంగా పేర్చారు. అనంతరం సాంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ కోలాహలంగా గడిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వేల్పూర్ ఏపిఎం మాణిక్యం మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ కేవలం ఒక వేడుక మాత్రమే కాదని, దీని వెనుక ఎన్నో ఆరోగ్య రహస్యాలు మరియు ఔషధ గుణాలు దాగి ఉన్నాయని అన్నారు. ఏటా బతుకమ్మను పేర్చడానికి వాడే రంగురంగుల అడవి పూలలో అద్భుతమైన వైద్య గుణాలు ఉన్నాయని ఆయన వివరించారు.

పూలలోని ఔషధ గుణాలు ఇవే..

– బంతి పువ్వు: ఈ పూల రసం కీటకాల కాటు నుంచి త్వరితగతిన ఉపశమనం కలిగిస్తుంది.

– తంగేడు పువ్వు: తంగేడులో ఉన్న యాంటీ బ్యాక్టీరియా గుణాలు రక్తాన్ని శుద్ధి చేసి, చర్మ వ్యాధులు రాకుండా అడ్డుకుంటాయి.

– గునుగు పువ్వు: శరీరంలోని అధిక వేడిని తగ్గించి, విష ప్రభావాన్ని



హరిస్తుంది.

– జిల్లేడు పువ్వు: ఇవి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాకుండా, జీర్ణక్రియ రేటును పెంచుతాయి.

–బతుకమ్మ దీపం: బతుకమ్మపై వెలిగించే వెలుగుల దీపం నుండి వచ్చే పొగ ఇళ్లలోని దోమలు, హానికర క్రిమికీటకాలను పారద్రోలుతుంది.

బతుకమ్మలను చెరువులలో నిమజ్జనం చేయడం వల్ల ఆయా పూలలోని ఔషధ గుణాలు నీటిలో కలిసి, నీరు శుద్ధి అవుతుందని, తద్వారా సమాజానికి ఎంతో మేలు జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ వేడుకను విజయవంతం చేసిన కిశోర బాలికలను, మహిళలను అధికారులు అభినందించారు. కార్యక్రమంలో వీఓఏలు కవిత, మనోరంజని, స్థానిక కిశోర బాలికలు మరియు మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

పోలీస్ అధికారిగా శాంతిభద్రతలను కాపాడుతూనే, మరోవైపు సాహిత్య రంగంలో విశేష కృషి చేస్తున్న తోగర్ల సురేష్ (కవి రాజా పాలెం)ను సాహితీవేత్తలు ఘనంగా సన్మానించారు.

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) అక్టోబర్ 13:

యశస్వినీ సాహితీ సమితి (ఆర్మూర్), లయన్స్ క్లబ్ ఆఫ్ బాల్కొండ సంయుక్త సౌజన్యంతో నిర్వహించిన 'అభిజ్ఞ' దీర్ఘకావ్య గ్రంథావిష్కరణ మహోత్సవం, సాహిత్య సదస్సులో ఈ సత్కార కార్యక్రమం వైభవంగా జరిగింది. ఇందల్వాయి పోలీస్‌స్టేషన్‌లో సబ్‌ఇన్‌స్పెక్టర్‌గా (ఎస్సై) విధులు నిర్వహిస్తూ, సమాజానికి ఆయన అందిస్తున్న సేవలను గుర్తిస్తూ నిర్వాహకులు ఈ గౌరవాన్ని అందించారు.

ఈ కార్యక్రమంలో ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ ఓం ప్రకాశ్ అవధాని, నిజామాబాద్ కవన కిరీటి కాసర్ల నరేష్ తదితరులు పాల్గొని కవి రాజా పాలెంను నిండు సభలో దుశ్శాలువాతో సత్కరించి, మెమెంటోను అందజేశారు.

ఈ సందర్భంగా సన్మాన గ్రహీత, సబ్‌ఇన్‌స్పెక్టర్ సురేష్ మాట్లాడుతూ.. సాహిత్య రంగంలో ఎంత ఎదిగినా ఒదిగి ఉండటమే నిజమైన కవికి గుర్తింపు అని పేర్కొన్నారు. అనంతరం నిర్వాహకులకు తన సాహిత్య ధోరణిలోనే కృతజ్ఞతలు తెలుపుతూ... "తాను పండితుడిని కానని, పామరుడిని కానని, ఇప్పుడే పలక బలపం పట్టిన పసిపాపలాంటి



వాడినని.. ఈ సన్మానం తనకు అలంకారమే గానీ గొప్పలకు పోనని" వినమ్రంగా చదివిన కవిత సభలోని సాహితీప్రియులను విశేషంగా ఆకట్టుకుంది. కవులకు, సాహిత్యానికి ప్రోత్సాహం అందిస్తూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని సభలో పాల్గొన్న పలువురు వక్తలు కొనియాడారు.

పద్మశాలి సంస్థలో పద్మశాలి కవులచే "బాబాసాహెబ్ డైరీ" ఆవిష్కరణ

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) అక్టోబర్ 13:

ఇటీవల, పద్మశాలి మిత్ర మండలి, ముంబై భారతి (ఎం.బి) ఆధ్వర్యంలో తెలుగు హిందీ ఇంగ్లీషు 3భాషా లోగల "బాబాసాహెబ్ డైరీ" పుస్తకాల ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా ఎం.బి వ్యవస్థాపక అధ్యక్షులు, కవి రచయిత డాక్టర్ అంబల్ల జనార్ధన్ మాట్లాడుతూ అంబేడ్కర్ ఒక విజ్ఞాన ఖని, ఆయన జ్ఞానతృష్ణ అపారమని



కొనియాడారు. ఎం.బి కన్వీనర్, కవి నడిమెట్ల ఎల్లప్ప మాట్లాడుతూ మలేషియాలో నివాసమున్న పామిరెడ్డి సుధీర్ రెడ్డి "కస్తూరి విజయం" ప్రచురణ సంస్థచే వందకు పైగా పుస్తకాలను ప్రచురించి, తెలుగు భాషకు సేవ చేస్తున్నారన్నారు. సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ప్రొ. జి.వి రత్నాకర్ రాసిన డైరీ లను అంబేడ్కర్ కర్మభూమిలో ఆవిష్కరించడం సంతోషంగా ఉందన్నారు. ముంబై తెలంగాణ బహుజన ఫోరం (ఎంటిబిఎఫ్) నేత మూలనివాసి మాలజీ మాట్లాడుతూ నేడు దేశవ్యాప్తంగా జైభీం నినాదం మారుమోగుతున్న తరుణంలో బాబాసాహెబ్ డైరీ పద్మశాలి సంస్థలో పద్మశాలి కవులు ఆవిష్కరించడం మంచి పరిణామన్నారు. బహుజన సంస్థ అధ్యక్షులు దేవానంద్ నాగేళ్ల "అంబేడ్కర్ చలవ వల్లనే మాలాంటి వారు అభివృద్ధి చెందామ" న్నారు. ప్రముఖులు పి.నాగేశ్వరరావు, మండలి ట్రస్టీ చైర్మన్ తుమ్మ సత్యభాను, జీ.ఎస్ గద్దె వెంకటేష్ వందన సమర్పణ చేశారు. ఎంటిబిఎఫ్ నాయకులు సామల లక్ష్మణ్ యాదవ్, ఎల్డీ రఘునాథ్ పద్మశాలి, శ్రీనివాస్ చారి, భీంరత్న మాలజీ, కె.గంగాధర్ మాలజీ పాల్గొన్నారు.

దుర్గమాతకు ప్రత్యేక పూజలు.. భక్తులకు అన్నప్రసాదం

అన్నపూర్ణాదేవికి అర్చనలు

దుర్గామాత ఉత్సవాల్లో పాల్గొన్న గోలి ప్రణీత పింగల్‌రెడ్డి

బీబీనగర్, అక్టోబర్ 13 (ప్రజాకలం): బీబీనగర్ ప్రజలందరిపై దుర్గామాత ఆశీస్సులు ఉండాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు గోలి పింగల్‌రెడ్డి ఆకాంక్షించారు. మండల కేంద్రంలోని



శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ ప్రాంగణంలో శ్రీ దుర్గామాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం అన్నపూర్ణాదేవి అలంకారంలో ఉన్న అమ్మవారిని మాజీ ఎంపీపీ, జడ్పీటీసీ గోలి ప్రణీత పింగల్‌రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాలలో భాగంగా భక్తిశ్రద్ధలతో పూజిస్తూ అమ్మవారి కృపాకటాక్షాలు బీబీనగర్ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ఆ అమ్మవారిని కోరుకున్నానన్నారు. అనంతరం వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈకార్యక్రమంలో బీబీనగర్ సర్పంచి పంజాల శ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు కాసుల ఆంజనేయులుగౌడ్, టంటం రాఘవేందర్, పెరబోయిన బస్వరాజ్, పంజాల వెంకటేష్‌గౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్ ఉప్పాలంచి శ్రీకాంత్, వార్డు సభ్యులు, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అన్నపూర్ణ అలంకరణలో దుర్గామాతకు ప్రత్యేక పూజలు

మాజీ ఎంపీపీ యార్కల సుధాకర్ గౌడ్

బీబీనగర్, అక్టోబర్ 13 (ప్రజాకలం): మండలంలోని నెమరుగోముల గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయం, బంగారు మైసమ్మ దేవాలయం వద్ద నిర్వహిస్తున్న దేవీ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మంగళవారం అన్నపూర్ణ అలంకరణలో దర్శనమిచ్చిన దుర్గామాతను మాజీ ఎంపీపీ యార్కల సుధాకర్ గౌడ్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. నవరాత్రి ఉత్సవాలను సంప్రదాయబద్ధంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.



తిరుమల గ్రూపు ఆధ్వర్యంలో ఘనంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు





హైదరాబాద్,
అక్టోబర్ 13 (ప్రజా కలం ప్రతినిధి)

ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ తెలంగాణ రాష్ట్ర తిరుమల గ్రూపు ఆధ్వర్యంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రారంభ పూజా కార్యక్రమంలో మహాసభ గ్లోబల్ సలహాదారులు కౌటికె విఠల్, కౌటికె కావ్య దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తిరుమల గ్రూపు సభ్యులు తమ కుటుంబాలతో కలిసి ఉత్సవాల్లో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్యవైశ్య ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి, మాజీ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్, ఐవీఎఫ్ జాతీయ సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ హాజరయ్యారు. ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ నాయకులు, తిరుమల గ్రూపు సభ్యులు, పలువురు ప్రముఖులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

మహాసభ తెలంగాణ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర సా మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చకిలం రమణయ్య, సీనియర్ సిటిజన్ ఫోరం తెలంగాణ రాష్ట్ర మాజీ కార్యదర్శి సింగిరికొండ నరసింహ, మాజీ కోశాధ్యక్షుడు, ప్రాజెక్టు చైర్మన్ శ్రీకాకుళపు చలపతిరావు, మహాసభ జాతీయ న్యాయ సలహాదారు, అవోపా హైదరాబాద్ అధ్యక్షుడు, తిరుమల గ్రూపు సభ్యుడు అడ్వకేట్ మధుపల్లి రవిగుప్తా కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు.

అలాగే మహాసభ నాయకుడు కొండూరు శ్రీనివాస్, జీహెచ్ఎంసీ మాజీ అధ్యక్షుడు, దిల్‌సుఖ్‌నగర్ షిరిడీ సాయిబాబా సంస్థాన్ ట్రస్టు మాజీ చైర్మన్ పూర నరసింహ, మహాసభ తెలంగాణ రాష్ట్ర మాజీ కార్యదర్శి కర్నాటి వెంకటేశ్వర్లు (విశిష్ట), తిరుమల గ్రూపు సభ్యుడు కైలాస శ్రీనివాస్, ఐవీఎఫ్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు, వాసవీ మాత మందిర ఉపాధ్యక్షుడు శంభు పండయ్య తదితరులు హాజరయ్యారు. షిరిడీ తులసి భవన్‌కు చెందిన పలువురు ట్రస్టీలు సైతం పూజల్లో పాల్గొన్నారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన పూజా కార్యక్రమం అనంతరం శ్రేయ క్యాటరర్స్ అందించిన ప్రసాదాన్ని భక్తులకు పంపిణీ చేశారు. దీంతో ఉత్సవాల ప్రారంభ కార్యక్రమం ముగిసింది.



విద్యుత్ సమస్యల పరిష్కారానికి డీఈకి వినతి

ఆలయం ఎదుట ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను మార్చాలని విజ్ఞప్తి

మల్కాజిగిరి, అక్టోబరు 13 (ప్రజా కలం ప్రతినిధి):

మల్కాజిగిరి డివిజన్ పరిధిలో నెలకొన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ విద్యుత్ శాఖ డీఈకి వినతి పత్రం అందజేశారు. బాల సరస్వతి నగర్‌లోని ఆత్మలింగ మహాగణపతి ఆలయం ఎదురుగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ భక్తుల రాకపోకలకు ప్రమాదకరంగా మారిందని, దానిని మరో అనువైన ప్రదేశానికి మార్చాలని ఆలయ కమిటీ సభ్యులు, స్థానికులు కోరారు. అలాగే స్థానిక ముస్లిం బస్తీతో పాటు పరిసర ప్రాంతాల్లో తరచూ విద్యుత్ సమస్యలు తలెత్తుతున్నాయని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

ఈ సమస్యలను మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు జీడీ సంపత్ గౌడ్‌కు స్థానికులు తెలియజేయడంతో, ఆయన సూచన మేరకు ఆలయ కమిటీ సభ్యులు, స్థానికులు కలిసి మల్కాజిగిరి విద్యుత్ శాఖ డీఈని కార్యాలయంలో కలిసి వినతి పత్రం సమర్పించారు. ట్రాన్స్‌ఫార్మర్ వల్ల భక్తులకు ఎదురవుతున్న ప్రమాదాన్ని నివారించడంతోపాటు, స్థానిక ప్రాంతాల్లో తరచూ తలెత్తుతున్న విద్యుత్ అంతరాయాలను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. సమస్యలను అధికారులతో చర్చించి, పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని డీఈ హామీ ఇచ్చినట్లు సంపత్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు యాదగిరి, మనోహర్, వెంకట్, రమణ తదితరులు పాల్గొన్నారు.

పీపుల్స్ ప్రోగ్రెస్ ట్రస్ట్ వృద్ధాశ్రమ భూమిపై దాడి..

కబ్జా యత్నాలను అడ్డుకోవాలి: సీపీఐ(ఎం) నాయకులు

భూమిని సందర్శించిన ట్రస్ట్ నాయకులు, సీపీఐ(ఎం) రాష్ట్ర, జిల్లా నాయకులపై దాడిని తీవ్రంగా ఖండించిన సిపిఎం రాష్ట్ర నాయకులు డి.జి. నరసింహారావు, సిపిఎం జిల్లా కార్యదర్శి పి.సత్యం





ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

బౌరంపేట్ కమాన్ (గండి మైసమ్మ మెయిన్ రోడ్డు) నుండి బహదూర్ పల్లి చౌరస్తా కు వెళ్లే దారిలో (రైట్ సైడ్) సర్వే నంబర్ 259లో ఉన్న నాలుగు ఎకరాల పీపుల్స్ ప్రోగ్రెస్ ట్రస్ట్ వృద్ధాశ్రమ భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని సీపీఐ(ఎం) నాయకులు ఆరోపించారు. ఈభూమిని సందర్శించడానికి వెళ్లిన ట్రస్ట్ నాయకులు, సీపీఐ(ఎం) రాష్ట్ర, జిల్లా నాయకులపై కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ అనుచరులుగా పేర్కొంటున్న వ్యక్తులు దాడికి పాల్పడ్డారని తెలిపారు.సుమారు 200 మందికి పైగా వ్యక్తులు భూమిలోకి ప్రవేశించి, కత్తులు, బీరు సీసాలు, రాళ్లు తదితర వస్తువులతో దాడికి పాల్పడ్డారని నాయకులు ఆరోపించారు. భూమి తమదేనని, ఎందుకు కబ్జా చేస్తున్నారని ప్రశ్నించిన వారిపై దాడి చేయడంతో పలువురికి గాయాలయ్యాయని, నలుగురు కార్యకర్తలు ఆసుపత్రిలో చేరారని పేర్కొన్నారు.

పేద ప్రజల కోసం వృద్ధాశ్రమాన్ని నిర్మించాలనే ఉద్దేశంతో పీపుల్స్ ప్రోగ్రెస్ ట్రస్ట్ నాలుగు ఎకరాల భూమిని కొనుగోలు చేసిందని సీపీఐ(ఎం) నాయకులు తెలిపారు. వృద్ధులకు ఆశ్రయం కల్పించేందుకు ఉపయోగపడాల్సిన భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నించడం దురదృష్టకరమని పేర్కొన్నారు.

ఈభూమికి సంబంధించి జిల్లా రెవెన్యూ అధికారుల వద్ద విచారణ కొనసాగుతున్న సమయంలోనే, నకిలీ పత్రాలు, పాస్‌బుక్‌లను సృష్టించి భూమిని స్వాధీనం చేసుకునేందుకు కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ అనుచరులతో ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. అధికారుల విచారణ పూర్తై, భూమి హక్కులపై స్పష్టత వచ్చే వరకు ఎలాంటి వివాదాస్పద చర్యలకు పాల్పడకుండా ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేశారు.ఈఘటనను సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు డి.జి. నరసింహారావు, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కార్యదర్శి పి. సత్యం తీవ్రంగా ఖండించారు. పేద ప్రజల సంక్షేమం కోసం ఏర్పాటు చేయనున్న వృద్ధాశ్రమ భూమిని రక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని వారు పేర్కొన్నారు.

సీపీఐ(ఎం) నాయకుల డిమాండ్లు:

పీపుల్స్ ప్రోగ్రెస్ ట్రస్ట్ వృద్ధాశ్రమ భూమిని తక్షణమే రక్షించాలి.

దాడికి పాల్పడిన వారిని గుర్తించి, చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి. గాయపడిన కార్యకర్తలకు న్యాయం చేయాలి. సర్వే నంబర్ 259లోని నాలుగు ఎకరాల భూమిపై రెవెన్యూ విచారణను పారదర్శకంగా పూర్తి చేయాలి. భూమి కబ్జా ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలి. పేద ప్రజలకు ఉపయోగపడాల్సిన వృద్ధాశ్రమ భూమిని కాపాడాల్సిన ప్రభుత్వం, ఈవివాదంపై తక్షణమే స్పందించి భూమి పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీపుల్ ప్రోగ్రెస్ ట్రస్ట్ సభ్యులు శ్రీరాములు, చౌదరి, సూర్య ప్రకాష్, సోమిరెడ్డి, వెంకటరామయ్య, సిపిఎం పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు ఏ.అశోక్, జి శ్రీనివాసులు, రాజశేఖర్, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యు వెంకటరామయ్య, వెంకన్న, లక్ష్మణ్, నరేష్, లింగస్వామి, శంకర్, రాథోడ్ సంతోష్, శ్రీనివాస్ జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ ఆటో యూనియన్ నాయకుడు

మల్కాజిగిరి, అక్టోబరు 13 (ప్రజా కలం ప్రతినిధి):

మల్కాజిగిరి నియోజకవర్గంలోని గౌతంనగర్ డివిజన్‌లో బీఆర్ఎస్ ఆటో యూనియన్




నాయకుడు ఏ. శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు నాయకత్వం నచ్చి, ఏకే మురుగేష్ ఆధ్వర్యంలో ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏ. శ్రీనివాస్‌కు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఈ సందర్భంగా నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గౌతంనగర్ డివిజన్ అధ్యక్షుడు వై. ప్రవీణ్, మిర్యాల రాంచందర్, కె. నాగరాజ్, బాలరాజు, కృష్ణగౌడ్, కొమరన్న, లక్ష్మణ్, శంకర్, యాదగిరిగౌడ్, ప్రవీణ్ గ్యార, యాదగిరి పి., రాములు, మహిళా నాయకురాళ్లు లక్ష్మి, కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

అనుమతులు లేకుండానే రోడ్డు తవ్వకాలు

ప్రజాధనంతో నిర్మించిన రోడ్డుకు అక్రమంగా కోత..

అధికారుల నిర్లక్ష్యంపై స్థానికుల ఆగ్రహం



మల్కాజిగిరి, అక్టోబరు 13 (ప్రజా కలం ప్రతినిధి):

ప్రజాధనంతో కోట్ల రూపాయలు వెచ్చించి నూతనంగా నిర్మించిన రోడ్లను కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉన్నప్పటికీ, అక్రమంగా రోడ్లను తవ్వి దెబ్బతీస్తున్న వారిపై చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మల్కాజిగిరి నియోజకవర్గంలోని మౌలాలి సర్కిల్ పరిధి సుధా నగర్‌లో ఈ వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. సుధా నగర్‌లో ఇటీవల కోట్ల రూపాయల వ్యయంతో నూతన రోడ్డు నిర్మాణం చేపట్టారు. అయితే, రోడ్డు కటింగ్‌కు సంబంధించి ఎలాంటి అనుమతులు తీసుకోకుండానే కొందరు అక్రమ నిర్మాణదారులు కొత్త రోడ్డును తవ్వి డ్రైనేజీ లైన్ ఏర్పాటు చేసుకున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రజల పన్నుల రూపంలో సమకూరిన నిధులతో నిర్మించిన రోడ్డును ఇలా ఇష్టానుసారంగా తవ్వడం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడమేనని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఇప్పటివరకు తగిన చర్యలు తీసుకోలేదని స్థానికులు వాపోతున్నారు. అధికారులకు సమాచారం అందించినా స్పందించకపోవడానికి కారణమేంటని, అక్రమంగా రోడ్డు తవ్విన వారిపై చర్యలు తీసుకోకుండా ఎందుకు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని వారు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ నిధులతో నిర్మించిన రోడ్డును సంరక్షించాల్సిన అధికారులు, వాటిని ధ్వంసం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోకపోవడం అనుమానాలకు తావిస్తోందని స్థానికులు పేర్కొంటున్నారు. మౌలాలి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఈ వ్యవహారంపై ప్రత్యేక దృష్టి సారించి, అనుమతులు లేకుండా రోడ్డు తవ్విన వారిపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు చేపట్టి ప్రజాధనాన్ని కాపాడాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుతున్నా కేపీహెచ్ బి ఫుట్ ఓవర్ బ్రిడ్జ్

కూకట్ పల్లి, అక్టోబర్ 13, ప్రజా కలం ప్రతినిధి:

నిత్యం వాహనాలతో రద్దీగా ఉండే రహదారిని దాటడానికి ఏర్పాటుచేసిన ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు అధికారుల నిర్వహణ లోపంతో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డలుగా మారుతున్నాయి. కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు కాలనీలోని మలేషియన్ టౌన్‌షిప్ రెయిన్ ట్రీ పార్క్ వద్ద పాదాచారులు రోడ్డు దాటేందుకు ఏర్పాటు చేసిన ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ నిర్వహణ లోపంతో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారింది. పాదచారుల భద్రత కోసం ఏర్పాటు చేసిన ఈ ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ ప్రస్తుతం ప్రజలకు తీవ్ర అసౌకర్యంగా, ప్రమాదకరంగా మారడంతో స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



పేరుకు మాత్రమే లిఫ్టులు, కానీ పని చేయవు

రోడ్డు దాటలేని వృద్ధులు, మహిళలు, దివ్యాంగుల కోసం ఏర్పాటు చేసిన లిఫ్ట్ చాలా కాలంగా నిరుపయోగంగా ఉందని, లిఫ్టు మరమ్మత్తులు చేయాలని సంబంధిత అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ స్పందన కరువైందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వృద్ధులు, మహిళలు, దివ్యాంగులు ఇటు రోడ్డు దాటలేక, అటు ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ నుండి వెళ్ల లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు వాపోతున్నారు. ఇదే సమస్యను చాలాసార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ఫలితం లేకుండా పోయిందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

అపరిశుభ్రత కారణంగా ఇబ్బందులు

ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ మెట్లు ఎక్కి వెళ్దామంటే అక్కడ తీవ్ర అపరిశుభ్రత రాజ్యమేలుతోంది. బ్రిడ్జి పరిసరాలలో చెత్త చెదరాలు పేరుకుపోవడంతో పాటు మందు బాబులు తాగిన మద్యం సీసాలు దర్శనం ఇస్తున్నాయి. బ్రిడ్జిపై లైటింగ్ సదుపాయం లేకపోవడంతో మహిళలు, విద్యార్థినులు చీకటి పడితే అటువైపు వెళ్లాలంటేనే భయపడుతున్నారు. రాత్రి వేళల్లో గంజాయి, మద్యం సేవించే అసాంఘిక శక్తులకు ఈ బ్రిడ్జి స్థావరంగా మారిందని స్థానికులు ఆరోపిస్తున్నారు.



పాదచారులు రోడ్డు దాటలంటే భయం

సాయంత్రం, రాత్రి వేళల్లో బస్సులు, క్యాబ్‌లలో అవతలి వైపు దిగిన మహిళలు, యువతులుహో ఫుట్ ఓవర్ బ్రిడ్జిని ఉపయోగించలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బ్రిడ్జిపై భద్రత లేకపోవడం, చీకటిగా ఉండడంతో తప్పనిసరి పరిస్థితుల్లో రద్దీగా ఉండే ప్రధాన రహదారిని దాటుతూ ప్రమాదాలు కొని తెచ్చుకుంటున్నారు. ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ ఉన్న అధికారుల నిర్లక్ష్యం వల్ల నిరుపయోగంగా మారిందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ ని పరిశీలించిన స్వచ్ఛ భారత్ అభియాన్ ప్రతినిధులు

మలేషియన్ టౌన్‌షిప్ రెయిన్ ట్రీ పార్క్ వద్ద ఉన్న ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ గత కొంత కాలంగా నిరుపయోగంగా ఉండడంతో పాటు అక్కడ నెలకొన్న సమస్యలు తెలుసుకునేం దుకు స్వచ్ఛ భారత్ అభియాన్ ప్రతినిధులు ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ నెలకొన్న సమస్యల ను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్వచ్ఛ భారత్ అభియాన్ ప్రతినిధులు మాట్లాడుతూ ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ వద్ద నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకు వెళ్లడంతో పాటు సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని స్థానికులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ భారత్ అభియాన్ ప్రతినిధులు నర్వ పవన్, తోట రమేష్,రేవతి,స్వర్ణ, గాయత్రి, వెంకటరమణ యాదవ్, తోట రాజశేఖర్, జగన్, స్వచ్ఛ భారత్ అభియాన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **KALAKONDA RAMAKRISHNA**, Printed at **TEJOMAI PUBLICATION**, H.No. 2-24/98/BLN Colony, IDA Uppal Medchal-Malkajgiri, Hyderabad, Telangana-50013
Published from H.No.10-1-7, Bada Bazar, Beside Pothalingaiah Temple, Azam Raod, Nizamabad,Telangana -503001
Editor: **KALAKONDA RAMAKRISHNA**, **PRGI.No. TELTEL/2010/33275,** Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com